UNIVERSAL
LIBRARY

OU_204402

UNIVERSAL
LIBRARY

శ్రీ

శిలాదిత్యనాటకము.

చరిత్ర నాటకము.

ఇది

బళ్ళారిలో ప్లీడరుగా నుండిన

కీ. శే. బ్రహ్మశ్రీ కోలాచలం శ్రీనివాసరావుచే

రచియింపఁబడినది.

కె. శత్రుఘ్నరావుచే

ప్రకటింపఁబడియె.

మొదటికూర్పు.

బళ్ళారి.

ఆంధ్రధామముద్రాక్షరశాలయందు

ముద్రితము.

1921

Registered Copy--Right.

వెల రు. 1—0—0

శ్రీనివాససుకవి జీవితచరిత్ర.

ఎవ్వాని వదనరాజీవరంగస్థలంబున నలువరాణి నిచ్చలును నట్టువలు సలుపుచుండునో! ఎవ్వాఁడు కువ్యాఖ్యా విషమూర్ఛితయగు కాళిదాస కవితాసుకన్యను దనదు సంజీవినిచేఁ దెప్పఱిల్లఁజేసి, ఒజ్జలమిన్న యని వన్నెకెక్కెనో! ఏమహామహుని వ్యాఖ్యానామృతమును వీనులారఁ గ్రోలని యక్షరాస్యుఁ డొక్కఁడైన నీభువిని గానంబడఁడో! ఏమహితచారిత్రుని యశఃకుసుమంబుల ధరియించి దివాకర నిశాకరులు పుష్పవంతులను సార్థకనామమును బడసిరో!

ఏవిద్వదవతంసుఁడు అనన్యజన సామాన్యమగు మహామహోపాధ్యాయ బిరుదమునకు మార్గదర్శి యయ్యెనో! అట్టిచుళుకీకృత సకల శాస్త్ర జలధియగు కోలచల శ్రీమల్లినాథ సూరి వంశమున మన శ్రీనివాస కవిముఖ్యుండు విరుపాక్ష క్షేత్రమునకు సమీపమునందున్న కామాలాపురమను గ్రామమునఁ గ్రీస్తుశకము 1854-3-13 తేదీలకు సరియగు ప్రమాదీచ సంవత్సర ఫాల్గుణాసిత చతుర్దశినాఁ డుద్భవించెను. ఇతఁడు బాల్యముననే సంస్కృతభాషను జక్కఁగ నభ్యసించి, పిదప నాంగ్లేయభాషయం దసమానవైదుష్యమును గడించి, కొంతకాలము రాజకీయోద్యోగిగనుండి, తర్వాత న్యాయవాది పరీక్షయం దుత్తీర్ణుఁడై, బలారిపురవరమున న్యాయవాదిగ వఱలుచుండె. ఇతనికి నొకకూఁతురును, నలుగురు కుమారులును గలరు. మఱియు నితఁడు 1917 సం|| ఏప్రెల్ 7 తేది దేహళీపురమున జరిగిన విద్వత్సభ యని ప్రసిద్ధిఁ గాంచిన యాంధ్రసాహిత్య పరిషత్సభ కగ్రాసనాధిపుఁడుగ నియమింపఁ బడియుండె. ఇట్టుండ నేతత్కవిచంద్రుఁడు రాజవ్రణపీడితుఁడై యాంధ్ర కువలయంబు వసివాడఁగు కవిచక్రంబు లుల్లసిల్ల 1919 సం|| జూన్ 23 తేది యస్తమించె.

ఇట్లు విన్నవించు,

సుజన విధేయుఁడు,

రావాడి - వెంకటరామశాస్త్రి.

...నాటకమున వచ్చుపాత్రలు.

పురుషపాత్రలు

వాచస్పతిశర్మ	క్రోధవర్మ (మంత్రి)
శిష్యుడు	చంద్రశాసనుడు
[illegible]	మదనుడు [మంత్రికొమారుడు]
[illegible]	అనంగవర్మ
[illegible]	[illegible]త్ వర్మ
[illegible]	పరాజిత్ వర్మ
[illegible]	పార్థివుడు
ఉపాధ్యాయులు	సుమతి
[illegible]	[illegible]వర్మ

భిల్లులు, భటులు, సేన, మేనామోయువారు.

స్త్రీపాత్రలు.

[illegible] ([illegible])	[illegible]వతి
[illegible]	పుష్పవతి

ఈ నాటకమునందు. కథాభాగమంతయు మదరాసు ‘‘ కళారత్న ’’ ప్రెస్సులో అచ్చువేయబడినది. పీఠిక టైటల్ పేజి మాత్రము బళ్ళారి ఆంధ్రా ప్రెస్సులో ముద్రింపబడినది.

శ్రీ

శిలాదిత్యనాటకము

నాంది.

శా. శ్రీరాజింపఁగ మించునర్యమకులశ్రీవర్ధిలన్ జేయుఁగాఁ,
బోరామిన్ రఘువంశజాతుఁ డగుచున్ భూజాతనుం గూడుచున్,
భారాళంబుగఁ బ్రోచె దీనతతి నేద్దైవంబు నిత్యంబు నా
శ్రీరామాభిధదైవ మియ్యుత యశశ్శ్రీసంపదామోదముల్.

సీ. భవ్యమై భాసిల్లుభాగవతం బుండ
స్తవ్యమై భారతచరిత యుండ,
శ్రావ్యమై రంజిల్లు రామాయణం బుండ
నవ్యమై బహుపురాణంబు లుండ,
దివ్యమై దీపించుదేవీచరిత లుండ
కావ్యమై హరివంశగాధ యుండ,
సేవ్యమై మునికులశ్రేష్ఠులకథ లుండ
ద్రవ్యమై భువి బృహద్గ్రంథ యుండ.

గీ. మూలఁ బడినట్టి యీకథ యేల యనుచు
పాలుమాలక వినుఁడయ్య మేలు కలుగు
దేశచరితముఁ దెలిసిన: దెలివి హెచ్చు
చాలు చర్వితచర్వణ మేల మీకు.

ఉ. సత్యవచోనిరూఢి బలసంపద దైవవరమ్ము గాంచుచున్
నిత్యయశోవిశాలుఁ డయి నీతివిదుం డయి మేలు గాంచె నా
దిత్యనిపుత్రుఁ డీవసుమతిన్ ఘనుఁడంచుఁ దలంచి యీశిలా
దిత్యచరిత్ర నాటకవిధిన్ రచియించితి శ్రీనివాసుఁడన్.

అనుబంధము 1.

శ్రీ

శిలాదిత్యనాటకము.

ప్రథమాంకము—ప్రథమరంగము.

వాచస్పతిశర్మ - సుభగ.

(వాచస్పతి శర్మయను బ్రాహ్మణుని కుటీరము. సుభగ మూర్ఛిల్లి క్రిందపడి యుండును)

వాచస్పతిశర్మ.—(కన్నీరుగార్చుచు.)

సీ. ఇందుకళాలిక సుందరఫాలంబు
తిలకశూన్యత నెటు చెలువు గాంచు?
సకలసంపద లీనుసతిక్రాలుకనుంగవ
యంజనత్యక్తత నమరు నెటుల?
తనయరో సీటీకధావళితాధర
యగునిన్ను నేఁ జూడ నగునె కనుల?
కలకంఠకంఠి కిఁ గంఠసూత్రవిహీన
గతి సంభవించెనే కాలమహిమ.

తే గీ. అంగరాగాదు లేవి శుభాంగి గనక
వాడుచుండఁగ నే నెటు జూడఁగలను
వేదశాస్త్రార్థవిదుఁ డగువిప్రవరుఁడ
వేఱువిధులను దలపెట్ట దూఱుగాదే.

తనయా! ఇంతటి నీ సంకటవ్యసనం బనునయింప నావశమా? బిడ్డా! నే నేమి చేయఁగలను? బాల్యమునుండి రక్షించి బుద్ధులు గఱపి సర్వలక్షణసంపన్నఁ

డయి శ్రుతశీలయుతుఁ డగువరునకు, నిన్నిచ్చి బ్రాహ్మవివాహం బొనర్చితిని. దేశదేశములనుండి దైవజ్ఞులను బిలిపించి వధూవరులజాతకంబు లిచ్చి గణకూటంబులు శోధించి తారాబలచంద్రబలంబులఁ జూపించి యీదాంపత్యంబున కేయపాయంబు లే దని తలంచి హిత మెంచి పెండ్లిజేయించితి. అకటకటా. నాశ్రమ యెల్లవ్యర్థం బయ్యె. నాకును వృద్ధదశలో వ్యసనంబు తప్పదయ్యె. కలకాలం బీకలికి నాయనా నాగతి యేమి యని నన్నడుగు చుండును గదా! నే నేమని సమాధానం బగు నుత్తరం బిత్తును? అయ్యో విద్యాగర్వంబున ముందు వెనుక యాలోచింపక వేదములకు వ్యాఖ్యాన మొనర్చితినిఁ గదా? అకటా యిప్పుడు గదా కొన్ని శ్రుతిస్మృతులకు నిజమైన యర్థంబు దెలిసితి. బిడ్డపాపల జిడ్డు లేక వారికిఁ గలుగు దుఃఖానుభవంబుఁ గానక విద్యాబలగర్వంబున ననవద్యము లగుస్మృతులకుఁ గష్టార్థంబులు గల్పించి జనులను బాధించు చుందురు కదా వ్యాఖ్యానకర్తలు. అట్టివారిలో నే నొక్కఁడ నైతిని "నైకస్యై బహవస్సహపతయః" యను ఋగ్వేదశ్రుతికిని "తస్మా న్నైకా ద్వౌ పతీ విందతే" యనుయజుర్వేదశ్రుతికిని నే వ్యాఖ్యానంబు వ్రాయుసమయంబున నాకే యింతటికష్టానుభవంబు గలుగు నని యెఱుంగ నైతిని అకటకటా! ఆ శ్రుతులకుఁ గష్టార్థంబులుగల్పించి దురదృష్టు లగునిట్టి ముద్దుబిడ్డల పాలిమృత్యు వైతినిఁ గదా. జగ ముండువఱకు దౌర్భాగ్యులగుమగువలు నన్ను దూషించి శపింతురు గదా? అయ్యో ఆశ్రుతులకు యథార్థ మగునర్థ మిప్పుడు లిఖించి ప్రకటింతునా? అట్లు వ్రాయుటకు స్మృతు లనేకము లున్నవి కదా? "నష్టే మృతే ప్రవ్రజితే" యనువాక్యము మనువు పలుకఁడా? "ఉద్వాహితాపియాకన్యా" యనువచనంబు నారదుఁడు పలుకఁడా? "వరశ్చేత్కులశీలాభ్యాం" యనుశాతాతపుని ప్రమాణవచనంబు లేదా? "కులశీలవిహీనస్య" యనునుడి వశిష్ఠుఁడు పలుకఁడా? "సతు యద్యన్యజాతీయః" యను కాత్యాయన వచనంబు లేదా? కన్యాశ్రేయస్కరము లైనయిట్టివచనంబు లాశ్రుతులకు వ్యాఖ్యానంబు గఁ జేకొనక కట్టుడీవచనంబుల కటికిగుంటియ నైగొని వ్యాఖ్యానము వ్రాసితినిఁ గదా? ఇప్పుడు మార్చుదునా? మార్చెద........(అనుచు నాలోచించి) ఏమి! ఇవు డటుమార్చినచో జనులు నన్నేమని నిందింతురు? పరులబిడ్డలు విధవ లయి కష్టము లనుభవించుతఱి నితనికిఁ గరుణ రా దాయె! తనబిడ్డకుఁ గష్టము సంప్రాప్తించినపుడు గదా దయఁ బూనె నని యాడుదురు గదా? ఏమి సేయుదు? ఈముద్దుబిడ్డవ్యసనంబు గనులం జూచి యెటు లోపుదు? (అనుచు బిడ్డను జేరి) తనయా! ఊఱడిల్లుము. లెమ్ము. వ్యసనమ్మునఁ బ్రయోజనమ్ము గలదా?

అనుబంధము 2.

సుభగ —(లేచి.)

అకటకటా! తండ్రీ! శోకము సైఁప నోప. శరీరము దుర్భరము.

వాచస్పతిశర్మ —

ఉ. కూఁతుర శోకవారధినిఁ గూలఁగ నేటికి? నిట్టు లక్కటా!
మాతర మేమె దైవగతి మాన్పఁగఁ గర్మఫలంబు ద్రిప్పఁగా?
భూతలమందు మానవులు బుట్టుట గిట్టుట సాజమే గదా?
నూతన మిద్దియే? వలదనూనవిచారము మానుమా మదిన్.

తల్లీ! నీ విటు తల్లడిల్లుచుండిన నే నెటు సహింపఁగలను. పూర్వజన్మకర్మఫలానుసారంబుగ సుఖదుఃఖంబులు మానవుల నందు చుండును. వలదని ప్రోసినను నవి పోవునవి కావు "అవశ్య మనుభోక్తవ్యం కృతం కర్మ ఫలాఫలం" అనునది నీవు వినవా? ప్రపంచంబున నెందఱు యువతులు వివాహితలై ప్రాగ్భాగదుష్కర్మఫలవశంబునఁ బతివియోగం బందరు? అది నీ వెఱుఁగవా! కాశీరాజగుదివోదాసునికూఁతురు తనదుష్కర్మఫలంబున ననేకపతులవియోగంబునఁ గుందుచు గ్రుంగె నని పద్మపురాణస్థదివ్యాదేవ్యుపాఖ్యానంబున నీవు చదువవా? ఇది నీ పూర్వకర్మఫలంబు నీ వనుభవింపక మఱెవ్వరనుభవింతురు?

సుభగ. —తండ్రీ! సరివారలు ననుఁజూచి విధవ యని తిరస్కరించుచు నిర్భాగ్య యని దూషించుచు నేమాయుగాంచినచో నమంగళం బని నిరసించుచు నను నొప్పించుచుందురు గదా? దాని నే నెటు సహింతు? అకటకటా. నాయట్టి నిర్భాగ్యురాలిని మాననీయం బని యీయవని బ్రదుక నగునా?

సీ. బంగరుకమ్మలు ధరియించుపుణ్యంబు
గాన వయ్యెను గదా వీను లకట,
ముంగర ధరియించుముకువను లే దాయెఁగా
నాసకు వసుమతి హాసి చెలఁగ,
మంగళసూత్రంబు మన్నించి పూజించు
కలిమి లే దాయెఁ గా కంఠమునకు,

రంగారు గాజులు శృంగారముగఁ దాల్చు
భాగ్యము కరములు బడయ వయ్యె.

తే. గీ. పసుపు గంధము కుంకుమ పూసఁగ బూసి
పెట్టు భాగ్యంబు నాకుఁ జూపట్ట దయ్యె
నకట నే నెటు బ్రదుకుదు నయ్య తండ్రి
భార మాయె శరీరము సేర మనఁగ.

తండ్రీ! నే నిఁక నీదేహమున నిలువఁజాల. నన్నుఁ గొనిపోయి పాపకూపతటాకములం దెచట నయిన ద్రోయుము నీవు ద్రోయకున్న నే నే యాపనిఁ జేసికొని యెద.

వాచస్పతిశర్మ.—తల్లీ! ఈరీతి గుండెలు పగుల్ల మనుమాటలాడి నన్ను గలంచెదవేల? ఇట్టి దుష్పరిస్థితి ప్రపంచంబున మఱియెవ రనుభవింపరా? వారు నీవలెఁ దెంపు జేసిరే? వల దీ దుఃఖము. ఊఱడిల్లుము. ఈజగతిలో నెందఱు మగువలు మగలు లేక మనరు?

సుభగ.—తండ్రీ! నాయంతటి దౌర్భాగ్య లెవరును లేరని నేఁ దలఁచెద.

ఉ. కూడరె దారలన్ మగలు కూరిమిఁ గొన్ని దినంబు లైనఁ గా!
పాడరె! పుత్రులన్ గనరె! భద్రసుఖంబులు గాంచి మించరే!
వీడరె! యీవిధంబున నవీనవయస్కుల భామలన్! గటా!
పాడి తొలంగిరే! ధరణిఁ బాసిరె! భార్యల వార్ధిఁ ద్రోసిరే!

అనుబంధము 3.

నాయనా! ఇహపరంబులకు దూరనై యేమని నే మని యుందును? అయ్యో! బ్రదికి నే నే సుఖము నందవలెను. అహర్నిశలు పతివియోగానలంబునం బడి పరితపింప సాధ్యమా?

వాచస్పతిశర్మ.—తనయా! ఎందఱు పతివియోగానంతరము బ్రహ్మచారిణులై బ్రహ్మజిజ్ఞాసం బొనర్చుచుఁ గాలంబు గడపరు ఎందఱు దేవపూజానిరతలై భావంబునఁ దత్సేవాసుఖానందంబు బొందరు? ఆరీతి నీవు నూఱటు గలిగింపు

కొని యుండుము. నీకు నాదిత్యహృదయం బుపదేశించెద. దానిచే నీకుఁ గలుగువ్యసనంబుఁ దొలఁగక యుండును.

మ. తనయా! యర్యమమంత్రవేత్తలు సద్భక్తిన్ సహస్రాంశున
ర్థిని(జూచించినవారు నిర్వ్యసనలై దీపింతు రిక్షోణిఁ; గా
వున నీ కామహనీయమంత్రజపమున్ బోధింతుఁ; దత్సాధనన్
గనుమా యూఁటనిందు పుణ్యగతి స్వర్గంబందునింపొందగన్.

తనయా! వలవంతచే మానసము గలఁపకు సూర్యమంత్రంబు నీ కుపదేశించెద దానిచే నూఁటనందుము పోవుదము రమ్ము.

(నిష్క్రమింతురు.)

ద్వి తీ య రం గ ము.

కొరపట్ణము - సారణీనదీతీరము.

సుభగ.—(సుభగ పీతాంబరము కట్టికొని మడుగుబట్ట యెండవేయుచు వచ్చి యెఱ్ఱ పూలతో సూర్యు నారాధించుటకుఁ బ్రారంభించును.)

(పూజించి లేచి నిలిచి ఆదిత్యుని దిక్కుఁజూచి చేతులు మోడించి.)

సీ. ఆదిదేవా నిన్ను నర్థి నే నర్చింతు
భాస్వర నిన్ను భావమునఁ దలఁతు,
దినకర నీకు వందనముల నొనరింతు
ప్రభాకరా నిన్నుఁ బ్రణుతిఁ జేతు,
సప్తాశ్వరథ నిన్ను సంస్తుతి యొనరింతు
లోహితా నినుఁ గొల్తుఁ బాహి యనుచు;
లోకకర్తా నిన్నుఁ దేకువ భజియింతు
పాపహర్తా నీదు రూప మెంతు.

గీ. దేవ నీలేనిదినము దుర్దిన మటంచు
భావమున నెన్ని ప్రణమిల్లి భక్తిఁ గొలుతు
దీనురాలను బ్రోవుమా దీనరక్ష
విశ్వమంగళ జగదీశ విబుధవంద్య.

మహానుభావా! శత్రువినాశకరమై జయావహమై పరమశుభదాయకమై సర్వమంగళమాంగళ్యమై సర్వపాపప్రణాశకమై శోకప్రశమనదాయకమై యాయుర్వృద్ధికర మైననీదివ్యమంత్రంబు నాహృద్గతవ్యసనంబు పరిహరించు నని జపించెద.

అనుబంధము 4.

దండకము.

శ్రీమన్మహాభాస్కరా - తప్తచామీకరాభాంగ సర్వేశ్వరా, యీశ్వరా-యోసుపర్ణాశ్వబింబాంతరా, సర్వదేవాత్మకా, ఋగ్యజుస్సామవేదాత్మకా, రశ్మిమంతా, వివస్వంత, దీప్యత్సముద్యంత, హర్యశ్వ, సప్తాశ్వ, హీరా, రవీ, ద్వాదశాత్మా హరీ, వ్యోమనాథా, తమోనాశకా, పింగళా, మండలీ, పూష, హర్యశ్వ, పద్మప్రబోధా, సువర్ణాండగర్భా, సుపర్ణా, జగచ్చక్షు తేజస్వి, సారంగ, మార్తాండ నీయంశజాలంబు లోకాళి సృష్టించు - పోషించు, నాశింపఁజేయుఁ గదా, బ్రహ్మవిష్ణుర్మహేశానులు నీవే గదా, యింద్రవహ్న్యంతకక్రవ్యపాశిజగత్ప్రాణకాలస్థ్యభూతేశదిక్పాలకుల్ నీవె గావా, మునుల్ యక్షులుఁ రాక్షసుల్ సిద్ధులుఁ సాధ్యులుఁ భూచరుల్ - ఖేచరుల్, పంచతత్వంబులుఁ, సర్వముఁ నీవెగాదా, మహాభావ - దేవా, పరోన్మత్త గర్వంబునన్ మున్ను - క్రవ్యాదుఁ డారావణుండెల్ల లోకంబులన్ గాసిపెట్టన్ దిటం బొప్ప రేద్రిమ్మతిన్ జెంపఁ గాఁబూని, కోదండరాముండు, యుద్ధంబు సేయన్ సమర్థుండు గా కిట్టులో యంచుఁ జిత్తంబునన్ జింతిలన్ గా, నగస్త్యుండు, ప్రత్యక్షుఁడై యేమహాదేవుధ్యానంబు బోధించె నాదిత్యహృన్నామమంత్రంబునన్ భక్తి నాదేవుఁ డీవే గదా, తమోఘ్నా - హిమఘ్నా, కృతఘ్నఘ్న, శత్రుఘ్న, జ్యోతిర్గణాధీశ-నాకష్టములు ల్బాపి రక్షింపుమా మన్ననన్ గావుమా, యర్యమా, నీకునున్ వందనంబుల్ సమర్పింతు, నైవేద్యఁ గావింతు, ధ్యానింతుఁ జిత్తంబునన్ దేవదేవా యిదే మ్రొక్కెదన్ మ్రొక్కెదన్ మ్రొక్కెదన్.

(సాష్టాంగనమస్కారంబు లొనర్చి.)

శ్లో. జయాయ జయభద్రాయ, హర్యశ్వాయ నమో నమః
నమో నమ స్సహస్రాంశో, ఆదిత్యాయ నమో నమః.

(అనుచు సూర్యనమస్కారములు చేయుచుండును.)

(బింబాంతర్గతుం డైన సూర్యుఁడు ప్రత్యక్షమై నిలుచును. సుభగ యచ్చెరు వంది లేచ్చవడును.)

సూర్యుఁడు.—

మత్త. బాల నీజపమాల వీడవె భామినీ ననుఁ గూడవే,
గోల భక్తిని నన్ను వేఁడవె! గుంభనోక్తులఁ బాడవే,?
జాలి తాళఁగ జాలఁ గానవె జాల మెలోకొ మానవే,
పూలపాన్పును నీవు చేరవె పూవుఁబోణిరొ కావవే.

సుధారసపూరితపరిపక్వబింబఫలాధరా ! నీమనోహరవాక్యసారంబుఁ గ్రోలి నీభక్తికిఁ జోలి నీరూపంబుఁగని తాలిమి వీల జాలి తాళఁ జాలక నీరతికేళిఁ గోరి వచ్చినాఁడను. నేను సూర్యుఁడను.

సుభగ.—(నివ్వెఱగంది) లోకమాన్యా! నీయనన్య సామాన్యరూపంబుఁ గన్నులారం జూచి ధన్య నైతిని. నాప్రాగ్భవాగతదుష్కర్మఫలం బీగడియతోఁ బటాపంచ లైపోయెనని యెన్నితి. పుణ్యపురుషా. భూలోకమానవులంబలె నింద్రియాధీనమానసుఁడవై పరభామను స్మరకేళికిఁ బిలువ నగునా ? నీచర్య విచిత్రంబుగ నున్నది. నీ వామహానుభావుఁ డగునా కాదా యనునది సందియంబుగ నున్నయది. (అనుచుఁ దలవంచికొని యుండును)

సూర్యుఁడు.—

ఉ. కోమలి నాన యేల? సుమకోమలగాత్రము దాఁచె దేల? నా
కామితముల్ ఫలింప, ననుఁ గన్నులఁ గానవదేల! బాల! నీ
నోములపంట నే ననుచు నొక్కివచించెద నమ్మ వేల? నే
ధామనిధిన్ నిజం బిది సుధావిధు నీరతిఁ గోరి వచ్చితిన్.

ఓ రాకానిశాకరాననా! నీసందియంబు మానుము. యథార్థంబుగ నే సూర్యుఁడను. నీమంత్రమహిమ యీమహికి నన్నాకర్షించెను నీమోహనరూపంబు నాధైర్యంబు హరించెను. నీసుందరవదనావలోకనంబున నామదికుమరు మదనుఁడు చెదర్చి నాహృదయంబునఁ బదనుములుకులు గ్రుచ్చుచున్నవాఁడు. కోమలపల్లవపత్రరదచ్ఛదనా! మదనకేళికి నదనిది. నిన్నుఁ బదలఁ జాలను నీతావి కావిమోవిచవిరుచిఁ జూడనిమ్ము నీయనుపమసౌందర్యాంగలావణ్య జలనిధిలో నాయనంగ పరితప్తకాయంబు మునిఁగి యోలలాడ నిమ్ము. రతిపతిచేతి శాతాశుగవ్రాతపాతంబులభీతిఁ జలించు నాచిత్తమును నీయద్వితీయ దుర్గద్వయాంతర దుర్గమస్థానంబునఁ జేర్చి రక్షింపుము.

సుభగ.—పురుషవర్యా! నీవుజగచ్చక్షు వనునదియుఁ గర్మసాక్షి వనునదియు నిజమైనచో నే ననాథ నని తెలియకుందువా? నేవివాహిత విగతధవయనునది యెఱుఁగకుందువా? అది నీవు తెలిసితివేని యిట్టిపాప కృత్యంబునకు నీవు లోనై నన్ను దింపఁ జూడఁగలవా? నీవు మాయారూప మనుజుఁడవని నే నెన్నద. బ్రహ్మచర్యవ్రతంబుఁ బూనినఁ ననుఁబోలుమానినినిఁ జెనకుట శ్రేయము కాదు. పొమ్ము.

ఉ. భానుఁడ వీవు గావు పరభామల మోసగతిన్ హరింపఁ గా
బూనిన కామరూపుఁడవు పూషుఁడవైనది నిక్క మేని యీ
కానివిపర్యయంబులకుఁ గారణ ముండునె! యశ్రుతం బహో
మానవభామినిన్ గలయ మాన్యుఁడు సూర్యుఁడు గోరునే మదిన్.

కృత్రిమమానవా! నీకుహకచర్యలు నాయందు ఫలింపవు. నిర్జనప్రదేశంబిది. నీదౌర్జన్యంబు కొనసాగునని తలఁపకు. మానవులకృత్యాకృత్యంబులఁ జూచుజగచ్చక్షువు మింట నున్నవాఁడు. అతఁడు నాకమ్మినదైవము (అనుమఁ బోవ యత్నించును.)

సూర్యుఁడు.—(అడ్డుపడి.)

అనుబంధము 6.

సీ. ఎందు బోయెదు బాల సందియంబిఁక నేల
కందర్పసుఖకేళిఁ గలయువేళ?

సుభగ — కుహకమానవ యేల యిహసుఖంబులఁ దేల
వహనకేళులఁ గాలఁ దగునె చాల,

సూర్య — మానుమా యనుమాన మానుమా నాయెడ
బూనుమా రతికేళి పువ్వుఁబోఁణి,

సుభగ. — మానినీమణి యెడ మానమర్యాదలు
పీడఁ బాడియె నీకు వ్రీడ లేక.

సూర్య — గీ. అంగనా నిన్ను వదల ననంగునాన
సుభగ. — అంగగునె కామినులమానభంగ మిటుల?
సూర్య. — పిలిచి రిత్తఁగఁ బంపుట పెద్దఱికమె
సుభగ. — ఇట్టిపనికినిఁ బిలుతునే రట్టు కాదె!

సూర్య. — అళినీలధమ్మిల్లా! నన్నుఁ బిలిచి యీరీతి యవమానఁ బఱతువని నే నెఱుంగ నైతిని.

కం. కృపఁ బూని నిన్నుఁ గలయన్
దపనుండను వచ్చి పిలువఁ దన్వీ యిటులన్
విపరీతచర్యఁ బూనితె!
శపియించెద నిపుడె నాదు శక్తినిఁ గనుమా.

శాతోదరి! నిన్ను శపించెద. నాశక్తినిఁ గనుము. (అనుచు దానిమోముపై జేతులు మూడుతూరులు ద్రిప్పును. సుభగ చేష్టలు దక్కి క్రిందపడును.) ఈపర మాణువిభవమధ్య యొకక్షణం బిటుల పడి పిదప లేచి కామాతుర యై నన్నుఁ గోరి వెదకును. అదివఱకు నే నిటు డాఁగి యుండెద. (అనుచు డాఁగియుండును.)

సుభగ — (లేచి నలుదిక్కులుఁ జూచి ఱిచ్చవడి) ఏమి! ఆపురుషుఁడు సూర్యుఁ డనుటకు సందియంబు లేదు. అయ్యో! నానోములపంట నాదైవము ప్రత్యక్షమై నన్ననుగ్రహింప బలాత్కరింప మూర్ఖనై మోటుమాటలచే నావమానిని యని యభీష్టం బోటుపఱచితి. ఆమోహనాంగుం డెందేఁగెనో? ఆదుకా నీయునిపొందు నందెడు భాగ్యంబు నగందునో కాననో? ఏమిసేయుదు ....నారులు మారునిశరవారంబు నైరింపఁగలరా?

అనుబంధము 7.

సీ. కనికనాజనని తాఁ జనినకాలముననే
 జనక నిలచితి నేల జగతి నిట్టుల,
నిలచితిఁ బో తండ్రి యెలమి వివాహంబు
 సలిపె నేలొకో నాకుఁ జెలువు మిగుల,
సలిపెను బో భర్త స్వల్పాయు వయినన్ను
 వంతల పాల్జేసి వదలె నేల,
వదలెఁ బో యాదిత్యహృదయంబు నాతండ్రి,
 పితమని యుపదేశ మిచ్చె నేల.

గీ. మంత్ర ముపదేశ మిచ్చినమాత్ర నేను
ఏల జపియించితిని దాని గోల నగుచు
అటుల జపియించుమాత్రాన యిటుల భానుఁ
డేల వచ్చెను నన్నేల నేలకోరె?

ఏమి సేయుదును. ఆ పురుషవరునిఁ జూచినతటినుండి నామానసంబున మారవికారంబు గలిగి నను దురాలోచనఁ జేసి బ్రాహ్మణాచారవిచారంబు సలిపి పతివిహీన నగు ననుబోలునిర్భాగ్యకుఁ గామవికారంబు నిద్యంబని యామారసదృశాకారుని మహానుభావుని నే ధిక్కరించితి. అతనిదివ్యమహిమ యెట్టిదయో నామనసౌదార్ఢ్యంబు తెంచి నాచిత్తం బాచిత్తజుని క్రూరశరంబులకు బలిపెట్టెను. ఆమదన మోహనాకారునిసుందరవిగ్రహంబు నామానసం బాక్రమించెను. నాపైఁ గోపించి పాపాత్మురాలిది యని యెంచి తిరస్కరించి యదృశ్యుం డయ్యెఁ గాఁబోలు. హా! హా! సుందరా. తెలిసీ తెలియక నీచెలి యొనరించినయొకచిన్నతప్పు పెద్దఁ జేసి దండింపనగునా? నిరతంబు నిను సేవించు భక్తురాలను నేను గానా! దినురాలిమొఱ నాలింపవేల. తప్పని యొప్పినవారిని దండింపనగునా?

ఉ. కోమలి నింతగాఁ గలఁపఁ గోపము తాపము శాపమా యిటుల్
కాముని బాధలఁ బడుచుఁ గాయము ప్రాయము హేయమయ్యెఁగా

కామితదాయి వైకరుణఁ గావుము ప్రోవుము చావు మాన్పుమా
ధామనిధీ కృపన్ గనుము తాఁటితిఁ గోరితి నీరతిన్ మతిన్.

సుందరాకారుండు రాడయ్యె! నాని కారంబు బలమయ్యె ననఁజాల. (అనుచు నేలఁ గూర్చుండును.)

సూర్యుఁడు.—(దూరమున నిలిచి (స్వగ) బాధ చెంది యనుభవించునపుడు గదా భామినులకు బుద్ధి వచ్చును నేనై పైఁబడినపుడు నన్నెంత బాధించెను? సకల వేదాంతవిద్యలలోఁ బారంగతు లైనవారికి యింద్రియనిగ్రహం బసాధ్యం బగుచుండ నిట్టియబలలా నిగ్రహింపుమవారు. ఈ సుందరినిఁ జేరి మారుకేళినిఁ గూడియనుగ్రహించి పోయెద.

(అనుచు సరసను జేర సుభగ దిగ్గన లేచి తలవంచికొని యుండును.)

సూర్యుఁడు.—

ఉ. ఇంతిరో నీమదిన్ గనఁగ నెక్కుడుజాలి జనించె నక్కటా
కంతునిములుకులన్ దవిలి కాయము నొవ్వఁగ సైఁపలేవు నీ
వంతనముల్ వెలిన్ బడ నమాన్యత యుంచనితల్లెడీ నేవు నే
నంతయుఁ గాంచినాడను భయమ్మునకున్ మనమీఁకయుండుమా.

అనుబంధము 8

(కేలందు) మోహనాంగీ! భయమ్ము వలదు. నిను రక్షించువాడను నేను. క్షీణించిన క్షత్రియకులంబు నీనుండి నిలుచును.

సుభగ.—మోహనాంగా! నామానసవృత్తి యెఱింగిన నీకు నేను జెప్పఁగఁ దెల్పఁ జాలను. సుందరా నావృత్తి నామతమువారిలో నగు బాటగును. పరివారిలో నాకుఁ దలవంపులగును. చిన్ననాఁటినుండి నన్నుఁ బోషించిన జనకునిమది కివిరుద్ధముగ నుండును కావున మహానుభావా! నీవు నామందిరంబునకు వచ్చి నాతండ్రిసమ్మతిఁ గొని నను రక్షింతువని ప్రార్థించెద.

సూర్యుఁడు.—సతీమణీ! నీతండ్రి విద్యాగర్వంబున ముందు వెనుక లారయక శ్రుతి స్మృతుల కపార్థంబు గల్పించి భూలోకమునకు నపకారంబు నేయ నూపిన వాఁడు కావున నే నతనిముఖావలోకనంబు నేయను. నీతండ్రి భయంబు నీ కేల. నీగర్భంబున లోకమాన్యుఁ డైన రాజన్యుఁడును పుణ్యధన్య మైనకన్య

యొకతెయుఁ గలుగుదురు. వారినిఁ గొన్ని దినంబులు నేఁ గాపాడెద. నీ కేసందియము వలదు. నీకు మానినీత్వము చెడదు. కన్యాత్వము పోదు

(అనుచుఁ బిలిచికొని పోవును.)

తృతీయరంగము.

వాచస్పతి గృహము.

సుభగ - వాచస్పతి.

సుభగ.—సీ. మిన్నయి సన్నగా నున్న నా లేఁగౌను
గరువంపుగరిమమ్మై బరఁగె నేఁడు,
రాగోరురుచులచే రాజిల్లుచను మొనల్
నీలకాంతి వహించి నెగడె నేఁడు,
చిగురులజిగికాంతిఁ జెలువుఁ గాంచినమోము
వెల్వెలఁబాఱుచు వెలయు నేఁడు,
మించె నిట్టూర్పు జనించె నురశ్రాంతి
కొంచెపుటూరు గాన్పించె నేఁడు.

గీ. నడలకును మందభావంబు లడరె నేఁడు
యొడలకాంతికి జిగి హెచ్చి యొప్పె నేఁడు
కడుపు బరువయి కాన్పించె; ఘనతఁ గాంచి
దైవమా యేమి తెలుపుదుఁ దండ్రి కిపుడు.

అక్కటా! నే నేమిసేయుదు చెడినయిల్లాలయి పుట్టినిల్లు చేరి యీచో లాలితనంబు వహించిన నన్నుఁ జూచి నాతండ్రి యెంతనిందించునో? ఎంతగా దండించునో? మహనీయకులంబునఁ బుట్టి చెట్ట లానరించి అట్టుఁ దెచ్చె నీగట్టువాయి దిట్ట యని తోడిచేడియలు నన్నెంతగాఁ దిట్టుదురో? కన్నయ్య నన్నెంత గాఱించునో? చిన్నయ్యలు నన్నెన్నివిధముల హింసింతురో? అయ్యో! కటికలచేఁ గల్పింపఁ

బడినశాస్త్రికట్టడలు దెలిసియుఁ గులాచారముల నెఱిఁగియు కామాతురత నేమంబు మాని యామహనీయునితో రమించి యిన్నికష్టములుఁ దెచ్చికొంటిని. ఇపు డేమని కొనిన నేమి ప్రయోజనము? నా జనకునకు నే నేమని నామోము జూపుదు? ఆతని రాకకు మున్నె నేను బ్రాణముపైఁ బరాకుమాని యేనీరాకర మైననుఁ జేరెద. ఇచట నుండఁజాల. (అనుచు వెళ్లును. లేచును. మరల నాలోచన నభినయించుచు) ఏమి! ఆమహనీయతేజస్వి నాకేమి తెలిపెను? క్షీణించినక్షత్రియకులంబు నుద్ధరించునుతుఁడు నాగర్భమున నుద్భవించునని పలికెను గదా! అట్టిసుతుని మోముఁ జూడక నేను బ్రాణంబులు బాసిన నేమి ప్రయోజనము? నే నొనరించినది నిజంబుగఁ బాపకార్యంబై యుండినచో దానికిని జేకగఁ బ్రాణహత్యాపాతకం బొకటియు భ్రూణహత్యాపాపం బొకటియు నాచరింప నేల? కులాచారమునుబట్టి నన్ను వెలివేయుదు రనుభయము కదా? నే నిచట నుండక వేఱుదేశంబునకుఁ బోయిన నన్నడుగువా రెవరు? ప్రాణంబులు త్యజింప నోప శిశుహత్య గావింప నోప. వచ్చినది రానిమ్ము. తండ్రి దండింప నిమ్ము. లోకులు తిట్ట నిమ్ము. తోడిచేడియలు హేళి కావింపనిమ్ము.

(వాచస్పతి శర్మ ప్రవేశము.

వాచస్పతి.—(ప్రవేశించుచు) ఆకుంకలా నాతో వేదార్థవిచారంబు సేయువారు? సకలరాజ్యమ్ములు గ్రుమ్మరించి సకలశాస్త్రంబులు తలక్రిందుగఁ జదివి నిఖిలాగమవేత్తనై యఖిలవిద్యలలో నసదృశుం డని భట్టాచార్యబిరుదు వహించి మించి వేదవ్యాఖ్యానకర్తనై గౌరవ మందిననాతో రెండక్షరములు నేర్చి పండితుల మని గర్వించువారా వాదింతురు. ఏమి ఈకలికాలమహిమ? "యస్మైకాగం రశనాంద్వయో ర్యూపయోః పరివ్యయతి తస్మా న్నైకా ద్వౌపతీ విందతే": ఒకపగ్గమును రెండుయూపములకు నేలాగునఁ గట్టఁ గూడదో యారీతి నొకస్త్రీకి నిద్దరు పతులు కూడదని స్పష్టముగ నుండ మూర్ఖులు పతు లిరువు రేకకాలంబున నుండఁ గూడదని విపరీతార్థంబు గల్పించి నాతో వాదించిన నేను వారికి నోడుదునా? వారితలతిక్క విడిపించితిని. భోజనానంతరము మరలఁ బోయి వాదించెద........ఏమి! నాయనుంగుఁగూతురు నే వచ్చునంతలోఁ బాదప్రక్షాళనకు నీరు దెచ్చి యిచ్చు చుండెనుగదా? నే డేల రాదయ్యె! పోయి విచారించెద.

(పోయి సుభగంజూచి యచ్చెరువంది.)

ముద్దుకూతురా! ఏమి యీవిచారము నిన్నెవ రేమియనిరి? చింతిల్లెద వేల?

మోము వంచితి వేల? తల యెత్తుము. (అనుమఁ దలయెత్తి) కూతురా. ఏమి. యీ విపరీతచర్యలు. నీవిధంబు విధివిపర్యయంబు గనున్నది. ఈగర్భచిహ్నాలు నీ కెటు గలిగెను. తరతరములగ ననేకయాగంబు లొనరించి సోమయాజులయింటిపేరం బని పూజ్యతఁ గనిన కులంబునకే కళంకంబు దెచ్చితివి సకలవేదార్థనిధి యనునా పెద్దటిక మాఱడిపుచ్చితివి. నాఖ్యాతి మీటఁబుచ్చితివి నీ కెటు లీగర్భంబు గలిగెను? నిజము బలుకుము.

సుభగ.—(భయ మందుచు) తండ్రీ! ప్రతిదినము ప్రాతఃకాలము సౌరణీనదికిం బోయి స్నాన మాడి నీచే నుపదేశింపఁబడిన యాదిత్యహృదయమంత్రంబు పఠించు చుంటినిగదా అదేరీతిగ నీదినము నైత మాదినకరుమంత్రము పఠింపఁ నామహానీయుఁడు ప్రత్యక్షుఁడై వలదన్నను నాతో రమించెను. తత్ఫలంబిది.

వాచస్పతి.—(అద్భుతమద్భుతము) లోకములో మఱియేవి చిత్రంబులు గలుగునో! పూర్వము కుంతిభోజుని కూతురుకుంతికి సూర్యుండు ప్రత్యక్షమై యాయింతితో రమింపఁ గర్ణుఁడు పుట్టెనని గాథ యున్నది అనుభవముపైనఁ జూడ నది నిజమని తోఁచెడు. ముందు జరగఁ దగినవిధాన మెద్ది? పుత్రీ! ఆమహానీయుఁడు నీసరసఁ జేరినతఱి నాతండ్రిసమ్మతిఁ బడయుమని వేఁడలేదా?

సుభగ.—జనకా! మ్రొక్కి వేఁడితిని. అతఁ డియ్యకొనఁ డయ్యె! రమ్మని బలాత్కరించితిని. "నీ తండ్రి వేదముల కపార్థంబు వ్రాసినవాఁడు కావున నతని మోము చూడనని" భానుఁడు వచించెను.

వాచస్పతి.—ఏమి! వేదముల కపార్థము వ్రాసినానని సూర్యుఁడాడెనా? నిజమా? అటులైన నావ్యాఖ్యానం బంత యుఁ గాల్చివేసెద (ఆలోచించి) తనయా! పరివారిలో నగుబాటగు నాగర్భంబు ధరించి నాయింట నుంటఁ బాడి గాదు. నీవు బలభిపురంబునకుఁ బోయి యుండుము. నీ కేకొఱంత లేనటుల ద్రవ్యముం పుచుండెద. అప్పుడప్పుడు నేనును వచ్చి చూచు చుండెద.

సుభగ.—తండ్రీ! నీయానతిరీతి వర్తించెద. మించిన సూర్యవంశక్షత్రియకులం బుద్ధరించుసుకుమారుఁడును లోకమాన్య యగుకన్యయు నాగర్భంబునఁ బుట్టుదురని యామహానీయుఁడు వచించెను.

వాచస్పతి.—దైవవిచిత్రంబిది. చింతించినఁ బ్రయోజనమ్ములేదు. ఈదినంబుననే నీవు బలభిపురంబుఁ జేరుము. రమ్ము. పంపెదను.

(నిష్క్రమణము.)

శ్రీ

శిలాదిత్య నాటకము

ద్వితీయాంకము — ప్రథమరంగము.

బలభిపురము.

పాఠశాల.

శ్యాముడు.—రండిరా! ఇచ్చటనే కూర్చొని హాయిగ మాటలాడుచుందము. నేఁడయ్యవారింటిలో వారబ్బది పిండమఁట. నన్నేబడి చూచుకొమ్మనిచెప్పినాడు

లులాయుడు.—శ్యామా! మాయయ్యవారి కిటులనే మున్నూటయరవై దినములు అబ్బలగారిపిండా లుండే బాగాయుండెను.

మహిషుఁడు.—ఒకయబ్బకు శ్రాద్ధము పెట్టునంతలో యజ్ఞమగుచున్నది. మున్నూటాయరవైయబ్బలకు శ్రాద్ధము లెటు పెట్టవలెను?

వృషభుడు.—ఒకనికి ఒకయబ్బయుండును గాని అంత రబ్బలుందురా? ఏమిమాటలివి,

శ్యాము.—చాలు. పిండాలమాట లేల. మాయయ్యవారికి వీనిమీద ప్రాణము. మేమర్థమడిగితే విచ్చి చెప్పఁడు. పిశవలాగా. మీకేల యీయధిక ప్రసంగ మంటాడు వా డడిగితె యెంతసేపైనను వర్ణించి వర్ణించి చెప్పతాడు.

లులాయుడు.—దానికిఁ గారణమున్నది. నీకేమి తెలుసును.

మహిషుడు.—నే నప్పుడె యూహించినాను లే.

వృషభుడు.—ఇచట నూహింపనివా రెవరు? మాయయ్యగారికి భార్యలేదు.

శ్యాముడు.—సరె! వీనితల్లికి మగఁడులేదు.

ఆదిత్యుడు.—ఓరీ! దుర్మార్గులారా! ఏమిమాటాడెదరు. హెచ్చరిక. నే నూరక యుండువాఁడ నని క్రొవ్వి మాటలాడకుఁడి.

లులాయుఁడు — కన్నది యున్న ట్టాడిన నుండియూ వచ్చిరా యనునది నిజముగ్యే. ఏమిరా! శిలాదిత్యా! తలకొట్టా! నిక్కి నిక్కి మాటలాడెదవు. నీతల్లికి మగఁడున్నవాఁడా! వాఁడు అయిన నీతండ్రిపేరేమి?

శిలాదిత్యుఁడు — (ఊరక యుండును)

మహిషుఁడు — అజ్ఞాతకులగోత్రులకుఁ దండ్రి యెవఁడు? తాతయెవఁడు? పాపము వాని నేల యీమాట యడిగెదవు? తల్లితో వానికి వాఁడు [illegible] చేసెను?

లులాయుఁడు. — వీఁడు గోళకుఁడని నాకుఁ దోఁచెడు. తా దేని తండ్రిపేరుఁ జెప్ప నుండునా?

వృషభుఁడు. — ఎవఁడో యగస్త్యభ్రాత వీనితండ్రిగా నుండును. వీని కేమి తెలుసును? తండ్రి లేనిదె పుట్టియుండఁడు గదా?

మహిషుఁడు. — నిజము? నీమాటలు నిజము? అతఁడు దాని కొడుకుగా వాఁడు మొగుఁడై యుండనిచో కొడు కెటుపుట్టును? స్త్రీలకు భర్తలు పలువిధాల నుందురు భర్త యొకఁడు. ఉపభర్త యొకఁడు ఉపభర్తలలో శాశ్వతోపభర్త యొకఁడు తాత్కాలికోపభర్త యొకఁడు ఇటు లుండుట గావున నందులో నెవనిని వీఁడు తనతండ్రిగా నెంచును?

శ్యాముఁడు — ఎట్టి యుపభర్త లుండినను బొట్టుకట్టిన భర్తయొకఁ డుండును గదా? ఎటులైనను పుట్టియుండగనె సుతుఁడు తనతల్లి నెవఁడు పెండ్లిచేసికొని యుండునో వానిపేరే తనతండ్రి పేరని చెప్పవలెను.

మహిషుఁడు — ఏమీ తెలిసినవాని వలె చెప్పితివి వివాహము చేసికొనిన భర్త లేక యున్న నేమి చేయవలెను?

శ్యాముఁడు — బుద్ధి లేనివాఁడా! [illegible]. చదివినది జ్ఞప్తిలో నుంచుకొనలేవు ఆయింది పుట్టినతరువాత మగఁ డేర్పడును.

లులాయుఁడు. — ఏమీ క్రొత్తశాస్త్రముఁ గని పెట్టితివి. పుట్టినపుడె స్త్రీకి మగఁ డేర్పడినచో మిత్రవారంతులు వ్యభిచారభర్త లేనా? అటులయినఁ బ్రపంచములో స్త్రీ లందరు వ్యభిచారిణు లగుదురు గదా? మే మందఱము కుండకు లగుదుము గదా? ఈమాట నే నెన్నటికి నొప్పను.

శ్యాముఁడు.—నీ వొప్పిన నేమి యొప్పకున్న నేమి. శాస్త్రము చూపి నీయబ్బ మెప్పించెదను. అది యెటు లయినది తెలిపెద వినుము. "సోమః ప్రథమో వివిదే" యని శ్రుతి యున్నది కావున భామలకు చంద్రుఁడు మగఁడు "గంధర్వో వివిద ఉత్తరః" యని యున్నది. కావున రెండవ మగఁడు గంధర్వుఁడు. "తృతీయో అగ్ని ష్టే పతిః" మూడవభర్త యగ్ని. "తురీయ స్తే మనుష్యజాః" నాల్గవవాఁడు మనుజుఁ డనియున్నది కావున కాంతలకు పుట్టినపుడె మగఁ డుండును.

లలాయుఁడు.—అటు లయిన వీఁడు సోమునికొడు కుండవచ్చును. బుధుఁడువీఁడు.

మహిషుఁడు.—కాదు. కాదు. గంధర్వుని పుత్రుఁడు.

వృషభుఁడు.—కాదురా! వీఁ డగ్నిపుత్రుఁడు. తేజస్సు బాగుగ నున్నది

శ్యాముఁడు.—ఇంతయె కాదు. పుత్రులు బుట్టుటకు మఱియొక కారణ మిటీవల కలిగినది. ఏదో హనుముని గాలి యున్నదఁట. ఆగాలి సోకిన కాంతలు గర్భము దాల్తు రఁట,

లలాయుఁడు.—అవును నేను విన్నాను. మంత్రగర్భ మొకటి కూడ నున్నది. అటులనే ఆశ్వత్థప్రదక్షిణగర్భము అదే రీతిగా నే నుండుదిరిగినగర్భము. నాగప్ప గర్భ మిదేరీతి.

మహిషుఁడు.—పోరా! మంత్రములతో మామిడికాయలు రాలునా? పిచ్చికూఁత లివి. మీమాటలే నిజమైన బురుషగర్భ మేల నిజము కాఁగూడదు?

శ్యాముఁడు—ఏమిరా! వీఁడు మే మెన్నిమాట లాడినను బెల్లము కొట్టినఱాయివలె నూరక తలవంచికొని కూర్చున్నవాఁడు. వానితండ్రి యెవఁ డైతే మనకు వచ్చినదేమి?

లలాయుఁడు.—ఏమి యటుమాట లాడెదవు వీనితండ్రి యెవరైనది తెలిసినచో నాకించుక కార్య మున్నది.

వృషభుఁడు.— వానితో నీ కేమి కార్యము?

లలాయుఁడు.—వీనితండ్రి బ్రాహ్మణుఁ డైనయెడల వీనిచెల్లెలను నేను వివాహము చేసికొందును.

శ్యాముఁడు.—అటు లయిన నీయబ్బనే జేసికొననా? అట్టిపిల్లను నీకు విడిచిపెట్టెద ననుకొంటివా? ఎన్నటికిని వదలను.

వృషభుఁడు —అందరు చేసికొన నిచ్చయించువారె. రెండువేలవరహాలు కన్యాశుల్కమడిగినచో మీ రందరు ఘట్టని గుటకలు మ్రింగుచుఁ బండుకొనవలసినదెకదా. ఎంతయడిగిన నిచ్చి నేఁ జేసికొందును.

శ్యాముఁడు.—నిజమురా! నిజము! చోషమ్ములకు భరణార్థమువలె నీతండ్రి నీకు ధనము వదలి పోయినాఁడు. కావున మిన్ను మన్ను దలియక దానిని వ్రయపర చెదవు. దేహశ్రమచే నీవే యార్జింతువేని ఈరీతి దుర్వినియోగము చేయుదువా?

(మహామహోపాధ్యాయ పంచాననలు ప్రవేశము.)

ఉపాధ్యాయులు.—ఏమిరా! శ్యామా! మీమివెనుకటి పాఠములు చదువుకొంటిరా?

శ్యాముడు.—పూర్తిగాఁ జదివితిమి. మాఘము చక్కఁగ వెళ్లికొనెను మేఘము సైత మంతకష్టపెట్టలేదు. దానియబ్బలకిమెప్పు మండా నైషధ మొకటిచదివినను యర్థము కాలేదు. ఇనుపగుగ్గిళ్లు పొండి.

ఉపా —నిజము. అది నారికేళపాకము.

లులాయుడు.—నారికేళపాక మైతే నేను చక్కఁగా నేర్చుకొనుచుంటిని. అది విధవపాకము. పాషాణము.

ఉపా.—ఓరీ! విధవా! అటు లనకు. పెద్దవిద్వాంసుఁ డగు శ్రీహర్షరాజుగారిచేఁ జేయంబడినది. కష్టసాధ్యము కావుననె "నైషధం విద్వదౌషధం" అని పండితు లాడుదురు. అట్టికష్టార్థము సాధించునపుడుగదా పండితున కానందము గలుగును.

వృషభుడు.—పండితుల కేరీతిగ నుండునో గాని ఈపుస్తకము చేతఁబట్టినమాత్రమే నాకు దప్పి యయినను లేచును. నిద్ర యయినను వచ్చును. పిచ్చియయినను బట్టును. తలనొప్పి యయినను లేచును.

ఉపా.—తలనొప్పి యంటె జ్ఞప్తికి వచ్చెను. నేడు శ్రాద్ధ మొనరించితి. అకాలభోజన మాయెను. కావున తలనొప్పి లేచినది. మీమియిండ్లకు పోయి రేపు రండు. నేఁ బోయి శయనించెద. (వెళ్లును.)

శ్యాముఁడు —బాగా నిదురపోండి స్వామి! పోయి వచ్చెదము ఓరిగోళకా! యింటికిఁ బొమ్ము.

లలాయుఁడు —ఓరీ! సోమపుత్రా యింటికిఁ బొమ్ము

వృషభుడు.—ఓరీ! గంధర్వా! మందిరంబునకు వెళ్లుము.

మరీచుఁడు —ఓరీ! అగ్నిసుతా! గృహంబునకు బొమ్ము.

ఆదిత్యుఁడు —(కన్నీరు గార్చుచుఁ బోవును)

(నిష్క్రమింతురు.)

ద్వితీయరంగము.

సుభగ గృహము.

సుభగ - నవమాలిక - ఆదిత్యుఁడు - సూర్యుఁడు.

సుభగ —(నవమాలికను జూచి) తనయా! ఆదిత్యుఁ డేల రాక తడసి యుండును? తోడిపిల్లవాండ్రతోఁ గూడి యాటపాటల మైమఱచి యుండునా? అయ్యో! శిక్షించునట్టి మగవాఁడు వక్కత లేనిచో పిల్లలు చెడుదురు గదా? దినదిన మిది వరకే యమ్మా యని వచ్చుచుండెను నేఁ డేల రాఁడాయెను.

ఉ. భానుఁడు గ్రుంకువేళ యయె బాలుఁడు రాఁడయె నేమి పాపమో
పూనుచు దుష్టమిత్రులను బొందుచు గట్టులు చెట్లు లెక్కెనో
కానిప్రయోగుల స్జమముఁ గారియులన్ బడి స్రుక్కిపోలెనో,
యే నెఱిలేతలంబునకు నేగుచు నాయను నెంచు నిల్చెనో,

(అని చింతించుచుండును.)

నవమాలిక.—అమ్మా! నాయన్న వ్యర్థముగా నేల జింతిల్లెదవు వాఁడు దుర్మార్గులతోఁ జేరునా? అటుచేరినను దుర్మార్గులను సన్మార్గప్రవర్తనకు దెచ్చును గాని తాను దుర్మార్గవృత్తికి లోబడునా?

౪౦. జననీ వ్యసనము మానుమ
చను నే యోచింత నీకుఁ? జయ్యన వచ్చెన్
మనయాదిత్యుం డిప్పుడె
గనుమా యూఱటను నేలు గనుమా తల్లీ.

తల్లి వల దీవ్యసనము అయ్యవారు బడి విడచి యుండుడు కావునని నా యన్నయ్య రా నాలస్య మైనది

(ఆదిత్యుఁడు ప్రవేశించును)

సుభగ.—నాయనా! ఆదిత్యా. వచ్చితివా! (అనుచు కౌఁగిలించుకొనును) నాయనా! నే లబడినుండి యాలస్యముగ వచ్చితివి?

ఆదిత్యుడు —(ఊరక యుండును)

నవమాలిక.—అన్నా! ఏమి మౌనము వహించితివి. ఈవిపరీతచర్య నీ కెన్నఁడలవాటాయెను? మనతల్లి మాటలాడించినప్పుడు బదులు చెప్పక యూరకున్నావు. నీవు బడినుండి రాలేదని దుఃఖించి మరల నీవు వచ్చినది గని సంతసించి పలుకరించుతల్లితో మాటలాడక యుండఁ గారణ మేమి? అయ్యవారు నిన్ను దండించిరా? మఱియెవ రయిన నే మయిన ననిరా? మాటలాడుము.

(ఆదిత్యుఁ డూరకయుండును.)

సుభగ —(ఆదిత్యుని చెయ్యిబట్టుకొని)

ఉ. బాలుఁడ వేమి పాప మిది పల్కవు ముద్దులు చిల్కపల్కులన్,
జాలుర ముద్దుగట్టె కనఁ జాలను కారణ మేమి వంతకున్,
మేలగు నేర మౌనము తమిన్ విన గోరితి నాకు దెల్పుమా,
జాలికి నేమి కారణము చయ్యనఁ దీర్తును సాధ్య మైనచో.

తనయా! నీ వీరీతి మౌన మూని యుండుట నేఁగని యోర్వఁజాల. నీవ్యసనంబునకుఁ గారణంబు నాకుఁ దెల్పుము సాధ్య మైనచో దాని నేఁ దీర్తును. నాయనా మాటలాడుము.

ఆదిత్యుఁడు.—తల్లీ ! నే నేమని తెలుపుదును. నేఁ డుపాధ్యాయులు బడికి రాను దడసిరి. అక్కాలంబున నాతోడిబాలురు నన్నుఁ బలువిధంబుల నూనాడిరి. నా చింతకుఁ గారణం బదియ.

సుభగ.—నిన్ను వా రే మని నొప్పించిరి?

ఆదిత్యుఁడు.—అమ్మా! "నీతండ్రి పే రేమని యడిగిరి" దానికి నే నూరకయుంటిని.

సుభగ.—పిదప వా రే మనిరి?

ఆదిత్యుఁడు—ఒకఁడు గోళకుఁ డని పలికెను ఒకఁడు పేఁడుసోమపుత్రుఁ డనెను. మఱి యొకఁడు పేఁడు గాంధర్వుఁ డనెను. ఇటులనే పలువురు పలువిధముల నన్ను నూ నాడఁ బలికిరి.

సుభగ.—నాయనా! దుర్మార్గు లేమి పలికినను నీకు వచ్చినకుం దేమి? వారిమాటలు పరకుసేయకుము. ఊరక యుండుము నిన్నిటు లికముందు మాట లాడనటుల పిల్లవాండ్రను శిక్షింప నీయుపాధ్యాయులకుఁ దెలిపెద.

ఆదిత్యుఁడు.—తల్లీ! ఈమాటలతోఁ బ్రయోజనములేదు. ఉపాధ్యాయులతోఁ జెప్పి పిల్లవాండ్రకు శిక్ష కలిగించుటకంటెను నాతండ్రి యెవ రయినది తెలుపుట సులభము కాదా? నే నిపు డడిగెద. నాతండ్రి యెవరు? అతని పేరేమి?

సుభగ.—(హా యని చింతించుచుఁ గూర్చుండును.)

ఆదిత్యుఁడు.—అమ్మా! ఏమి యిది. ఊచ్చపడి కూర్చుంటివి? కారణం బేమి? నా ప్రశ్నలో దప్పేమయినను గలదా? తనయుఁడు తనతండ్రిసమాచారంబు దెలియఁ గోరుట దప్పా?

అనుబంధము 9.

శా. అమ్మా! చింతల నేల! తెల్పుము మదీయం బైనజన్మాదివృ,
త్తమ్ముం బిందును నేను దీనిపలనన్ దప్పేమియున్ లేదు గో,
త్రమ్ముం దాత్రత నెల్లనే నెఱిఁగి నిందల్ వాయుట ల్దప్పె హీ
నమ్మే దండ్రిచరిత్ర పుత్రుఁడు వినన్ దల్లీ వడిన్ బల్కుమా.

తల్లీ ! తండ్రికులగోత్రములు దెలియనితనయుని జన్మము వ్యర్థము కాదా?

నవమాలిక.—అన్నా! మనతల్లి మానసమునకు సంకటకరమైన మాట గాదనేల! ఇది మనకు శ్రేయమా? వల దీమాట లుడుగుము.

ఆదిత్యుఁడు.—నవమాలికా! నామాటల కంతరాయంబుఁ బలుకకు నాతండ్రివార్త నేఁడు తెలిసికొనక తప్ప నని దృఢసంకల్పుఁడనై వచ్చినాఁడను ఈదినంబున నైన తెలియ నన్ననినను సంకల్పభంగమునకు నే నోపను. (సుభగనుజూచి) తల్లీ! నాతండ్రివార్త నీవు నా కీదినము తెల్పక తప్పదు ఆలస్యంబు వలదు.

సుభగ.—(కన్నీరు కార్చుచు) తనయా! అది దేవరహస్యంబు గావునఁ దెలుప సాధ్యంబు గాదు.

ఆదిత్యుఁడు.—తల్లీ! దానిని దెలుప సాధ్యము కాదని నేని వుడు నీప్రాణంబులు దీని నాప్రాణంబులఁ బాసెద. నిస్సందేహ మిది.

నవమాలిక—అన్నా! నీ కేమి పిచ్చిపట్టెనా?

అనుబంధము 10.

ఆదిత్యుఁడు.—నిజము పిచ్చిపట్టినది.

(సుభగంజూచి.)

తల్లీ! ఎటు నిర్ధారించితివి?

సుభగ.—(లేచి నిలచి) తనయా! ఈలోకంబునం బట్టి కష్టము లనుభవించుట కంటెను నీచేత మరణంబు మేలుగదా? దేవరహస్యంబు వెలివేయుటకన్నను జావు మేలు గావున నేఁ జావఁ గోరితి. అయిన నిందక నిలువుము. నన్నే లుదైవంబును స్మరించిన పిదప నను హింసింపుము (తలమోడ్చికొని)

అనుబంధము 11.

సీ. వందన మొనరింతు వంబాయమందార
బృందసన్నిభకరి బృందమణికి,
దండంబు లొనరింతు చండకరాఖండ
మండితత్రైలోక్య మండలునకు,

కేలు మోడ్చెద గిరికీలాసహస్రాంశు
జాలాంతరితభూవిశాలునకును,
భజియింతు నిజపాదరజము సోకినమాత్ర
త్రిజగాళివృజినాళి దెంచుఘృణికి.

గీ. పదములంబడి యెదవునాపదలు వీడ
వదిలమని వేఁడెదను నిన్ను మృదులవిదిత
పదములను గూర్చి దేవ నీపదముఁ జేర్చి
సదయతను నన్ను గావుమా సదయహృదయ.

(అనుచు నమస్కరించి లేవబోవునంతలో సూర్యుఁడెదుట నిలచియుండును.)

(అచ్చెపడి) మహానుభావా! దీనురాలిపై నీదయదైవార నీదినము నాసన్నిధికి దయచేసితివి. మోహనశరీరా! ఈభువి నాయునికి బలుకష్టతమంబై యున్నది. నీ ముద్దుకుమారుఁడు మూర్ఖుఁడై నేఁటిదినము నాదుఃఖము మున్మిడింపఁ జేసెను. ఇఁక నే నుండఁ జాలను. ఈకుసుమకోమలగాత్రి యీవసుమతి నెటుల మర్యాదగ మనునో యనుచింత దప్ప మరి నాకే చింతయును లేదు.

అనుబంధము 12.

సూర్యుఁడు.—

మోహనాంగీ! నీవ్యసనమ్ము మానుము. నీవు నిరపరాధవై యీధర నిఁకఁ గొన్ని దినంబులు మనియుండుము. (ఆదిత్యునిం జూచి) ఆదిత్యా నీహృదయంబు నాకు విదిత మయ్యె. నేను సూర్యుఁడను. నీతండ్రిని. దేవరహస్యం బిది కావున దీనిని నీవు వెలివేయకు ఇఁక నీ కనుపమశౌర్యాదుల నొసఁగెద వేని నామాట వినుము. ఇదిగో యీసాలగ్రామము. దీనిని గొని నీభువి 'శిలాదిత్యుఁ డని' పేరందుము. దీని నేమఱకుము ఎవఁడయిన నిన్నుపహాస్యము చేయంబూనినచో వానిని దీనిచే నంటుము. నీ కిబలభిపురరాజ్యం బింతలో లభించును. చాలకాలంబు శత్రుంజయుఁడవై నీవు రాజ్యమేలి నీతల్లిని నేఁడు దండించినదోషకారణంబున నీకు యుద్ధంబున మరణంబు సంభవించును. నీసంతతివారు క్షీణించినక్షత్రియకులవంశోద్ధారకు లయి మించెదరు. నీవు రాజ్యము చేయుకాలమున మరల నొకతూరి నీకుఁ బ్రత్యక్షుఁడన య్యెద. (నవమాలికం జూచి) తనయా! నీవు వినయసంపన్నవు. నీతల్లికి విధేయవై

మని యుండుము. నీవొకరాజభార్యవై ప్రసిద్ధి కెక్కుదువు. (సుభగనుఁజూచి) మోహనాంగీ! నీవ్యసనంబు మానుము. నేఁ బోయి వచ్చెద.

సుభగ.—సుందరా! నే నెన్ని దినంబులు నీవియోగంబునఁ గుందుచు నీభువి నుండుదు ?

సూర్యుఁడు.—మోహనాంగీ! ఈచిఱుతలు స్వతంత్రులై సుఖమున నుండునది కనులారం జూచి పిదప ననుఁగలయుము (ఆదిత్యునిఁజూచి) శిలాదిత్యా! నేఁ బోయి వచ్చెద.

శిలాదిత్య.—తండ్రీ!

అనుబంధము 13.

చం. హృదయవిశల్యమై కలఁచుహీనతఁ బాపినదైవ మీవ నీ
సదయత నెన్న నెవ్వరికి శక్యము తండ్రి విచారమగ్నుఁడై
మదిని వివేకము న్వదలి మాతను నొవ్వఁగఁ బల్కినట్టి కీ
డొదవెను నాకు నేనెటుల నోపుదుఁ దెల్పుమ యోకృపామతీ

(అనుచునమస్కరించును.)

సూర్యుఁడు —శిలాదిత్యా! చింతిల్లకు కొన్నిదినంబులు నీక్షేమచింతను నేఁ జేయుచుండెద. వెఱవకుము. ఎకార్యంబునను ధైర్యశాలివై క్షత్రియపౌరుషంబు నెఱపుచుండుము. నేఁ బోయివచ్చెద.

(నిష్క్రమము.)

తృతీయరంగము.

పాఠశాల.

శ్యాముఁడు.—మిత్రులారా! నేఁ డుపాధ్యాయుఁడు మనపాలియముఁడై వచ్చును. నిన్నటియాట నేఁ డారాటమై పరిణమించును. నేఁ డుపాధ్యాయులయింట వానితల్లి తద్దినమైనచో బాగుగనుండెను.

లులాయుఁడు.—తల్లి ఊయివలె నున్నది. పాడుముండ. నేఁడు చావగూడదా? చస్తే పదునాలుగుదినములు మనకు హాయిగ నుండునుగదా!

మహిషుఁడు.—నేఁడు నేను వచ్చునప్పు డయ్యవారింటిపైన వచ్చితిని. వెలుపట దాసి నిలచి యుండెను. అయ్యవా రేమిచేయుచున్నారని దాని నడిగితిని వైద్యునితో మాటలాడుచున్నాఁడని పలికెను. ఇంచుక యాలస్యముగ వచ్చును గాఁబోలు.

వృషభుఁడు.—ఎవఁడురా! యీవైద్యుఁడు? లోవైపున ధనమిచ్చి యుపాధ్యాయునకు రోగము హెచ్చులాగున మందిప్పింతము.

(శిలాదిత్యుఁడు ప్రవేశించును.)

శ్యాముఁడు.- వచ్చెరా! గోళకుఁడు.

లులాయుఁడు—సోమపుత్రుని గోళకుఁడనిన వానికిఁ గోపమువచ్చును.

మహిషుఁడు—ఛీ! ఛీ! ఏమి మాట లాడెదరు. ఒకనికిఁబుట్టి మఱియొకని పేరు చెప్పు దుర్మార్గుఁడు వీఁడు కాఁడు. వీఁడు గంధర్వునిపుత్రుఁడు.

వృషభుఁడు.—పాపము. అగ్నిపుత్రుని గంధర్వపుత్రుఁడనియు సోమపుత్రుఁడనియుఁ బలుకుట పాడి కాదు. అటు పిలువకుఁడి.

శ్యాముఁడు.—ఈవిధవ లుండి యెవరికొడుకు వీ డైనది జూచిరి కాఁబోలు? కుంకలు జంకు లేక మాటలాడెదరు. అన్నియు పుట్టుకకులే గాలి సర్వాంతర్యామి యని పెద్దలు పలికెదరు. కావున హనుమని గాలికిఁ బుట్టెనని చెప్పిన నవ్వు వచ్చును.

శిలాదిత్య:—ఓరీ: దుష్టాత్ములారా: మీరు క్రొవ్వి మాటలాడుచున్నవారు హెచ్చరిక.

లులాయుఁడు:—ఓహో! వీఁడేమో దండించుచున్నవాఁడురా? అబ్బా. వీనికి గాలి కున్నంత బలమున్నది కాఁబోలు. వీఁడు వాయుపుత్రుఁడు.

మహిషుఁడు.—కాదురా! వీఁడు రండ పెంచినకొడుకు. బలిష్ఠుఁడుగానుండు.

వృషభుఁడు—బహుబీజుఁడు. బలవంతుఁడు గాక దుర్బలుఁడగునా? (పిల్లవాండ్రందరు శిలాదిత్యుని బట్టుకొందురు. వారిని వాఁ డంటుఁగ నెల్లరుఁ గ్రిందఁబడి యుందురు.)

శ్యాముఁడు.—(వెఱచి వడఁకుచు) లేదయ్యా! లేదయ్యా! నేనననను. నీకాళ్లపైఁ బడెదను. నను రక్షింపుము. నాతండ్రి కోళఁడ నే నేను పుత్రుఁడను.

(ఉపాధ్యాయులు ప్రవేశించుచును)

ఉపా.—శ్యామా! ఏమి గద్దల మిది? మీ రేల చచ్చినవారిబలె నిటు పడినారు?

శ్యాముఁడు.—అబ్బా! నే జెప్పను. చచ్చుచుంటినిపో

ఉపా.—శ్యామా! భయమువలదు. తెలుపుము.

శ్యాముఁడు.—ననుఁ జంపినను నేఁ దెలుపను. అబ్బా! భీమ నన్నుఁ దైనాఁడు వానినె యడిగి తెలిసి కొనుఁడు.

ఉపా.—ఆదిత్యా! ఇది యేమి గందరగోళము?

శిలాదిత్య.—అయ్యా ఆశ్యాముని నడిగి దెలిసికొనుఁడు వాఁడే యాదికారణము.

శ్యాముఁడు.—నేఁ జెప్పను అయ్యవారియెదుటఁ జెప్పుమనునది వెలుపట వచ్చినపిదప చంపునది. నాకుఁ దెలుసును.

ఉపా.—ఆదిత్యా! నీవే చెప్పుము. త్వరలోఁ దెల్పుము.

శిలాదిత్య.—అయ్యా. వీరు నన్నవమానపఱచిరి. నేను తంతిని. వీరు చచ్చిరి. వాఁడు తప్పించుకొనెను. అంతలో మీరు వచ్చితిరి

శ్యాము.—స్వామీ! మీరు రానిచో నేను చచ్చియుండకడియ యగుచుండెను.

ఉపా.—ఆదిత్యా. ఏమి యాగడ మిది? వారు నిన్నే మనిరి,

శిలాదిత్య.—ఆశ్యాము నడిగి తెలుసు కొనుఁడి. నే నామాటల నుడువఁ జాల. నే నుచ్చరింపను.

శ్యాముఁడు.—నేను మొదటనే చెప్పను. ఆదిత్యునిఁ జూచిన యమునిని జూచినరీతిగ నా కగపడుచున్నది.

ఉపా.—మీ రెవ్వరుఁ దెలుప రని నే నేమి చేయఁగలను? రాజున కివ్వార్త నిపుడె నేఁ బోయి దెలిపెద. మీరును రండు.

శిలాదిత్య.—అగత్యముగ వచ్చెదను.

శ్యాముఁడు.—నేను వచ్చెదను.

ఉపా.—రండి. పోదము.

(నిష్క్రమించుము.)

తురీయరంగము.

బలభిపురి రాజునాస్థానము.

బలహారిరాజు - మంత్రి క్రోధవర్మ - సేనాని చండశాసనుఁడు
శిలాదిత్యుఁడు - శ్యాముఁడు.

(ఆసనాసీనులై యుందురు.

బలహారిరాజు. —

చ. మనము విచారమగ్న మయె మంత్రి కతంబది యేమొ నిన్న రా
త్రిసి నిదురించు వేళఁ గడు తీక్ష్ణకరం బగుస్వప్న మయ్యె భా
నునికరఁ వహ్నికీలలు ననుక్ వెసఁ జుట్టుచు వేఁచినట్టు భీ
తిని వడి లేచి జిచ్చపడితిక్ గర మబ్బుర మిద్ది యారయుక్.

మంత్రి. మేల్కొన్ననతరినుండి నాయుదరం బది యేమియో శే లిడి కలంచి నట్టుచలించుచున్నది. దీనికిఁగారణంబు తెలియరాదు.

అనుబంధము 14.

క్రోధవర్మ. రాజన్యా. కలలకై యింత కలఁత యేల? పిత్తప్రకోపం బైనతఱిఁ జిత్తం బు త్తలపడును. అట్టి దశలో మనుజుఁడు కనరానికలలు గాంచును. అట్టికలలనుండి మనుజుల కేకష్టసుఖంబులు గలుగవు

క॥ కలలకుఫలములు గలవే?
తలఁప మరీచికలజలము తథ్యం బగునే
వలదీవంతలు మానుము
యిల సుఖముగ నేలి మనుము హితమిది కనుమా.

సార్వభౌమా. ఈబలభిపురి నాకనగరం బనియును నీవు భూలోకదేవేంద్రుఁ డనియును లోకాళినిను నేకాలము పూజించు చుండ నీకు వచ్చినభయ మేమి? కలలు నినుఁ బోలు బలశాలినిఁ గలంపఁగలవా?

చండశాసనుఁడు.—రాజశేఖరా. చింతకుఁ గారణం బేమి. వైరులునామావశిష్టులై గిరిగహ్వరంబులు చేరిరి. వారిరాజ్యంబు నీకు సమకూరెను.

ఉ. కానవె కాని వారిని వగ ల్బెగ డొందఁగఁ జేసి మున్న నే
కానలఁ జేర్చి వారికినిఁ గన్నయవస్థలు గూర్చి పేర్చి స
న్మానము నందితిన్ రిపులమండల మెల్లను మీకు నిచ్చితిన్
భూనుతక్షత్రియాన్వయవిభూషణ కారణ మెద్ది చింతకున్.

సార్వభౌమ. మదవిరోధివర్గాంభోధికుంభసంభవుఁడవై పాతకారికాండకానన పావకుఁడవై ప్రమత్తశాత్రవమదావళపంచాననుఁడవై గర్వాంధీభూతపరిపంథివారివాహప్రభంజనుఁడవై పరాక్రమవిక్రమంబున నీవు రాజ్య మేలుచుండ సకలజను లెదపైఁ జే యిడుకొని సుగతిశతముగ నున్నవారు. ఇపుడు వచ్చినభయ మేమి? మనోవ్యాకులతకుఁ గారణంబు లేదు గదా? కలలు మనబోటిధీరులఁ గలఁపఁ గలవా?

అనుబంధము 15.

బలహరి.—అమాత్య. సేనానులారా! మీసాంత్వనోత్సాహవచనంబుల నే సంతుష్టిఁ జెందితిని. జరిగినవార్త మీకుఁ దెలుపక యుండుట యర్హంబు కాదని తెలిపితిని. గాని కలలకు నేను వెఱతునా? సేనానీ! ఆసియాఖండమునుండి యన్యదేశ్యు లనేకులు వేలకొలది వచ్చి సింధునదియుత్తరభాగంబున రాజ్యంబులు స్థాపించుచున్నవా రని యిటీవల వార్తలు వచ్చుచున్నవి కదా? మీ రెవరైన నదివిచారించితిరే?

చండశాసన.— మహాప్రభూ! వేగులవారిని బంపి సమస్తము విచారించితి. యయాతిసార్వభౌము డేలినసామినగరముదారిగ ననేకు లాసియాఖండమునుండి వచ్చి చేరినారటు. వార నేకజాతివారలుగ నున్నవారట. కొందఱు గీతిలఁట. హూణులు గొందరఁట. కొందఱుగార్థబీలు లట. కొందరు పార్థివు లట. యవనులు గొందరట. వారేలయాసియాఖండంబు వదలిరో కారణంబు దెలియకున్నది. సిధునదికి నుత్తరభాగప్రదేశము వారివసతికి జాలక ఆనదిని తరించిఁ యీహిందూస్థానమును తమభుజపరాక్రమమున జయించి యాక్రమింప దలంచినారటు. మీసేవకుని శరీరమున నూపిరియుండ నాపనియెన్నటికిని గాదు. సుఖముగ మీరు రాజ్య మేలుచుండుఁడి.

(భటుఁడొకఁడు ప్రవేశించును)

భటుఁడు.—మహాప్రభూ. జోహారు. స్వామీ, ఈపురి యుపాధ్యాయుఁడు తమదర్శనమునకై వచ్చి కాచికొన్నాఁడు.

బలహారిరాజు.— సేవకా! పిలుచుకొని రమ్ము.

(భటుఁడు పాధ్యాయులను బిలిచికొనివచ్చును.)

ఉపాధ్యాయుఁడు.—రాజకులచూడామణీ! అరిరాజ మండాంధకార తరణీ దీనజన దైన్య వినాశక చింతామణీ! సకల సద్గుణగణమణీ! నామనవి వినిచెద. నేను మీగర్భవాసంబునఁ గలజనులలో నొకఁడను. బాలురకుఁ బాఠములు చెప్పి జీవించువాఁడను. ఆదిత్యుఁడనెడియొకబాలుఁడు నేఁడు నేను పాఠశాలకుఁ బోవునంతలో నాశిష్యుల నందఱినిఁ జంపినవాఁడు. ఒకఁడుమాత్రము వానిబారిదప్పించుకొనిపారుచుండ నే నడ్డుపడితిని. కలహమునకు మూలకారణంబు వారిరువురిలో నొకరైనను దెలుపక యున్నవారు. కావున ప్రభువుల కీచిత్రవార్తఁ దెలుప వచ్చితిని.

బలహారిరాజు. ఏమీ ఉపాధ్యాయులవారూ ఒకబాలుఁడు పలువురినిఁ జంపెననునది చిత్రంబు హింసింపఁబడె మిగిలిన మీశిష్యుఁడు కలహమూలకారణంబు మీకుఁ దెలుప డనునది మఱియు జిత్రంబు. ఏదీ. వా రిరువు రిచటికి వచ్చినారా.

అనుబంధము 16.

ఉపాధ్యాయులు.—ప్రభూ. వచ్చినవారు. పిలిచెద.

(అనుచు నాదిత్యుని శ్యాముని బిలిచికొని వచ్చియెదుట నిలిపి)స్వామీ. వారు. వీరేను.(ఆదిత్యునిఁజూపి)వీఁడే నాశిష్యులనుఁజంపి కారణంబుదెలుపక యుండువాఁడు

(ఆదిత్యుఁ డచట నొకపీఠముపైఁ గూర్చుండును)

బలహారిరాజు.—ఓరీ. నీ వెవఁడవు? దుర్గర్వపూరిత బాలునిరీతిగఁ దోఁచెదు.

ఆదిత్యుఁడు.—ఓరీ. నీ వెవఁడవు? రాజ్యమదాంధ భూతచేతస్కుఁడ నని నాకుఁ దోఁచెదు.

బలహారిరాజు.—(కోపమునలేచి) ఓరీ. భటా. వీనిని గొనిపోయి చెఱ నుంచుము. (భటుఁ డాదిత్యునిఁ బట్టఁ బోయి ద్రోయించుకొనిచచ్చును) (చండశాఖ

నునిం జూచి) చండశాసనా! నీనిదోర్దండంబులు ఖండించి చెఱ నుంచుము. చండశాసనుం డాదిత్యునిశరీర మంటఁగనె యాదిత్యుఁడు వానిని గ్రింద వైచి చంపును. బలహరిరాజు ఖడ్గ మూని చంపెద నని వచ్చును. రాజుచేయి యటులనే నిలచి పోవును. (ఆదిత్యుఁడు రాజునుఁ జంపి సింహాసన మెక్కి)

శిలాదిత్యుఁడు.—(మంత్రినిఁజూచి) ఓరీ నీ వెవఁడవు?

క్రోధవర్మ.—స్వామీ నేను మంత్రిని. క్రోధవర్మను.

ఆదిత్యుఁడు.—మంత్రీ. శిలాదిత్యుఁ డీదినము నుండి బలభిపురి రాష్ట్రపురాజని దేశ మెల్లెడలఁ జాటింపుము. నా కేదేశపురాజు లోఁబడఁడో వానిపై నేనే దాడివెడలి వానిఁ జంపి యారాజ్యం బాక్రమించెద. ఇప్పుఁడే యాపని సెనరింపుము. పొమ్ము. (మంత్రి వెళ్లును.)(ఉపాధ్యాయులంజూచి) ఉపాధ్యాయులవారు. మీరు వచ్చినపని ముగిసినది. పొండు. (శ్యామునింజూచి) ఓరీశ్యామా! ఇఁక ముందెవరిని చోరీ సేయక బుద్ధిగలిగి బ్రదుకుము. వెళ్లుము.

(అందరు నిష్క్రమింతురు.)

క॥ శశిమంగళ బుధగురు శు
క్రశనైశ్చర రాహుకేతు గ్రహములలోనన్
యశమును గాంచు దినేశా
భ్రశగతి సాక్షాత్కరించి ప్రేమన్ గనుమా.

తండ్రీ. నీవరమహాత్మ్యంబున రాజనుఁ జంపి రాజ్యంబు సాధించితి. ముందు దారిఁ దోఁపక యున్నది. నీతనయుని సరసం జేరి కర్తవ్యంబు దెలుపుదు వని నినుఁ గూర్చి వేఁడెద.

సీ. సర్వలోకంబుల సంచరించెడిదేవ
సర్వార్థదాయక సర్వరక్ష,
ద్వాదశాత్మక హరిదశ్వ దివాకర
పద్మినీ సమ్మోదపదవిహార,
సుప్తునిఁ బ్రేరేచు సప్తాశ్వ పూషణ
లోకబాంధవ భువనైకనేత్ర,
అంబురుహాప్త కాదంబినీ కారణ,
అంబరమణి విపదబ్ధితరణి.

గీ. ఋగ్య జుస్సామవేదశరీర వీర
సత్పథవిహార సాధుపోషణవిచార
ఆశ్రితానందకర విబుధారిహార
తిమిరపరిహార మిహిర వేగమున రార.

(సూర్యుఁడు సాక్షాత్కరించి)

సూర్యుఁడు.—తనయా. వనట వలదు సీతల్లిని నీసోదరినిఁ బిలపించికొని సుఖముగ రాజ్య మేలుము. నీరాష్ట్రపుజను లందరు నీవు దైవ మని పూజించు చుందురు శిలాదిత్య సార్వభౌముఁడని నీవు పేరందుము. వేదబాహ్యులు కొందరు నీకు నెల్లకాలంబు శత్రువు లై యుందురు. వారితో నీకు సంగ్రామంబు గలుగు చుండును. కుమారా! ఘోరారులపై నీవు సమరంబు జేయఁ దలంతు వేని యీపురి నుండు సప్తాశ్వసరోవరంబు పూజింపుము. అందుండి సప్తాశ్వము వచ్చి నీమ్రోల నిలుచును. దాని నెక్కి ఆదిత్యసాలగ్రామంబు నీసరసనుంచికొని సంగ్రామం బొనర్చితి వేని నీకు జయంబు సమకూరును. తనయా. ఆసప్తాశ్వసరోవరంబు మలినము గా నటులఁ గావలియుంచి కాపాడుము. ఆజలము మలిన మైనచో సప్తాశ్వంబు నీ వశసాధ్యంబు గాదు. సాలగ్రామంబు నీదైవంబుగ నమ్మి కాపాడుము. ఏమరితి వేని నీవు చెడుదువు. నీజనులను సురక్షితముగ రక్షింపుము. ద్రోహులయెడ దండన మఱవకుము. పరనారీసోదరుఁడవు గమ్ము. న్యాయవిచారమ్మునఁ బక్షపాతము వహింపకుము. దుర్మార్గులను సరసఁ జేర్పకు. మాతృపూజ మఱవకు కష్టసమయమ్మున ధైర్యము వదలకుము. ఈరీతి తనయా! రాజ్య మేలి దశదిశల నీయశం బసదృశముగనింపుము-నే నిచట చాలకాలంబు నిలువం జనదు. పోయివచ్చెద.

శిలాదిత్యుఁడు.—తండ్రీ. వందనం బొనర్చెద

అనుబంధము 17.

సూర్యుఁడు.—శ్రేయస్కాముఁడ వై యుండుము.

(సూర్యుఁడు నిష్క్రమించును.)

(క్రోధవర్మ ప్రవేశము)

క్రోధవర్మ.—నేటినుండి శిలాదిత్యుండు రాజని చాటఁ బంపితి. నివాసంబునకు నగరేర్పఱచితి. ముం దేమొనరింప నాజ్ఞ యొసఁగెదరో.

శిలాదిత్యుఁడు.—మంత్రీ. ఈపురవరమునం దుండుసప్తాశ్వసరోవరం బెల్లకాలంబు, గాపాడునటులఁ గావలియుంచుము. ఆజలము నం దెవరిని దమచరణంబులద్ద నీయకుఁడు. బట్టలుదక నీయకుఁడు. దానిసరస నెవరును బోనటుల నిరోధింపుము. ఆవిషయంబున జాగరూకుఁడ వైయుండుము,

మంత్రి.—మహాప్రభూ! చిత్తము! స్వామీ! దేవరవసతికి సేవకుఁడు నిర్మించిననగరంబు చిత్తగింప వేంచేయుదు రని వేఁడెద.

శిలాదిత్యుఁడు.—మంచిది! పోవుదము.

(నిష్క్రమణము.)

పంచమరంగము.

మదనుఁడు.—సీ. రమణీయలీలాకురంగచంచలనేత్ర
కాంతిని నిరసించు కనులఁ జూచి।
సితకరమండలద్యుతి సమ్మతింపని
స్మితయుతవదనసౌమ్యతనుఁ జూచి।
తుందిలషట్పదసందోహరుచిబృంద
మందగించెడికచ మొందఁ జూచి।
ఇంపైనపరిపక్వ బింబఫలంబుల
కావిచాయలతావిమోవిఁ జూచి॥

గీ॥ శ్రీ లనఁగ మించువీనులఁ బోలఁ జూచి
దరము నెదిరించుకమ్రసుకంధరముఁ జూచి
చక్రయుగసామ్యకటికుచ చక్రయుగముఁ
జూచి నవమాలికను గూడ వేఁచినాఁడ.

ఆబిబ్బోకవతియుబ్బినగబ్బిచనుగుబ్బలం జూచి నిబ్బరము వీడి యబ్బురపడితి. ఆపడఁతితొడతీరు రంభలను గేరు' మెడసొగసు కంబువుల మీరు. నడుముతీరంబరము గేరు. నడలపొంగురు స్తంబేరముల దూఱు. ఆకలికి కచరుచి కంధరము

పోలు కుచయుగము ధరాధరము నేలు. వచనరచన మధురములచాలు. ఆమదపతివదన మమృతసదనము. పద కుంభజపదము. రదనము మదన కీరోదనము. ఆ శుకకల ననుం జేరి మీనకేతనుకలాపమునc వనివి శరంబోరి యీమీటిన మారతాపంబు పరిహరింప దేని నాశరీర మిధర నిలుపుట శక్య మగునా? ఆకుందరదన నాకుం దగినచాన. ఆరాజవదన మరాళరాజయాన. రాజసోదరి తా ననుc గర్వించి నన్ను నిరాకరించునా? పతిగ్రహణంబు నిరాకరించె నేని రతిరాజునాజికి బలాత్కరించి మానసాభీష్టంబుc దీర్చికొనియెద. వనితనుc గోరి వలరేనికాకలకు దాటి వలవంతలc జిక్కి శరీరము గ్రుసుక్కి మేను బాయుటకంటెను సుదతినిం జేరి సకలజనసమ్మత మగుపరిణయముc గోరి సమ్మతిం పనిచో వదలక మున మొనవుమునసరవనము బలవంతమ్మున ఫలింపc జేసికొని పిదపc దత్ఫలం బెద్దియైన ననుభవించుట పౌరుషధర్మము. కావున నే నాధర్మ మవలంబించెద. రతిరాజునకు వెఱచినట్లు యౌవనాఢ్యులు ప్రతి నేలరాజునకు వెఱతురా?

చ. పలుకులు ముద్దులుం జిలుకుc బ్రాయము కాయము నెల్లcబర్విగో
ములుచిలుకుం సరాగరుచి మోహనబాణ యుగంబుcబోలుచూ
పులు చిలుకుం జగాసిరులు పొందిగ సౌఖ్యముc జిల్కుమేనహో
చెలువులమిన్న చెల్వములు చిల్కుచుc జుల్కన నన్నుcజూచునే.

ఆకలికి కలయికవిషయము పెద్దలకు వదలc దగదు. రాజశ్రేణిని వారు దీనిని మనంబునc గొనరు. నాసాహసమే దీని ఫలింపc జేయుటకుc బ్రాముఖ్యము ఎటులైన నc జేసెద. చేయక మానను. చేయుట తప్పదు. ఆవనిత దినదినము సాయంకాలమున వనమున సంచరించు చుండును. ఆట్టిసమయమ్మున నే నెటులైన నటc జేరి ఆపాటలగాత్రినిc జూచి మాటలాడెద. ఆచెలువంపుcజెలి చెలికత్తె లనేకులు నావలకు లోcబడినవారు. వారినాశ్రయించి యేతీరున నైన నానారినిc జేరి కూరిమిమీరc బల్కారించెద. చూపెద నాసాహసము.

అనుబంధము 18.

(నిష్క్రమణము.)

శ్రీ

శిలాదిత్యనాటకము.

తృతీయాంకము—ప్రథమరంగము.

ఉద్యానవనము.

నవమాలిక. మదనిక. కళావతి

అనుబంధము 19,

నవమాలిక.—ఆహా. ఈయుపవనసౌందర్యంబు మానసానందకరంబై యందము మీఱినది. వసంతవల్లభాగమనము యీయవసరమునఁ బ్రాప్తించెనుగాఁబోలు. కాదేని శిశిరకాల శారీరవ్యాధిని క్షయించి పసచెడిన దీనికినింతటి లక్షణాకారంబు లభించు నెటులు?

ఉ. ఈవనలక్ష్మి నెంత యని యెన్నుదు? మొన్నన కాఁదె పేదయై
వావిరి వన్నె వాసి చెడి వాడుచు నుండెను? నేఁడు పల్లవ
శ్రీవిలసిల్లి గంధవహసేవిత పుష్ప ఫలగర్భితంబునై
తావిని దేలుచున్నయది దైవపథంబుల హాయిరూప్యముల్.

కళావతి.—నవమాలికా. ఈయవసరమునఁ గలిగిన సౌభాగ్యము స్థిరమా? నడుమంతర పుసిరి శాశ్వతము? తాము న్ననుభవించిన పేదఱికము తలఁపక యౌవనలక్ష్మియెంత విఱ్ఱవీఁగుచున్నదటే. లలితకిసలయ పత్ర పుష్పఫల భూషణ శోభితయై యువజనుల నెందఱిని నెన్నివిధముల బాధించుచున్నయది?

నవమాలిక.—చెలీ. నిజమాడితివి. మన మీరమ్యప్రదేశంబుఁ జూచి సంతసించి విహరింతము రమ్ము. సఖి.

క. మలయగిరిమలయజంబుల
కలయిక భాగ్యంబు గన్న గంధవహుండీ

తలమందలి కొమ్మలకును
గులుకుల నర్తనలఁ గఱపుఁ గోమలి కనవె.

కళావతి. ఈ కొమ్మల కులుకుఁ జూచితివా? ఎంత ముచ్చటగ నున్నది

కళావతి.—సఖీ. విటపరాజమును గూడు కొమ్మల వింతకులుకు లెంతవర్ణించి నను దీరదు గదా.

గీ. గుచ్ఛకం బనుమిష గబ్బిగుబ్బగవను
చూపు నఱిచాటు గను మరు లేపు మిగుల
కుట్మలం బనుమిష పల్లుకుదురుఁ జూపు
విటులఁ జూచుచుఁ జేసన్నఁ గుటికఁ జూపు.

ఈ కొమ్మల కుతూహలం బెంతగ నుండునో. నీ వాలోచింపుము. సఖీ. ఈభూజరాజముల వరపుష్పములఁ గోరనిజవ్వను లివ్వసుధఁ గలరా?

సీ. కామినీ కలహంసగామినీ కానవే
కామాళు కంకేళి కాంచనముల.

నవమాలిక—అలివేణి కలవాణి జల జాతనిభపాణి
అరయవే కాసారవరము నిచట.

కళావతి.— మందయానా? యరవిందలోచన యెంత
యందమా మాకందబృంద మిందు.

నవమాలిక. రాజబింబాననా రాజబింబాధరా
రాజిల్లుఁ గను భూజరాజి యిచట.

కళావతి — గీ. పారిజాతమ్ము లివి గను వారిజాక్షి
నవమాలిక.— వారిజాతమ్ము లివె గను నీరజాక్షి
కళావతి.— నీరజాతమ్ము లవి యేల సారసాక్షి
నవమాలిక,— భువనజాతమ్ము లివె గాను మువిద యేలమి.

కళావతి.—నవమాలిక. మననూతనసఖి వనవిహారమునకుఁ దానును వేగ వచ్చెద నని పలికియుండెను. రాక తడిసెను. ఏమి కారణమో.

నవమాలిక.—సఖీ. ఇంతలోనే వచ్చును. మంత్రిభార్య యేదయినఁ బనిపైన నిలుపుకొని యుండవచ్చును.

కళావతి—మనరాజుగారి దేవేరి పుష్పవతినిఁ బిలిచితిని. ఆయమ నే రాఁజాలనని పలికెను.

నవమాలిక.—చెలీ. మావదినె గర్భవతి. కావున వనవిహారంబు సేయఁ జాలదు.

కళావతి—నవమాలికా. మనము పుష్పాపచయంబునకు నాదిక్కునకుఁ బోవుదము రమ్ము (అనుచు వనము లోపలిభాగముఁ జేరుదురు.)

మదనిక ప్రవేశము.)

మదనిక—శా. వెన్నుండన్నయి మున్నుపంచవరను న్వెన్నుంటఁగాఁ
జేసెనం చెన్నంగా బడెనన్ను మిన్ననయి నే నీయింతిని న్జేరుచున్
జెన్నారంగను మోహపాశములలోఁ జిక్కించి నాప్రక్కకున్
గన్నెన్దెచ్చి యనంగకేళిఁ గలతున్ గల్యాణ సౌఖ్యంబులన్.

ఆహరినీలనికరచికురను వలచి గురుతరమోహాంధకారమునం బడి వెలివెడల దారిఁ గానక యెవెరపును దోఁపక తుదకీసాహసం బూనితి. ఆముకురకపోలచెలులతోఁ జెలిమి యొనర్చి చెలినై యీతలమునకు వచ్చి పోవునంతటిస్వాతంత్ర్యంబుఁ దెచ్చికొంటిని. నేఁడు నామానసంబు దానికి న్వెలివేసి పనిసాధింపవలెను. కాదేని కార్యంబు మీఱును. ఆరాజీవాననను బరోఢీరాజున కిచ్చి వివాహ మొనర్ప మనరాజు నిర్ధరించినాఁడట. నావలచినబోఁటిని పరుఁడు రతికూటమునఁ గూడుంట నాకుఁ గాటిమంట యగును గదా? అకలాపికలాపకుంతల న్జేరి రతికలాపసల్లాపములు సలిపి నాప్రేయసి యగురీతిఁ గావింప కున్న నాజీవన మొకజీవనమా? నా దొకసాహసమా?

ఉ. పేరు చెడంగ నిమ్ము మఱిపెద్దలు నన్నని దూఱనిమ్ము నే
సారకమిత్రులెల్లరును సారెకు హేళి యొనర్ప నిమ్ము వా
దారఁగ నిత్యమున్ జనకుఁ డగ్గిగ మండఁగ నిమ్ము భూవిభుం
డారయఁ జంప నిమ్ము వనజాక్షి రతిన్ గృతకృత్యుఁ డైతినే,

అయ్యో! ఆశైవాలధమ్మిల్లనువాసితకేశజాలపరిమళము నానాసికాపుటము లించుక మూర్కొనినం జాలుగదా. ఆకురంగపాలికళాబింబాళికఫాలతలంబు నానిటిల

ప్రదేశంబుఁ జేర్చినచో నానొసట విధాత వ్రాసినభాగ్యరేఖ యదియని నేఁ దలఁపనా? అమదచకోరలోచన మదనకేళిని నిమీలితలోచనయై వీక్షణాంచల మించుక నాపైఁ బ్రసరింపఁజేసిన నాకది స్వర్గసుఖంబై యుండునుగదా? ఆప్రవాళారుణాధరరుచిరామృతరసం బించుక గ్రోల నిచ్చిన నాయతనుతనుతాపం బాఱునుగదా! అనగరాట్పయోధరి కుచకలశయుగ్మంబు నాహృత్పీఠంబున మంగళదాయకంబుగ స్థాపించినచో నే నెంత ధన్యుఁడ నగుదునో గదా? వేయేల. ఆయరుణాంబుజాతచ్ఛాయోపమానసదమలచరణ తనకోమలచరణాంబుజాతంబున స్మరసంగరంబులో నాశరీర మించుక సోకించిన నేఁ బరమపదానందం బందుదును గదా. ఆకలికి ఆ చిలుకలకొలికి ఆమరునిపూములికి తనకలికిపలుకుల ననుఁ గలయఁబలికినచో చెఱుకువిలుకానిపూములుకులయులుకు తలకంజేసి కలకాలంబు నాకీయిలయే స్వర్గలోకంబగు శాశ్వత సుఖానందం బంది యుండనా? ఇఁకఁ గాలవిళంబము సైఁపనోప. ఆకులుకులాడిం జేరెద. దాని చెలికత్తె నచ్చట దానినుండి యేదోయొకనెపంబున నెడఁబాపెద. ఆనవమాలిక చిత్తవృత్తిఁ గని నాకలికిరూపంబు మఱచి నాకార్యంబు సాధించికొనియెద.

కం॥ హృదయమ యదరకు బెదరకు
మదరాక్షినిఁ గలతు నేఁడు మదనక్రీడన్
పదిలముగను మా ప్రాణా
పదకున్ భీతిలను నేనుబడఁతినిఁ గూడన్.

(అనుచు మెల్లనఁబోయి కళావతినిఁ జేరి దూరమున బిలిచికొనివచ్చి)

సఖీ! నీవిఁక దూరమ్మునకుఁ బొమ్ము. నే నానవమాలికనుఁ జేరెద.

కళావతి.—సఖా! నాకేమో భయమయ్యెడు. కార్యము వికటించి ప్రకటన యయ్యెనేని మేమంతటఁ జెడినవారమగుదుము. అందరు ననుఁబోలు చపలచిత్తలుండురని తెలియకు. ఎగ్గులొగ్గులు చూచి సమయముఁగాంచి చిత్తవృత్తిఁ దెలిసి మత్తవృత్తిఁ ద్రోసి యాతురపడక గుట్టు విడవక నీతిఁ జెడక యాపడఁతి నడవడికఁ గని పలుకు బడి విని పని సాధింపుము. కాదేని కీడు మూడును. హెచ్చరిక.

మదనిక.—మోహనాంగీ. నాకిన్ని హితంబులు పలుకవలెనా? ఇన్ని వెరవులు గఱపవలెనా? నిన్ను నే నలనాఁడు సాధించునప్పు డెన్ని యగచాట్లు బడి నిద్రాహారంబులు విడి యెంతబడలితినో నీకుఁ దెలియదా? కడకు సాధించితినా? వదలితినా? నవమాలిక యేమి యాఁడుది కాదా? దాని శరీరము పోఁతఁజేసి

సదా ఈయుపవన పవనశైత్యమున కది యళికి పురుష పరిరంభణ సుఖంబు గోరకయుండునా? నీకే భయమువలదు. నాకనినేఁ జక్కఁబెట్టికొనియెద. నీవు కంటికగపడనంతటి దూరమున నుండుము

కళావతి —సఖీ? నీయిష్టము, నేమూలంబునకుఁ బోయెద. (దూర మేగును)

మదనిక.— నేనును మెల్లనఁ బోయి యొకచెట్టు మఱుగున డాఁగి యీనవమాలిక యేమి చేయునో చూచుచుండెద.

(అనుచు నొకచెట్టుప్రక్కన డాఁగియుండును)

నవమాలిక.—ఆహా! ఈ యుద్యానంబునకు నేవచ్చినతఱినుండి నాశరీరమే యొక వికారమై యేమేమో వికారములు గలుగుచున్నవి నావరుఁ డిచటికివచ్చి వివాహమాడి నన్నెన్నఁడు సుఖింపఁజేయునో? అట్టి పురుషసాంగత్యంబులేని జవ్వనిబ్రదుకు వ్యర్థము ఇప్పుడు నే నేమి చేయుదు. ఏమి తోఁచదు. ఈ యామని యామినియు నన్ను వెన్నంటి బాధించుచున్నయది.

సీ. మదనాగములు బోలు మదనాగములు పద్మ
వదనల పాలి మూపద నిమ్ము
నవమాలికా నాగము నాతీఱ నాళిక
విప్పువానము మెటు లింపుసించు,
కీరసంఘ మామ్ర యూరసమున హెచ్చి
నారసవచనలఁ గేహి చుండు.
అశోక జాతము యోరరి జాతము
శరసరు శరజాల శరధి యయ్యె.
తనువన నేమి పవనమన నేమియౌ
వనపవనమ్ము జవ్వనుల పోఁక.

గీ. పికము పికవాణి గోపిక పెంపుఁ జెఱచు.
కోకములు కోకకు చలకుఁ గోకములగు.
అళులలోముళి బృందవేణుల యళులుగావె.
ఎలవచ్చితిని నేలఁదాళఁ జాల.

హా! హా! కడుకష్టమాయె. ఈదక్షిణ వాతపోతములు దాక్షిణ్యము మాని యారా కుసుమారుని పక్షమువలంబించి నను శిక్షింపఁ దొడంగె. ఇఁక ననురక్షించు వారెవరు? అయ్యో. పోరామినిఁ బెంచిన యీకీరాళికి నే నేనేర మొనరించితి. ఇవి యేల నన్ను గేరి మాటలాడి వైరము సాధించెదు.

ఉ. కీరమ వైరమాయిటులఁ గేరుచుఁబల్కెదు నే రమేమి? యా
మారుని తేజినీవయిన మాత్రననారుల పాలిమారివై
కూరిమినీఁగనౌనె? యిటుక్రూరము పూనఁగనౌనె? మాటలన్
బోరఁగనౌనె? పోరచులపో సరమౌనె? విచారదూరవై.

చిలుకా పలదీ చిలుకపలుకులు. రామతష్మా రామ రామయని పలుకుచు రాణింపరాదా? కోకిలల కేల యీకిలకిలారావములు. కాకులచే రక్షింపఁబడి కాకుమతి వచ్చినది పరభృతములకు లోక సమ్మతమతి కలుగునా? వానిని వీనిని నన నేల? సర్వలోకాధారకుఁడగు శ్రీహరికి కుమారుఁడగు మారుఁడు కుమతియై యీరీతి నారులపైఁబడి పోరుచుండ వానియధికారమునకు లోఁబడిన పక్షుల నన నేల?

మ. మదనా యీమదమేమి? సమ్మదమొ? సన్మాన్యమొ? యీరీతినా?
పదలన్నుంపఁగ షట్పదాళిఁ బరభృత్పాళిన్ శుకాళిన్ వళిన్?
మదిరాపానము దావళిన్ గలగి నీమర్యాదల న్బాసి యీ
మదిరాక్షిన్ వెతఁబెట్టఁగానగునె? పొమ్మా నీకు నే నోడితిన్

మారా! నారులను హింసకుఁడై యీకిరిఁ గా జింతురా. నీవు శూరుఁడవైతేని నీవైరి నీ శరీరము తన నొసటికంటి మంటచే గాల్చిన త్రిపురవైరి లేఁడా! అబలనగు నాపై నీ బలము జూపిన నే నేమి చేయఁగలను. నీకు నే నోడితి. నీశరణంటిని. నా జోలికిఁ రాకు. (అనుచు నిట్టూర్పులు సారించుచుఁ గూర్చుండును.)

మదనిక.—(అగపడి సరసంజేరి)

అనుబంధము 20.

ఓహో? నవమాలికా. ఏకతముగఁ జేరి యేకత మిగతి వెతఁగుందెదవు? (నవమాలిక యూరక యుండును). నీవు తెలిపిన నేమి. తెలపకున్న నేమి. నేఁ దెలియఁజాలనా? జవ్వనులందఱు నొకపడవలో నే యుండువారు. ఇట్టివిహారతలములందు పురుష సంయోగాభిలాష చేమిక్కుటముగఁ గుందుచుందురు. ఎవరికిఁ దెలియని దీవ

దీనికి రహస్యమేల? నాకునట్టి యభిలాష లేదా? ఈచందనశైలమందమారుతము కందర్పునకు సహాయముగ సుందరుల నేఁచుచుండును గదా? అనంగునకుఁదోడై యంగనాసారంగముల భ్రమింగఁ జూచునింగములు గదా యీభృంగములు. మొకమొక వడు నీపికములోపికను బాపి పికవాణులను గళావికలఁ బెట్టు కార్శ్యకములుగదా? ఈశారుకూతలు గూయు శారిక లామారునిఁజేరి నారులపాలిమారులై పోరునుగదా? కలికీ! ఈకలువ లావల రేనికటకుములుకులై చిలువలం బోలి చెలువుగత్తైలను గఁలచుచుండునుగదా? ఆతనుని చేతినిశాతాసిధారలై నూతనశాతోదరుల నేతలీనిఁ బరితపింపఁ జేయు పెనుభూతములుగదా యీచూతములు. మదిరాపానమదమున మదిఁ దెలియక మదిరాక్షుల యెదలపైఁ బాదలుచు మదనుని గుణము వహించి నినదంబులు నేయుచుండునుగదా యీమధుపాళులు! సఖీ! ఈబాధలు నాకు లేవా? నాతోరహస్యమా? నిను బాధించువాఁడెవఁడు? నిజము దెలుపుము. మున్ను బాణాసుర నందనయగు నుషాకన్యకుఁ జిత్రరేఖతోడ్పడినరీతి నీకు నేఁ దోడ్పడెద. నీమనోభీష్టంబు దెలుపుము. నిన్ను బాధించు వాడెవఁడు?

నవమాలిక.—సఖీ- నీతోడనా రహస్యము? ఇది యంతయు నామదనునిప్రభావము.

మదనిక —చెలీ. మదమందుము? మదనుఁడేనా నీమనముఁ గలంచువాఁడు. వాని నిపుడే నీసన్నిధినుంచెద. నాప్రభావము గనుము. నే యక్షిణీవిద్య నేర్చిన దానను. ఇంచుక యోరడిల్లి యుండుము. నే నిపుడేవచ్చెద. (అనుచుఁ దటాలునఁ బోవును.)

నవమాలిక.—ఏమి యీనాచెలికిఁ బిచ్చి పట్టెనాయేమి? మదనునిఁ బిలిచికొని వచ్చెద నని నిలువక వెడలెను. మదనుఁడు శరీరసహితుఁడై దీనికి దొరకునా? వెఱ్ఱి దీనికిముదిరినది......ఏమి. ఈ చెలిమాటలు వెఱ్ఱి మాటలుకావు మంచి చతురతఁగలిగి మాటలాడుచుండును, అయ్యో! ఏపురుషునిఁ బిలిచికొని వచ్చునోకదా? ఏమిసేయుదు? మదనికా. మదనికా. (యనియఱచును) ఏమీ. మదనికవెళ్లినదే? దీని దేమయినను కృత్రిమాలోచన యుండునా? కృత్రిమాలోచన చేయ నంతటి వైరము నాపైన దానికేమియున్నది? ఏమీ తెలియదాయెనే? నాసఖి కళావతి యేదిక్కున నున్నదియో? ఏమియునుఁ దోఁపదాయెను. కానిమ్ము. అదిరానిమ్ము

అనుబంధము 21.

(మదనుఁడు ప్రవేశించును.)

మదనుఁడు.— (నవమాలికంజూచి) ఓ మత్తమధుకర నికరవ్యాకీర్ణచికురా. నీయానతి శిరసావహించి నీసరసఁ జేరితి. ఓ రాకానిశాకరాననా! నీ చరణసేవకుఁడను. పిలిచినదని వినిచి నీ చెలిమికిఁ బాత్రునిగ నొనర్పుము.

నవమాలిక.—(అచ్చ్రపడి యేమియుఁదోఁపని దానింబలెనిలిచి మదనుని నెగాదిగఁ జూచి సందియించి) ఓరీ. నీ వెవఁడవు? ఇటకేలవచ్చితివి. ఈ యువవనంబు నీ వెటుచేరితివి?

మదనుఁడు.—కుటిలాలకా! ఈ కుటుమాయలమాటలేల? నీ చెలి మదనికనీవనుపని నన్నుఁ బిలచికొనివచ్చెను. నే నీరాజమంత్రికుమారుఁడను. మదనుఁడని నా నామము.

నవమాలి.—ఓరీ మదనా! ఆ మదనికయేదీ? వచ్చినదియా? పురుషుఁడవగుని స్త్రీయువనంబులోపల రాజభటులెటు విడిచిరి?

మదనుఁడు.—ఓ ఆకర్ణాంతవిశాలలోచనా! ఈరాజభటులకు వెఱచి నీ చెలి మదనిక తన వేషంబు నాకు వేసి నన్స్త్రీయువనంబుఁ జేర్చెను. పిదప నాసహజవేషంబున నే నీసరసఁ జేరితి.

నవమాలిక.—ఓరీ మదనా! ఆ మదనిక నీవెంట రాదాయెనేల?

మదనుఁడు—ఓ చకితకురంగశాబనయనా! ఆది రాదాయెను. కారణమేమో తెలియదు.

నవమాలిక.—ఓరీ కుహకమానవా! నిజముపలుకుము. నీముఖవిలక్షణంబును నీయాకారవికారములును నీ పలుకుఁబడియు నీ కంఠధ్వనియును జూడనీవే యామదనికబూమికఁ బూని మోసమున నాసరస నుంటివని నాకుఁ దోఁచెడు. నిజము పలికి ప్రాణంబులు నిలిపికొనుము.

మదనుఁడు.—ఓరంగత్కనకశుభాంగీ. అట్టి మోసభంగిని నే నటింతునా?

నవమాలిక.—ఓరీ! మదనా. నీవే యాకృత్రిమ మదనికయని నిర్ధరించుట కనేకకారణంబు లున్నయవి. నీవు వయోవంతుఁడవే. క్షత్రియకులోద్భవుఁడవే నీమీసములేమాయెను?

మదనుఁడు —(మోముద్రిప్పికొని- ఆయ్యో యనుచు) నవమాలికా! మీస[illegible] నేను కొన్నిదినంబు లుంచెదను కొన్నిదినంములు దీసెదను? అవి పురుషోచ్చా జనితగళితములు,

నవమాలిక.—కృత్రిమపురుషా! నీవు మోసగాడవు. నిలువుదొంగవు. నీయెదుట నే నుండఁ జనదు. పోయెద. (అనుచుఁ బోవుచుండ.)

మదనుఁడు.—(అడ్డముపోయి) బాలాగోలవై పోవలదు.

ఉ. పోయెదవేల నీవు? నవఁబోఁడిరో పోయిన నాదుజీవనా
పాయముగాదె? భావభవభల్లము ఝల్లనిపించునుల్లముల్
ప్రాయము జవ్వనీ! యిటులఁ బాయఁగఁ దోయఁగనౌనె నీకరో
కాయజుఁడంగమున్గలంచి కాఁకయఁ బెట్టెనుఁ జూడుమాదయన్.

ఓ సంఫుల్లారవిందనయనా. సంకోచము నీకేల? అలరులవిలుకానియలుగులంబడి పరితపించునాకు నీపరిరంభణసుఖ మిచ్చి ప్రాణము రక్షింపుము. కామతాపత్రాక్రముఁడనై కామినీ! నీమధురసధురమగు నధరామృతపానంబుఁ గోరితి. శుకవాణీ. శుకము లానింపఁదగు నీరదనాంశుకసుధను పానీయముగ నిచ్చి నాదప్పిఁ బాపుము. నిగ్గులాడీ! జగ్గుజగ్గుమని నిగ్గులూరునీకరమూలరుచులు నిగ్గుపడి దాచెదేల? నన్ను వెలివానిఁగ జూచెదేల? రత్నరుచిదీపితమృణాళనాళబాహా. ఈనిరాశి నేఁటాళఁ జాల. నీతరంగావళీవళివిలాసరుచిపాళిని ముంచి సికతాతలనితంబబింబములఁ జేర్చి మనోజరాజ్యరమకుఁ బట్టంబుగట్టుము హల్లకసుమగంధీ. వెయ్యేల. నా కిల్లాలువై రతిసుఖమిచ్చి ఖుల్లకుఁడగు మారునిఖుల్లకబుద్ధి మాన్పుము. నీచరణము లంటి వేఁడెద.

అనుబంధము 22.

నవమాలిక,—

మ. పొగరా పోసరమా వయోమదము పో పూఁబోఁడు లిచ్ఛాగతిన్
నగరోద్యాన విహారలీ నలయియుండ న్వారువేషంబునన్
జిగురుంబోఁడులఁ జేర నీకు నగునా? ఛీ ఛీ దురాత్మాఖలా
మగవాఁడౌదువె నీవు మానినుల నిమ్మాడ్కిన్ విడంబింపఁగన్!

ఓరీ కుహకమానవా. కుసుమకోమలాంగులతో నిట్టి కుత్సితములు సేయువాఁడవు నీవొక మగవాఁడవా? పడఁతుల వడ నిట్టి వెడఁగులుచేయకు. బుద్ధిగలిగి బ్రదుకుము పొమ్ము!

మదనుఁడు.—కలికీ నేఁ బోవుదు నెచటికి. కులుకుజిలుకుచు నీవు చిలుకపలుకులు పలుకుచుండ నిన్నెడబాసినే బోయి యేమిసేయుదు. ఏమి సేయఁగలను మానసంబు నీసరసవదలి యీశరీరముతోనే నెందుజనిన నేమి; ఎందున్ననేమి? ఇందీవరాక్షీ. ఇంపొందునీపొందునందినఁగదా కందర్పునిదర్పము డిందుపడఁజేసి నే నానందంబుఁజెందెద. ఓలపలీదళకపోలామాయోపాయంబులు మానినులయెడ తగవగునా యని ప్రశ్నించితివి

సీ. తగవగునేనీవు మగవాఁడవేయని
యగునె యోమగున నన్నడుగ నిటుల!
మగువలతగు లయోమగవాతె గులగు
చిగురుఁబోఁడిరో దీనిఁ జెప్పనేమి?
నగరాట్పయోధరీ నగవైరినారికై
వగలూటికోడిరె మగువనందె॥
అతినియతనిఁబూనియతియు యిక్రీడి తా
సతినిసాధించెసమ్మతినిఁ బడసి॥

గీ॥ కానవేబాల కష్టావమానములను
యౌవనాఢ్యులు గణియింపర వనిలోన
కష్టసాధ్యపుఁబనులచేఁ గలుగు సుఖము
గాన మోసఁపువేసానఁ గానఁబడితి॥

ఉడురాజవదనా! నిన్నుఁ బడయ నేఁ బడినపాట్లైననుఁ గని నీపై నాకుఁగలయనురాగపరిమాణంబెంతయనునదియూహింపుము. రాజ్యపదాన్వయజాతలు. అమాత్యసుతులను బెండ్లియాడఁగూడదని విధియున్నదియా? లేదుకదా? రాజ్యపదంబు దైవయత్నఫలంబుగాని పురుషప్రయత్నసంజనితఫలంబు గాదుగదా! దానిని మనము పాటింపఁదగినదికాదు. ఇఁకఁగులశీల వైభవముల నేను హీనుఁడనుగాను. కావున గాంధర్వంబున నను వివాహమాడి యిపుడె రతికేళినిఁ గూడుము. నిన్నెడఁబాసి నేనుండఁజాల.

నవమాలిక.—ఓరీ. నీ చాపము. నాదారి కడ్డుపడకుము. విమ్ము. నేఁబోయెద.

మదనుఁడు.— ఇంత యొనరించినది నిన్ను వదలుటకేనా! సారసనయనా ఈదినము నీరతిసుఖానందవార్థినిఁ దేలవలెనొకటి. విషాదవిచారావమానాంబుధిని మునుఁగ వలెనొకటి. ఇదియ నా సంకల్పము.

మ. తరుణీ భావభవాశుగంబులకు నే దాళన్ రతిన్ గూడవే॥
నిరతానందము యుండనై వెలసెదన్ నీరేజపత్రేక్షణా॥

నవమాలిక— దురితాత్మా సరికాని దీ నడత. ఘోదోషంబు వాటిల్లుఁబో
పరితాపంబగు నీకు దీని వలనన్ బాటింపరా కానరా।

(అనుచుఁ నవమాలికపైఁబడఁ బోవును. నవమాలిక అటులిటుఁ బరుగుచు యీలవైచును. భటులు వచ్చి మదనునిఁ బట్టికొని తీసికొని పోవుదురు)

(కళావతిప్రవేశము.)

కళావతి —సఖి! యేమి యీదడబడలు. భటులేల వచ్చిరి. నీవేల యీలవేసితివి?

నవమాలిక.— సఖీ! నీవెచటికిఁబోయియుంటివి? ఇంతతడ వేమిచేసితివి?

కళావతి.—చెలీ! పుష్పాపచయంబున కాదిక్కునకుంబోయి యచటనొక లతాగృహంబునఁ గూర్చునియుండఁ గంటికి నిదురవచ్చినట్లాయెను ఇంచుక విశ్రమింతమని పరుండఁ దెలివిలేనినిదురవచ్చెను. నీయీల విని లేచివచ్చునంతలో భటులు మరలుచుండిరి. సఖీ నీవార్తయేమి? భటులేలవచ్చిరి?

నవమాలిక.—కనకలతా! ఈకాలమున నెవరిని నమ్మఁదగరాదుగదా. మనకుఁ జెలికత్తెగనుండిన మదనిక వాస్తవముగ స్త్రీకాదు.

కనకలత.—(అబ్బురము నటించుచు) ఏమీ—ఏమీ. అది స్త్రీకాదా. మఱియెవరు. రాక్షసియా—పిశాచమా. భూతమా.

నవమాలిక.—చెలీ! మంత్రి కొమారుఁడు మదనుఁడు మదనికవేషంబుఁదాల్చి నీవు లేని కాలమున నన్ను మదనకేళికిరమ్మని పిలిచెను. వలదనినను వదలఁడాయెను బలవంతమునభంగఁ బెట్టయత్నించెను. యత్నముమీరి యీలవేసితిని. భటులువచ్చి బట్టుకొనిపోయిరి.

కనకలత—. ఔరా! పురుషసాహసము. ఔరా మదనమహిమ. ఔరా యౌవనగర్వము. సఖీ! ఆమదనికమోముఁ జూచినప్పటినుండి నా కపుడపుడించుక సందియము గలుగుచుండెను. దానిలక్షణంబులు నైతము పురుషలక్షణములుగ

నుండెను నాడే నీకు నది తెలుపవలెననియుంటిని. మరలనాకేల యీ యధికప్రసంగమని మిన్నకయుంటిని. ఎంత మోసమిది? మనరాజుగారికిది నే నే తెలిపెద వానిని దండింపఁజేసెద. ఇంతటిదురాగతమా? రమ్ము పోవుదము. ఊరకుండుము వానిఁ గ్రొవ్వాఱును.

నవమాలిక.— చెలీ! ఇది సిగ్గులచేటుగనున్నది. ఏమిసేయవలెను. పోదమురమ్ము.

(నిష్క్రమము.)

ద్వితీయరంగము.

క్రోధవర్మగృహబహిర్ద్వారము.

కళావతి—క్రోధవర్మ.

కళావతి.—(స్వగతము)

అనుబంధము 23.

సీ॥ కోమలాకృతినలకూబరనలసౌమ్య
మారజయంతులఁ గేరువాఁడు!
నూనూఁగుమీసాల చేనూఁగుప్రాయమ్ము
మేనాఁగిమెరుఁగెక్కుచుండియుండువాఁడు!
వాలంపుసీటుకవాటంపుసాటిని
చాటించునురమునఁబ్రబలువాఁడు!
ఆజానుబాహువులాజానుగాహెచ్చి
భూజానుశాఖలఁబోలువాఁడు!

గీ॥ పడిగిటనుబట్టనడఁగెడు నడుమువాఁడు
మీనకేతనసంహితానూనవిధులఁ
దెలసి తెఱవలసుఖములఁ దేల్చువాఁడు
కారఁబడియుండఁగన్నులఁ గాంచుటెటుల!

ఆతరుణీనేత్రచకోరశీతకరుఁడు నావలపుల ఱేఁడు నామానసాంబుజమిత్రుఁడు కారంబడి కష్టములను భరించుచుండఁ గనులారఁ జూచి సైఁచఁగలనా? నేనేమి సేయుదు? లోకములో స్త్రీలు తమ్ము గాపాడుపతులకుఁ గలుగు కష్టముఁ లెట్టులైన భరింతురుగాని ప్రేమమీఱ మనసారఁ గామించి రతిసుఖములరుచులమించి దయనించెడియుపభర్తల కెట్టిసంకటము గలిగినను జూచి మనసు బిగబట్టియుండఁగలరా? అయ్యో! అనవమాలిక జోలికిఁబోవలదని నావలపుల ఱేనికి నేనెన్ని హితములు బోధించినను వినఁడాయెను. విటవృత్తి కుటిలవృత్తికదా? కుటిలవృత్తి సర్వకాలంబులందును గోరినఫలంబులిచ్చునా? లోకములోఁ గుటిలాలకలందరుఁ గుటిలవృత్తిఁ బూని యిట్టి కూటికి లోఁబడుదురా? వానిఁదలఁచి మనంబు గలఁచినఁ బ్రయోజనంబేమి? ఆమగనిసి కుట్రోపాయమున లోసంచుగ నేను లోఁబడినానని యానవమాలికకు నాపై సందియము గలిగినది. కావున నే యానడుమ నన్నంతగ సరకు సేయదు నామగనికి వార్తకర్ణాకర్ణికముగ నెటు దెలియునోయని భయమయ్యెడు వాని నిపుడాలోచించినఁ బ్రయోజనంబేమి? మదనుఁడు సుఖముగ మనినచో నాకే భయము లేదు.

ఆ. వె! మగఁడు విడువనిమ్ము మగువలునునుఁ గాంచి
తెగడనిమ్ము కాళిఁదెంపనిమ్ము
శీలమైనకులము కీలికీలలఁ బడి
కాలనిమ్ము విటునిఁ గలసియుందు!

కానిమ్ము! వానినిఁ గారనుండి యేవిధంబుననైన వెలికిఁజేయవలెను. అప్పనికై రాజుగారిని వేఁడికొందునని నాప్రియునితండ్రి క్రోధవర్మ పోయినాఁడుగదా? తాను వచ్చువరకు నన్నిచటనే యుండుమనిపలికెను. క్రోధవర్మనిటుల రాజు వినునా? శిలాదిత్య సార్వభౌముని హృదయము కఠినశిలయని జనులాడరా? క్రోధవర్మ వచ్చినట్టాయెను

(క్రోధవర్మ ప్రవేశము.)

(క్రోధవర్మ.—వచ్చినిట్టూర్పు విడుచుచుఁ గూర్చుండును)

ఉ. అక్కటనెన్ని కష్టముల నందితి సూనునిఁ గానకేనయో!
మిక్కుటమాతపంబు మితిమీరనొనర్చితిఁ బుత్రుఁ గాంచితిన్!
మక్కువమీఱఁ బెంచితిని మంత్రవిధానములెల్ల నేర్పితిన్!
ప్రక్కకుమారుఁ డాచెఱను బొంపఱఁ జూచితి నేమిసేయుదున్!

ఆహా! వృద్ధదశలో నాకెంత దుర్దశ తటస్థించెను? బహుకాల మమాత్యపదవినిఁ బ్రావీణ్యతఁజెందిన పెద్దయనియైనను నన్నుగణింపక శిలాదిత్యసార్వభౌముఁడు నన్నెంతచులకనఁజూచెను? నే వానిని యాచించినదేమి? నాసూనుని ప్రాణదానముగదా? రాజ్యమునుండి వెడలించి నను వెడలింపుము. ప్రాణముఁగాపాడుమని నేనెంతఁవేడినను నన్నధిక్కరించి "నీదుర్మార్గసూనుఁడు చెఱలోనే ప్రాణంబువిడవఁదగినవాఁడని" పలికెనుగదా. ఏమిసేయుదు? ఇ[illegible]ములకుఁ బ్రతి నే నేమి యొనర్చుదు. ఈశిలాదిత్యుని పొగరుబోసరములు నే నెటులడఁగింతు? . నిజము. వీనిగుట్టు నే నూహించినాను. వీనిపరాక్రమము మేపస్తువునందున్నదనునది నేఁదలిసినాను వీనిజయమునకు మూలకారణంబు నేనెఱుంగుదును. వీనినెల్లను నిష్ఫలంబు చేయఁగల సామర్థ్యంబు నాబుద్ధికిఁగలదు. అయినను శత్రురాజులెవరును వీనిపేరనిన భీతిఁజెంది తలవంతురు. వీఁడు దైవసన్నిభుఁడని యూహిందూస్థానమలంకరించు క్షత్రియరాజులందఱు వీనిఁబూజించుచుందురు. వీని నొసటవ్రాఁతకు గీఁతగీయుటకు వేదబాహ్యులైనపర రాజులు గావలయును. అట్టివారు సింధునదియుత్తరభాగంబుననున్నవారు. వారు యుద్ధమునకు బూనిరేని నాబుద్ధిచమత్కృతిఁజూపి యీభూపతిని భూపతనంబు గావించెద....ఏమి. ఏటియాలోచనలివి? కలలోవార్తలు ...నాసుతునకు సంభవించు ఘోరకష్టమరణంబునకుఁ జింతింపకయే మోయాలోచించు వాఁడను.

అనుబంధము 24.

కళావతి. —(ఎదుటనిలచి) క్రోధవర్మగారూ. మీరు రాజువద్దకుఁబోయినపని యేమాయెను?

క్రోధవర్మ —కళావతీ! నిష్ఫలమాయెను. అవమానమాయెను. ప్రాణముపోయెను ఏమిసేయుదు? పంచప్రాణంబుగఁజూచి సుతునిఁ కాపాడితి. ఇపుడు గాఁగఁ జేరి కష్టపడునది చూచితి. ప్రాణంబులు పోకనిలిచినవి. అయ్యో మదనా?

కళావతి. మంత్రివరా! ఇట్టియిక్కట్టు సమయంబున నీవు ధైర్యంబు వీడిన మదనుని గతియేమి?

క్రోధవర్మ. కళావతీ! నే నెంతయాలోచించినను నాకదిదోఁపకయున్నది. తోఁచిన మార్గములెల్ల కంటకకలితంబులైనవి.

కళావతి. —అమాత్యవరా! నేనుస్త్రీని. నాస్త్రీసాహసంబించుకచూపి నీసుతునిఁ జెఱనుండి తప్పించితి నని వానిని నీవెటులయినరక్షింపఁగలవా?

క్రోధవర్మ. కళావతీ, అంతటి పుణ్యమా.

కళావతి.—ఎటురక్షించెదవు?

క్రోధవర్మ.—వలయునంతధన మిచ్చి సింధుదేశంబునకుఁ బంపి యచట హూణులతో నైన పార్థివులతో నైనఁ గలసి యుండులా గొనరించెద.

కళావతి.—క్రోధవర్మా. అటులైన రెండుమూఁడుదినములలో నీకొకమారు నిచటికి నర్ధరాత్రిసమయంబునఁ బిలిచికొని వచ్చుటకుఁ బ్రయత్నింతును. గుఱ్ఱములు రెండు సిద్ధపఱచి యుంచుము.

క్రోధవర్మ.—కళావతీ. నీబుద్ధికుశలత నాకంటె హెచ్చని తోఁచును. మంచిది. నీకోరిక రీతి సిద్ధముగ నుండెద. నేఁ బోయివచ్చెద. (పోవును)

కళావతి.—(స్వ.గ.)

సీ॥ శంపారుచుల మించి సొంపారు కాయము
మంపుఁ బుట్టింప దేమనుజతతికి॥
జంపారునడుమును గెంపారునధరము
ముంప దేనరుల సముద్రమునను॥
పెంపారుచన్గవ మంపారుకన్గవ
తెంపఁ జూడవె యెంత నెలివి నైన॥
జంపారుకనుబొమ వింపారుసూగారు
చంపవే ధీరుల తెంపు మిగుల॥

గీ॥ కానఁ గరియానలను గానఁగా జగాన॥
కలఁతఁ జెందుచుఁ దబసులు కానకేగి
తలఁతు రధ్యాత్మతత్త్వంబు తప్పులగుచు॥
బలయ మీయిల నబలలబలముఁ దలఁప॥

కావున స్త్రీసాహసంబు చూపెద. కారాధికారిప్రాయమున మీరి నారతిఁ గోరికన్న ప్రయత్నంబులు చేసి వేసారి యెల్లకాలము ననుఁ గలయ నువ్విళులూరుచుండును. వృద్ధుఁడు వివాహ మాడిననారిని లోకసుందరిని బ్రాయంపు మిటారినిఁ గోరని పురుషుఁ డెవఁడు ? ఈమదనుని మనకదన సౌఖ్యంబు వదిలమని నే మదినినమ్మి కారాధికారినిఁ దిరస్కరించితి. మరల న్యాయధికారిని మరులయూరులఁ దవిలించి

నాపదదాసునిఁ గఁ జేసికొని మదనుని యాపదఁ దొలఁగించి వానిఁ గూడి నేను నీరాజ్యంబు వదలెద. హృదయము పదిలముగ నున్న మదిరాక్షిని నన్నాదరించువా రెవరు? నాముదసలిమగఁడు నన్నేమిసేయును? ఎప్పుడు నేఁ బోయినను జప్పుడు సేయక కన్నులఁ గప్పుకొనియున్నించును. నాపై నెవ రేమిచెప్పినను వినఁడు. నాసాహసముఁ జూపెద. (నిష్క్రమించుచున్నది.)

తృతీయరంగము.

అనంగవర్మ గృహము.

అనంగవర్మ—కళావతి.

అనంగవర్మ.—

అనుబంధము 25.

కళావతి.—

అనుబంధము 26.

(పాడుచు లోపలినుండి యనంగవర్మను బిలుచుకొని వచ్చును.)

మోహనాంగా! ఇన్నిదినంబులు నిన్ను గాంచించితి నని నీకు నాపైనఁ గోపము వచ్చి యుండును గదా? నిజము పరులసొమ్మున కాశించి యదిఫలింపనిచో గోపము కాదా? సుందరాంగా! పురుషులు స్వతంత్రులు. భర్త్రధీనలయిన భామలకు స్వాతంత్ర్యము గలుగునా? ఏమా నామగఁడు ముసలివాఁడుగావున శీరమానినదని పలికి మూడుదినములు పుట్టింటిలోనుంటకు సమ్మతిఁ బడసి వచ్చితిని? ఈమూడుదినములు నే నీ యాధీనము. నన్ను రహస్యముగ నుంచుపని నీయది. నాగుట్టు బయల్పడె నేని నే నన్నిటఁ జెడుదు.

అనంగవర్మ — మోహనాంగీ. నీకలయికకు నిన్నిదినంబులు కష్టపడి నీతో సుఖంబు లందుదినంబున నిను రక్షింపఁ బ్రయత్నింపనా? నాతీ! పురుషు లాతురతచే వలచినవనితలు వైరమె వశలుగారై రేయని వేసరిల్లెదరు. కాంతలకుఁ గల కష్టంబు పురుషుల కేమి తెలుసును? నాతీ! ఎండ యపుడే యెంతముదిరెను? గాలిలేదు. దాహ మగును.

కళావతి. —సుందరాంగా. నీతోఁ గూడ నిచ్ఛయించి మధురమగు పానీయంబు తెచ్చినాను. త్రావెదవా?

అనంగవర్మ.—సుందరి జలమధురిమ నీకావితావి మోవిచవికంటెను చవిగ నుండు నా? ఎన్నటికి నుండదు.

కళావతి.— మోహనాంగా. నీకు నాపైఁగల యనురాగాతిరేకంబున నన్ను నుతించుచు మాటలాడెదవు. అంతియగాని హెచ్చేమి నావద్ద నున్నది. సుందరా. ప్రొద్దు పోనేల? పానీయమ్ము సేవింపుము.

అనుబంధము 27.

(అనుచు మైకమునీరిచ్చును.)

(అనంగవర్మ దాని నందికొని త్రావును) క్రొన్ననవిలుకాడా! జలమెంత మధురముగ నున్నదియో చూచితివా?

అనంగవర్మ.—నీరజాక్షీ నిజము నిజము. రుచి తలకెక్కినది.

కళావతి.—వలపుల ఱేడా. తలయొకటియేల? ఇంతలో దేహమెల్ల వ్యాపించును.

అనంగవర్మ.—చెలీ, యథార్థ మాడితివి. దేహమంతయు వ్యాపించు చున్నయది. (అనంగవర్మ పర్యంకము జేరును.) కళావతీ! తాంబూలము మఱచితివా!

కళావతి.— మోహనాంగా! ఇదిగోయిచ్చితి.

అనుబంధము 28.

(అనుచు వక్కలిచ్చును. నములు చుండగనె అనంగవర్మ హా యని యఱచి మంచముపైబడును.)

మోహనాంగా. ప్రాణేశా. సుందరా! (యని యఱచుచు) సుందరుఁ డింతలో యమమందిరము జేరును. స్మారకము దప్పినది. మొదట నాపని నేఁ జూచికొని మఱల వచ్చెద.

(అనుచు లోపలఁబోయి అనంగవర్మ రాజకీయ వస్త్రముల ధరించి చేతి తాళములు చేత నిడికొని యొగపాగాచేతిలో బట్టికొనివచ్చి)

నాయదృష్ట వశమున వీఁడు వేకువలో పెద్దనిదురఁ బోయిన బాగుగ నుండును. నారహస్యము బయల్వడదు. కాదేని కళావతి యింతచేసె నని పట్టణ మంతటఁ జాటించును. చావు లేక పోయినను వీనికి వేకువవఱకు స్మారకము దప్పినచో నాపని నేసాధింతును. స్మారకము వచ్చిన యెడల నన్నీరాత్రియే కనిపెట్టును. కావున నన్నివిధముల భద్రపడి జాగరూకత వహించి పనిచేయవలెను. వీనియరువది మూరలపాగాలో నే వీనిని

కుంచమునకు బంధించెద. (అనుచు పాగాతో బిగువుగ కుంచమునకు బంధించి) పోగు రుపోతా. మదనుని వదలి నినుఁ గలఁతునని మదిఁదలఁచితివా? ఏన్నటికి నటు నేయను. నేఁబోయెద. నీ విటఁబడి యుండుము.

అనుబంధము 29.

(నిష్క్రమణము.)

తురీయరంగము.

కారాగృహము.

మదనుఁడు. చెఱఁగాచువారు. అజిత్వర్మ పరాజిత్వర్మ.

మద—మ అగునే కారనుఁజిక్కి! నేనిటు నేపాటుంగ! దైవంబహో!
మగువర్ణ్రమోల ననిల్పి పంచవిశిఖోన్మాదంబుఁ గల్పించి శీ
లగుణాధిక్కృతమించు వశమిటు గాల్పఁగ జూచెనే? యేచెనే?
తగునే?ధీరుఁడువంతమ్రునుకుక్క చునుస్వాతంత్ర్యంబుబోనాడఁగన్!

అయ్యో. నానుండెకులము కూలెను. శీలము కాలెను. ఇల్లువాసి పొల్లుపోయెను. ఎల్లసుఖములు కల్లలాయెను. నిలుకల్లదుఃఖంగ్ని సహింపసాగెను కలుములెల్ల కాదు గలసెను. తలగంపదింపని వలసుపాటు చేకూడెను. ఆకటా. నాకై నేనింతదుఃఖపడను. నాముసలి తలిదండ్రులు తమయేక పుత్రుఁడీ కారఁజిక్కికష్టపడుచున్న వాఁడే యని దుఃఖించు చుందురుగదా? అయ్యో. నిర్భాగ్యుఁడు నేఁబుట్టి యెంపటిసుఖములు గాల్పఁ గుంపట్లు పెట్టితిని? ఎంపటికి సుఃకంటకుఁడనైతిని? అయ్యో ఈలోకజనానికి యౌవనము మానమర్యాదవనకు కారముగదా? ధనాగారకవాటపాటన కుంచికగదా జవ్వనము. కులశీలధరాధర వజ్రధారగదా యౌవనము. ప్రాకృతసత్కర్మ ఫలజలధి బాడబప్రాయముగదం ప్రాయము. ఇట్టిప్రాయము జుద్బుదప్రాయముని తలఁపక యింద్రియా ధీనచిత్తుఁడనై ప్రాణాపాయముని యైననెన్నక కుహానా పాయమ్ములు పన్నితి. దాని ఫలంబనుభవించితి.

అజితవర్మ — అయ్యో. పాపము మంత్రికొమారుఁడు మదనుఁడు నిదురరాక సంకటపడియెడు చూచితివేసఖా?

పరాజితవర్మ.—చూచితి. ఆడుదాని మహిమయిది. కిందుమీఁదులు తెలియక తలలోఁ కలెరుంగక మిన్నుమన్నుఁ గానక పుణ్యపాపంబులుఁ దలపక యాఁడువారిగో డుగుడుచు వారందరిగతి యిదేను.

అజితవర్మ —అఁడుదానిని వీఁడేమి చేసెనయా? దు:ఖపెట్టెనా? సుఖమనుభవింపను రమ్మనెను. ఆ రిమ్మలాడిది యేమిపోవుచుండెను ఉభయులకు సుఖము కలుగుచుండెను.

పరాజితవర్మ. ఓరీ. బాగాపలికితివి? అందరు నీనీతి నేర్చికొనినఁ బ్రపంచము నిలుచుట కష్టమగును. నీహితమే నీతియాతమైనచో పెండ్లియేల? పేరంటమేల.

(అనంగవర్మ వేషమునఁ గళావతి ప్రవేశించును)

అనంగవర్మ.- ఏవరురావారు?

అజితవర్మ.—దేవరా! నేను పరాజితవర్మ యున్నవారము. వెనుకటివారిపుడే మూకప్పగించి పోయిరి.

అనంగవర్మ — ఓరీ. నా కీరాత్రినిదుర రాకయున్నది. గాలిలేక తలనొప్పి లేచినది. నేనిచట మీకావలికాలము జాముపఱకు నుండుదును. నిదురఁజెడి పాపము మీరేల లేచి యుండవలెను. మీయిండ్లకుఁ బోయి సుఖముగ పరుండుడి.

పరాజితవర్మ.—ప్రభూ! మీకేల యీకష్టము?

అనంగవర్మ.—ఓరీ. నాకేమి కష్టములేదు. పొండి.

(కావలిఁగాచువారు వెళ్లుదురు)

అనంగవర్మ. -(చెఱవాకిలితెరచి మదనుని సరసంబోయి చెవిలో యేమోచెప్పి కౌఁగలించుకొని వెలికివచ్చిచెఱవాకిలిమూసి మాటలాడక వెళ్లిపోవును.)

(నిష్క్రమణము.)

పంచమరంగము

మదనుఁడు.—కళావతి—క్రోధవర్మ.

క్రోధవర్మ.—(మదనుని కౌఁగలించుకొని)

సీ॥ ముద్దులతనయ నీమోముఁ జూచెడిభాగ్య
మబ్బెనేటికి మన ముబ్బెనయ్యొ
పసిబాలుఁడో నీదుకుసుమకోమలగాత్ర
మా చెఱనిడుకష్టమందెనేర॥
బాల్యాదిగా నీకు బాయసాన్నములిచ్చి
పెంచినదేహంబు పేదవడెనె॥
చదువుసంధ్యలు నేర్పి సచివాగ్రపదవికి
నర్హునిఁ జేసితి వ్యర్థమయ్యె॥

గీ. ధాతనొసటను వ్రాసె నీరీతి నకట
జననభూమికి దూరమ్మై చనెదె తండ్రి!
మనఁగనోపను నేనిఁక మమత తనయ॥
నీవులేమిని ప్రాణంబు నిలుపలేను॥

ఆహా! తనయా! నీకిన్ని కష్టంబులు సంభవించెనే! నిన్నెడఁ బాసినే నెటు మనఁగనోపుదు.

కళావతి.—అమాత్యవరా: మాకిపు డొకగడియ యిచట నొకయుగమై కంఠము మీఁదికత్తిగనున్నది. కర్తవ్యం బెద్దియో దానినిఁ దెలుపుము. నీకరుణ నీదుఃఖమునీజాలి నీకొమారునిఁ గాపాడదు.

మదనుఁడు.—తండ్రీ! ననుబోలు నిర్భాగ్యుఁడు నాయంతటి దురాత్ముఁడు నీగర్భమునఁ బుట్టరాదయి యుండెను. పుట్టి నీసుఖ కంటకుఁడైతిని. నీపేరు నీఱుగావించితిని. నీకులము గాల్చితిని. నిన్నవమాన వహ్నిలోఁ గొడపితిని. నీయాయువు తగ్గించితిని. దుఃఖమునకు దారిఁజూపితిని. ఇట్టిదుర్మార్గుఁడగు సుతుఁడు నేనుండనేల? తండ్రీ నన్ను ఖండించు కతంబున దండింపుము. నాయనా: ఈ శిలాదిత్యుఁడు నిన్ను వృద్ధునియైనను సరకుసేయక ముఖ్యమంత్రియని యాలోచింపక నీమాట గణింపక నీవేఁడికోలు వినకనిండు సభలో నవమానించెనని వింటిని. అంతటినుండి నామానసము పెనుమంట లోఁద్రోసి కాల్చినట్టయినది. ఏటులయిన నీశిలాదిత్యుని రూపుమాపవలెను. ఇదియ నాకోరిక. ఇదియెటు ఫలించునో తెలియకున్నది.

క్రోధవర్మ.—తనయా. దానికి మార్గమున్నది. పార్థివకులసంజాతులు సింధు నదికి నుత్తరంబున నున్నవారు. వారిం జేరి యీపురి విభవము నూరారఁగఁ బలికి యేలీరునసైన వారి నీరాజ్యముపై దండెత్తులాగొనర్పుము ఆటు నీవొనర్చునది ముందుగ రహస్యముగ నాకుఁ దెలుపుము. అవ్వార్తనే వినినతోడన సర్వప్రయత్నము లొనర్చి శిలాదిత్యుని బలమునకు మూలకారణమైన శక్తిని వానినుండి యెడఁ బాపఁ బ్రయత్నింపవలెను.

మదనుఁడు.—తండ్రీ! శిలాదిత్యుని బలమునకు మూలకారణము లెవ్వి?

క్రోధవర్మ.—తనయా: నాశరీరము శాశ్వతము కాదు. కావుననే నెఱిఁగిన వార్త నీకుఁ దెలిపెద. వీఁడు యుద్ధమునకుఁ బోవునపుడెల్ల మనపురిస ప్రాశ్వ సరోవరంబు పూజింప నందునుండి యొక సప్తాశ్వమును గుఱ్ఱము వచ్చును. అదియునుఁగాక వీనివద్ద యొక మహనీయ తేజోమయదివ్య సాల గ్రామమున్నది. దానిని వీఁడు సరసనుంచికొని ఆదేవతాహయము నెక్కి యుద్ధమొనర్చు నపుడు రెండవ ఫల్గును నిరీతి నజయ్యుఁడైయుండును. కావున రిపులు నీనికి వెఱతురు ఆదివ్య వస్తువులు రెండును వీనినుండి బాపితి మేని వీఁడు తనభుజపరాక్రమంబున నాజినినారి తేరినసై రులఁ బరిమార్పఁ జాలఁడు. వీని రహస్యమిది. నేను గుర్తించినాడను.

కళావతి—క్రోధవర్మా. ఈవేషంబున మదనునితో నేనునుఁబోయి యచట జను లను రణమునకుఁ బేరేచి యవ్వార్తమున్మున్నగ నీకుఁ దెచ్చెద. పిదప నీయొనరించు కార్యములందెల్ల పురుషవేషంబుననో నాసహజ వేషంబు ననో నీకు సహాయ్యత నొనరించు చుండెద. ఇచ్చట జరుగువార్తలు చక్కఁగ గమనించి రాజునమ్మిక నీపైహెచ్చులాగు నటించు చుండుము. ఏవీగుఱ్ఱములు? తెల్లవారునంతలో మేమీ మేరమిఱియుండవలెను. కాదేని యపాయము గలుగును.

క్రోధవర్మ.—గుఱ్ఱములు సిద్ధముగనున్నవి. కావలయునన్ని నగలు జీనులలోనుంచి నాను. (మదనునిఁజూచి) తనయా (కన్నీరుగార్చుచు) పోయివచ్చెదవా?

మదనుఁడు.—(కన్నీరు గార్చుచు) నాయనా. పోయివచ్చెద. (వందనమిడును.)

కళావతి.—మదనా. ఆలస్యమునకు సమయము కాదురమ్ము.

(నిష్క్రమణము.)

తురీయాంకము.

ప్రథమరంగము.

పార్థివభూపతి యాస్థానము

మదనుఁడు - కళావంతుఁడు - పార్థివభూప - సుమతి.

అనుబంధము 30.

పార్థివుఁడు.—విదేశ జనులారా. మీచరిత్ర వివరముగ వినిపించినఁగాని మిము నే నమ్మను.

మదనుఁడు.—(పార్థివునింజూచి) మహాప్రభూ. అట్టులైన వినిపించెద.

చ. బలభిపురిన్ వసింతుము నృపాలక నిక్కము బాహుజన్ములై ।
వెలయుచునున్న వారము వివేకధనుండగు మంత్రిపుత్రుఁడన్ ।
చెలిమిని రాత్రియున్ బగలు చెంగటనుండి సమస్తసౌఖ్యముల్ ।
తలఁచినరీతి నాకునిడు దగయు నీతఁడు ప్రీతినెల్లెడన్ ॥

నృపాలకా! దైవవిచేష్టితంబున నట్టిబలభిపురివీడి యీమిత్రునిఁ గూడి నినుఁ జూడవచ్చితిని. మాకార్యంబు ఫలింపఁ జేయు పని నీయది.

పార్థివుఁడు.—క్షత్రియకులజులారా. మీనామంబు లేమి. మీ రాపురి వదలుటకుఁ గారణంబేమి?

మదనుఁడు.—మహాప్రభూ! నానామము మదనుఁడు నానెచ్చెలి నామంబు కళావంతుఁడు. ఇఁకమే మాపురివదలుటకుఁ గారణంబు దుఃఖకంబు. అవమానకరంబు.

పార్థివుఁడు.—మదనా. అదియేమి?

కళావంతుఁడు.—మహాప్రభూ. అవ్వార్తఁ దెలుప నవమానంబని మదనుఁడు దుఃఖించెడు. నానెచ్చెలి దుఃఖకారణంబు బలభిపురి రాజసోదరి నవమాలిక. ఆమోహనాంగి త్రిజగన్మోహిని. దానిని మోహించి రాజుచే నవమానింపఁబడి దేశమువిడిచి వచ్చినాడు

పార్థివుఁడు.—మదనా. ఆనవమాలిక యెంతటి రూపరియా

మదనుఁడు!—మహాప్రభూ. దానిసౌందర్యము వర్ణింప నాతరమా?

ఉ. కప్పగుకొప్పు విప్పుగనఁ గార్మొగులంచని చెప్ప నొప్పు నా।
కప్పురగంధి మేనురుచి క్రొమ్మెఱుఁగంచనఁ దప్పుగాదు ; మే।
లొప్పులకుప్ప యప్పడఁతి యొప్పిద మారుచిరాంగకంబులన్।
జెప్పఁగ శక్యమే క్షితిప ; చెల్వచొకాటఁపుఁ జెల్వమెంతయో॥

భూపాలా! ఆనాలుగంటి వాఁడి వాలారుచూపుతూపుల కోపియే పురుషుఁ డీపృథ్వినుండ నోపును? ఆనీలసంకులవక్రాలక నవమాలిక యిందుబింబాలికఫలకంబుచూచిన యువజనాళికి సౌభాగ్యఫలంబు సిద్ధించును గదా? ఆవిమలలోలాపాంగ యనురాగాపాంగశృంగారరుచులధాళంధళ్యము యౌవనధీరుల మానసము చంచలింపఁజేయు పంచశరుని కృపాణధారలయాలవాలముగదా? ఆబాలేందుఫాల మృదుకపోలద్యుతి [illegible] ఆమృతోపమానవాక్యజాలంబులు వినినం జాలు. మానవులకు సౌభాగ్యంబులు వేయేల? భూమిపాలా. హెచ్చులు నాపలుకంజాల. ఆమోహినిని త్రిజగన్మోహినిని నే మోహించినకతంబున భూనేత నన్నుఁగారనుంచెను. ఈచెలికానిసాహసమున నేముక్తుఁడనై నీ సన్నిధానంబుఁ జేరితి.

పార్థివుఁడు —మదనా! బలభిత్పుర విభవమని జనులెల్లరు లోకోక్తిగ వాడుచుందురు. నా వేగులవారు నదేరితి వర్ణించిరి. ఆపురవైభ మంతటిదియా.

మదనుఁడు.—మహాప్రభూ! ఆపురభేదనమహోజ్వలవిభవం బిట్టిదని వర్ణింప నాకలవియా?

సీ. కుంభీరదివ్యదకూపారమునుబోలు
ఖేయము శాత్రవాపాయకరము।
చంద్రోపలోపేత చారుతరంబగు
ప్రాకార మరివార భీకరమ్ము।
హరినీలఘటిత మం[illegible]రవాస వారిమధ్య
లరిరాజ హంసల నణతురౌర।
రామణీయకమహారామశృంగారమా
రామాజనాద్యభి రామమౌర॥

గీ. ఆ బలారాతి పురమున నధికవిభవ
యుక్తమయి రాజవరులకు యోగ్యమగుచు ॥
బలభిపుర మీ ధరిత్రినిఁ బ్రాభవిల్లు
దానిసౌందర్య మెన్నఁగాఁ దరమె నాకు ?

మహాప్రభూ! ఆపురిసౌందర్యం బింతయని నే వర్ణింపఁ జాల. తమరు వీక్షించిన గాని దానివిభవము వివరింప వశము గాదు.

పార్థివుఁడు.—మదనా! మీరాజుగారిసేన యెంతయున్నది. అది యుద్ధమున నారితేరినట్టిదియా.

మదనుఁడు.—మహాప్రభూ! మా రాజు తనభుజబలమును దైవసాహాయ్యమును నమ్మి సేన నంతగఁ బాటింపఁడు. సేన యత్యల్పముగ నున్నది.

పార్థివుఁడు.—మదనా! మీరాజునకు దైవసాహాయ్య మున్నదని పలికితివే. ఏదైవ మెటుల వానికి సాహాయ్యపడు చుండును.

కళావంతుఁడు.—మహాప్రభూ. అదిరహస్యము. ఈమదనునిమాటలు నమ్మి మీరాదేశముపై దండెత్తితిరేని మదనునితండ్రిక్రోధవర్మ యారాజునుండి దైవసాహాయ్యం బెడబాప సమకట్టినాడు ఇదినిజము. ముమ్మాటికిని నిజము. నమ్ముము.

పార్థివుఁడు—సుమతీ! వీరిమాటలు వింటివిగదా! ఈవిషయంబున నీతాత్పర్యం బేమి? వీరిని నమ్మి మన మాదేశంబుపై దండెత్తనగునా?

సుమతి.—ప్రభూ! నూతనసహవాసంబు యాతనామూలంబు. బాంధవ్యసంబంధబంధంబు స్నేహబంధంబు. కావున వీరు మాయాన్వయ మతస్థులై మించి మనతో సంబంధ మొనర్చినచో వీరిని నమ్మనగును. కాదేని కాటియలు మూడునని వాకుఁ దోఁచెడు.

క. వేతనజీవికులను మఱి
నూతనమిత్రులను నమ్మనోగులగునయ్యా ।
యాతనలకుమూలంబది
భూతలపతి! యీ హితంబు బుద్ధిగనుమా॥

మహాప్రభూ! నాకుఁ దెలసినహితంబుఁ దెలిపితి. ఇందుపై దేవరచిత్తము.

పార్థివుఁడు.—(ఆలోచననభినయించి) (మదనకళావంతులంజూచి) మిత్రోత్తములారా! ఈదీర్ఘాలోచనాపరుని నాసచివ వరునిపలుకులు వింటిరికదా? నాకును నది నిజంబనియును హితంబనియునుఁదోఁచెడి. మీరు మాయాగ్నేయ మతస్థులై నాముద్దులబిడ్డను వయోరూః విలాసవతిని విలాసవతిని నీవును మరల నాయమాత్యవరుఁడగుసుమతి మతియుతమతియగుసుతనుసుతను కళావంతుఁడును వివాహమాడినచో మీమాటలు నమ్మి యారాజుపై యుద్ధమొనర్పఁ బ్రయత్నింతును. ఇది మీకు సమ్మతియా?

మదనుఁడు.—(దూరాలోచనచేసి) మహాప్రభూ! శస్త్రజీవికులగుక్షత్రియులకు జిహ్వాప్రామాణ్యమగును గాని బాంధవ్యబంధంబులు వారిని బంధింపఁజాలవు. అయినను మీరు కృపారసపూరితచిత్తులై మము మీవారిగఁ జేసికొనఁదలంచితిరి కావున మీకు కృతజ్ఞుఁడనై నే నొనరించుమనవి వీనుల విని నన్నాదరింతురని వేఁడెద.

పార్థివుఁడు.—మదనా! అదియేమి?

మదనుఁడు.—రాజేంద్రా. మీమతమే మామతము. మేము సార్వకాలములందు నాగ్నేయోపాసకులము. మేమొనరించునధ్వరంబులందగ్నియే ప్రథమ దైవము. కావున మేముభయులము మీమత మవలంబింతుము. ఇఁక వివాహసంబంధమున మీయానతి ననుసరించి మీనందనను బెండ్లియాడ నే సమ్మతింతును. ఈ నామిత్రుఁడు తన్ను సౌర్వకాల మేలుపతి పశుపతియని నమ్మి కట్టడివ్రతంబు బూనినవాఁడు. ఈమిత్రుని విషయము నా బాల్యముగ నాపాదమస్తకము నాకుఁ దెలియును. కావున నా మిత్రుని మన్నింతురని ప్రార్థించెద.

కళావంతుఁడు.—మహాప్రభూ. నావ్రతభంగంబు సలుపఁజాల.

చ. పశుపతి నాకు భర్తయయి పాలకుఁడై గతియైనవాఁడహో।
వశమెటుకాను నావ్రతముఁబాయఁగ భూపతివిన్నవించెదన్।
భృశగతిమంత్రినందనను వేడ్కను నాచెలికాని కిచ్చినన్।
గుశలము నంది యందఱము గూడికయుండుదు మేకవాక్యతన్

పార్థివేశా! క్షత్రియజాతులకు భార్యల నేకులుండుట విధియగునుగాని యేక కాలంబున ననేకపతులుంట దోషము. నేనా పురాణపురుషునకు దేహము ర్పించినాను! నేనొకరికిఁబత్నియగుట వ్రతభంగమగును. మదనుఁడు నీసుతను మంత్రినందనను వివాహమాడి సుఖమున నుండెనఁజాలు. వారిఁగూడి నన్నెడఁ బాయక రక్షించుచుండును. మాకెల్లరకిది శుభంబగు. పట్టినపట్టు సాధింప సులభంబగు.

మదనుఁడు.—నెచ్చెలీ! నీమాటలు నన్ను హర్షాంబుధిలో ముంచెను. నేనంతటి భార్యలను వివాహమాడనీ యెంతసంసారలంపటుఁడనుగానీ నిన్నెడఁ బాయుదునా! నీసాంగత్యంబు వదలుదునా? కష్టమున కైనమిత్రుఁడు గదా యిష్టమిత్రుఁడు?

పార్థివుఁడు. మదనా! ఈకళావంతుని మాట నీకుసమ్మతియా?

మదనుఁడు.—ప్రభూ! నానెచ్చెలిమాట నే జవదాఁటుదునా?

పార్థివుఁడు.—సుమతీ! అటులైన మనము వివాహంబొనర్చి బలభిపురముపై దండెత్తుటకు యత్నింతము.

సుమతి.—మహాప్రభూ! సంతోషము.

కళావంతుఁడు.—ప్రభూ! మీరు నేనంగూడి దాఁడివెడలు మున్నె నే నాపురిఁ జేరవలయును. ఆపురిఁజేరి క్రోధవర్మనుఁగూడి లాదిత్యుని బలమునకు మూలకారణశక్తులను వానినుండి యెడఁబాపవలెను. దానికి మార్గమున్నది. నే నెఱుఁగుదు.

పార్థివుఁడు.—కళావంతా! నీబుద్ధి యసదృశము. నీపలికినరీతి నీవు చేయందగు ఇఁక నొకమాసమునకు మేమాపురిఁ జేరుదుము.

మదనుఁడు.—మహాప్రభూ! ముదమందితి. నేనును కళావంతునివెంటఁబోయి వానిపనిలోఁ దోడ్పడెదనేని మనపని సులభమగును. కాదేని కష్టసాధ్యంబగు.

పార్థివుఁడు —(ఆలోచించి) బాలకులారా! మనమందరముఁ గూడి వెళ్లుదము.

కళావంతుఁడు— మహాప్రభూ. నాదొకమనవి. మనము పోవునపుడు మనవెంటఁ చక్కఁగఁ బాడియాడం దగినవేశ్యాంగన రావలయును వారింగూడి నేనును మారువేషంబున మదనుఁడును జేరవలయును. మఱియొకటి. క్షత్రియులము

మేము గోహింసచేయము. మీమత మిప్పుడవలంబించినను మాచేతినుండి గోహింస యొనర్చుటకు మామన మొప్పదు. కొన్ని గోవులను గోహింసచేయు వారును నావెంట రానిమ్ము.

పార్థివుఁడు.—కళావంతా! నీరహస్య కార్యంబున కవి ముఖ్యంబైనచో నగత్యమిచ్చెదను. ఈపటిదినంబుననే సేనతో వెళ్లెదము.

(నిష్క్రమణము.)

ద్వితీయరంగము.

క్రోధవర్మగృహము.

క్రోధవర్మ - కళావతి.

క్రోధవర్మ.—దైవమా! అన్నిటనుఁ జెడితిని.

సీ. జనకుని ప్రతిబింబ మని వేదపదులెల్ల
నెవ్వనిఁ గాంతురీ యిహమునందు।
జనకునిదుఃఖాగ్ని శాంతిఁ జేయఁగఁ జాలు
నెవ్వానిసాన్నిధ్య మెలమినింట।
జనకునిజరయను జాడ్యంబు తగ్గింప
నెవ్వాని మృదుభాష యింపుమందు।
జనకునికులధామ చారురత్నంబగు
నెవ్వాని జననమ్ము నివ్వటిలఁగ॥

గీ. అట్టితనయుని నెడఁబాసి యకట నేను
మనఁగనేలొకో ప్రాణంబు మానలేను
ఏమిసేయుదునాకు మఱేరుదిక్కు?
దైవమా! చెడితినన్నిటఁ దగునె బ్రదుకు॥

అయ్యో! దైవమా నాకేమియుఁ దోఁపకయున్నది. నాసుతున కావిదేశంబున నెన్నియిక్కట్టులు మూడెనోగదా. ఎంతశ్రమపడెనోకదా. ఆపార్థియ రాజు నాసుతునికోరికను సమ్మతించెనో యేలికకు ద్రోహమెన్నినవాఁడు వీడని హింసించెనో యేమిసేయుదు ?

కళావతి.—(కళావతి ప్రవేశము) అమాత్యవరా! క్షేమముగ నున్నవాఁడవా?

క్రోధవర్మ.—కళావతీ! పుత్రవియోగానలంబునఁబడి పొర్లునాకు క్షేమమన నేమి? అయ్యో. నాసుతుఁడు కుశలముగ నున్నవాఁడా? ఏచ్చటనిలిచెను? మీరు పోయినకార్య మేమాయెను?

కళావతి.—సచివవర్యా నీపుత్రునకై నీవు చింతింపవలదు. పోయినకార్యము సఫలమైనది. పార్థివసేన సింధునదినిదాఁటి వచ్చుచున్నయది. నీతనయుఁడు తరుణీవేషంబున నాయింట నున్నవాఁడు. ముందుకర్తవ్యంబెద్ది? దాని నాలోచింతము.

క్రోధవర్మ.—కళావతీ! తరుణీవేషంబున నున్నమదనుని యెవరయినను గుర్తించి నచోఁ గార్యమంతయును జెడునుగదా ?

కళావతి.—ఆసందేహము నీవుమానుము. నవమాలికతప్ప మరియెవరును దానిని గుర్తింపఁజాలరు.

క్రోధవర్మ.—కళావతీ! అట్లైనఁ బ్రారంభమునకుమును రాజుగారిదేవతార్చనపేటికలో నుండునాదిత్యసాలగ్రామంబు సాధింపవలెను.

కళావతి.—అటు సాధింప సాధనోపాయంబెద్ది ?

క్రోధవర్మ.—దేవతార్చనబ్రాహ్మణుని లోఁబఱచుకొనుట.

కళావతి.—ఆ బ్రాహ్మణుఁడివ్వార్త వెలిపెట్టినయెడల నీగతియేమి ?

క్రోధవర్మ.—మరణదండన.

కళావతి.—అది నీవు కోరుదువా ?

క్రోధవర్మ.—భీతిల్లినఁ గార్యమగుట యెటుల ?

కళావతి.—అమాత్యవరా! అట్టి దుర్మరణంబు నీకగుట నేఁజూడఁజాలను. ఈపాయంబున నేనే యాకార్యంబు సాధించెద. నీవొక సాహాయ్యము చే

యుము. నీపై విశ్వాసంబుగల ప్రాణమిత్రుని యొకని రేపురాత్రి రాజమందిరద్వారంబున సిద్ధపడి నిలిచియుండులా గొనర్పుము.

క్రోధవర్మ.—ఆగత్య మటులొనర్చెద. నాతమ్ముని౯ బంపెద.

కళావతి.—మరియొకటి సప్తాశ్వసరోవరంబు గాచు కావలివారిపై యధికారివద్దకు నీవుంబోయి విదేశమునుండి వేశ్యాంగనలు వచ్చినారు. రేపుసాయంత్రినుండి జాము వరకు వారియాటపాటలా సరోవరశాలలో జరుగునటులేర్పాటొనరింప వానికి బోధింపుము. కావలివారచటికివచ్చి వేడకచూచుచుండులా గొనర్పుము. మిగతపని నేఁ జూచికొనియెద

క్రోధవర్మ.—కళావతీ! నీవునిజముగ సర్వకళావతివి నీయానతిరీతి౯ జరిపెద. నా పుత్రునిమోము జూడ నిచ్చయించితి చూపెదవా ?

కళావతి.—అమాత్యవరా. ఇపుడు వలదు. కార్యానంతరము నీపుత్రునిం జూపెద. నేఁ బోయివచ్చెద. నేఁ దెలిపినది మఱవకుము

(నిష్క్రమించును.)

క్రోధవర్మ.—ఔరా! స్త్రీ సాహసము ?

ఉ. కాంతలబుద్ధి యింతయని కాంచ నశక్యము ధాతకైన న
త్యంతపురు విలాసములు దాలిచి యెంతటి వానినైనఁ గా
టి తుకు బంటుగాఁ గొలిపి ఱేఁడుగ వానిని౯ జేసిరాజ్యమే
లింతురు గోరి రేని ; యవలీలలువారికి మించితేల్పుటల్ ॥

కానిమ్ము ఈకళావతి యాదుదనుని మోహంపువలలోఁ దవిలి వానికై యింత సాహసంబు చేయుచున్నది. నాసుతుఁడు చతురమతియైనను కామాంధుఁడై యిన్నికాటియేఁ జిక్కెను. ఇపుడేమనినను కార్యముచేదును. అన్ని యవమానంబులు దిగమ్రింగి కార్యము సాధింపవలెను. మంచిది. ఓపు నేఁజే యఁదగినపని యిదిమాని నాకొకపనిఁ జేయ నా స్త్రీయానతిచ్చెను. చేసెద.

(నిష్క్రమించును.)

తృతీయ రంగము.

(సప్తాశ్వసరోవరములో కాలక్షేపము జరుగుచు కావలివారు మైమఱచి యుండుదురు. పార్థియర్లు సరోవరమును గూఢవేషమునవచ్చి ముట్టడి చేయుదురు.)

కళావతి.—శిలాదిత్యునిబలిమికి యొకటెక్కు విరిగెను. ఈ కాలక్షేపముచేయు ధార్వాడరాష్ట్రీయుల లోబరచుకొని సందడిని కావలివారు గమనించని సమయమున మావెంటవచ్చిన పార్థియకాలకు గొందరకు గూఢవేషములు ధరింపఁజేసి గోరక్తమున సరోవరము మలినము జేయించితి. ఇక నిందుండి సప్తాశ్వమువచ్చుట కల్లలాయె. ఇక సాలగ్రామ మొక్కటియున్నది. అది కష్టసాధ్యము దేవతార్చనపేటికలో యుండునది. నాకు వచ్చుటెటుల? దేవతార్చనగృహము శిలాదిత్యసార్వభౌమునిపడకటింటి నానుకొనియున్నది. రాత్రివేళ యీప్రదేశము భటసంరక్షితంబుగదా? (ఆలోచన నభినయించి) ఆహా తెలిసితి. మార్గము నరసితి. దేవతార్చన గృహమున కవతలనైపున నవమాలికశయ్యాగృహము. నవమాలిక ప్రాతఃకాలముననే దేవీపూజ యొనర్చుటకై తనశయ్యాగృహమునుండి దేవతార్చనగృహములోనికి కవాటము కల్పించికొని యున్నదిగదా? ఇపుడీ నవమాలికను జేరెద. దానికి వివాహమైనది. రేపే భర్తపురంబగు బరోచికి ప్రయాణంబని వింటిని. నవమాలికం జేరి చిన్ననాటి చెలిమినెరపి యీ రాత్రియందే నిదురింప వసతిజేసికొని నవమాలిక నిదురించు సమయంబున సాలగ్రామంబు సాధించెద. ఇదె నవమాలికం జేరెద.

నిష్క్రమము.)

తురీయరంగము.

నవమాలిక శయ్యాగృహము.

కళావతి - నవమాలిక.

నవమాలిక.—కళావతీ! యెన్నిదినంబులకు వచ్చితివే. ఎన్నిమారులు మీయింటికిఁ జెప్పిపంపినను లేదు. ఊఱనుండి రాలేదని పలుకుచుండిరఁట ఏయూరికి బోయియుంటివి?

కళావతి.—నవమాలికా! నాపుట్టినింటికిఁ బోయియుంటిని. అచటఁ గొన్నియిక్కట్టులు వచ్చి నిలిచితిని. పిదప నాచెలివివాహంబు సాగెను. ఆసమయమునఁ బోఁగూడదని నిర్బంధించెను. యత్నము లేక నిలచితిని.

నవమాలిక.—చెలీ! నావివాహకాలమున నైతము నీవు రావైతివి. నిన్ను మరల జూచుభాగ్యంబు నాకున్నదియో లేదో. యని చింతించుచుంటిని రేపుఁ బ్రాతఃకాలంబుననే నేను నావరునివద్దకు బరోచికిఁ బోవలయును.

కళావతి.—నవమాలికా! భాగ్యశాలినివి. పుణ్యాత్ముఁడు వయోవంతుఁడు వరుఁడయ్యెను. సుఖముగ నుందువు ఈప్రపంచంబున ననుఁబోలు నిర్భాగ్యురాలు పుట్టదు.

అనుబంధము 31.

సీ. కంతుని సమరూప వంతుని కాంతుని
కాంచని కాంతకుఁ గలిమియేల।
మంతనమ్మునఁ జేరి చెంతకురాఁ బిల్చి
సంతస మిడలేని కాంతుఁడేల।
కంతుకేళినిఁగాంతుఁ గఱగించి మించని
యింతిజన్మంబేల వంతగాదె।
ఇంతి! నూతనవయో వంతుండై ముదుసలి
కాంతుఁడుండిన వేఱుకష్టమేల?

తే. గీ. కులముశీలము వయసుతోఁ గూడి రూప
సంపదలమించు భర్త నుతింపఁ గలిగె
నీకు నంచని వింటిని నీరజాక్షి
భాగ్యమిటు లుండవలదె యోభాసురాంగి!

నవమాలికా. నీభాగ్యము నుతింప నెవరితరము?

నవమాలిక.—కళావతీ! నేను రేపు ప్రాతఃకాలంబుననే బరోచికిఁ బ్రయాణంబు గావలయును. నిన్ను మరలఁ జూచుభాగ్యం బున్నదియో లేదో యని చింతించు చుంటిని. దైవవశంబున నీవు వచ్చితివి. నెచ్చెలీ. నేడంతయు నాసరసనుండుము. చిన్నతనంబున నాడికొనుచున్న నాచెలికత్తెలెవరు నిచటలేరు. నీవయిన నీదినంబు నావద్దనుండుము. అటులుండిన నీ భర్త కినియునా?

కళావతి.—నవమాలికా! నాభర్తకోపపడడు. నాపుట్టింటినుండి బంధువులు కొందరు వచ్చినారు. వారిని వదలివచ్చుటకు సంకోచముగ నున్నది. అయిన

నించుక యాలస్యముగ రాత్రి వచ్చెదను. నవమాలికా. నిన్నా నాఁడు బాధించిన యాదుర్మార్గుఁడు మదనుఁడు కారనుండి తప్పించుకొని పోయి నాడఁట. అది నిజమేనా?

నవమాలిక.—అవునమ్మా! నిజము. అది చాల నబ్బురముగ నున్నది.

కళావతి.—నెచ్చెలీ! ఆద్రోహి యెటు తప్పించుకొని పోయి యుండును.

నవమాలిక.—అది తెలియకయున్నది. కారాధికారి యనంగవర్మ వచ్చి యెన్న డును లేక యాదినము కావలియుండి మదనునిఁ దప్పించినాడని కింవ దంతి యున్నది?

కళావతి.—నవమాలికా! ఆయనంగవర్మ విచారింపఁడాయెనా?

నవమాలిక.—నెచ్చెలీ! తెల్లవారునంతలో నాయనంగవర్మకు మరణమ్ము సిద్ధించి యుండెను. వాఁడు మంచమునకుఁ గట్టఁబడి యుండెనఁట.

కళావతి.—ఏమియిది! ఎంతయచ్చెరువు? ఆనంగవర్మని నెవరు చంపియుందురు?

నవమాలిక.—నెచ్చెలీ! ఆదురాత్ముఁడు మదనుఁడు చంపియుండునని జనులు సంది యించెదరు. కోటకావలికాచువా రనంగవర్మ మఱియొకమిత్రునిఁ గూడి రాత్రి మూఁడవజాముఁన వేటకై పోయెను. మరల రాలేదని పలికిరఁట. ఈ కృత్రిమోపాయం బెవరిదియో రాత్రి పట్టణంబు వదలిపోయిన యిరువు రెవరో తెలియకున్నది. ఎంత వెదకించినను దొరకరఁట.

కళావతి.—అమ్మా! ఇదిదైవమాయ. అదుర్మార్గుఁడు మదనుఁడు మరల నిన్నేమి బాధపెట్టునోగదా?

నవమాలిక.—కళావతీ! నాభర్తమందిరమ్ము చేరెద. వాఁడు నన్నేమి చేయును?

కళావతి.—నిజము. అయినను నీప్రయాణమున నీవు భద్రముగనుండుము. నవ మాలికా! ఆదుర్మార్గుని పేరు తలంచినంతనె భయమయ్యెడు. ఇంత దాహము దీర్చికొని నిదురింతము.

నవమాలిక.—ఆదిగో! జల మా పాత్రయందే యున్నది.

కళావతి.—(పాత్రవద్దకుఁ బోయి, తాను నీరుద్రావి. మఱియొక పాత్రలో నీటి లో మైకమును గలిపి.) నవమాలికా! నీకును నీరు కావలెనా?

నవమాలికా.—ఏదీ!—తెమ్ము (అని నీరుద్రావి) సఖీ! నాకేమో నిదురవచ్చు నట్లున్నది నీమనోహరగానంబు వీనులార విని చాలకాలమాయెను. ఏదీ యొక్కింతపాడుము. గానరసంబు గ్రోలుచు నిద్రించెద.

అనుబంధము 32.

కళావతి.—(పాడుచుండగనే, నవమాలిక నిద్రించును కళావతి నవమాలికాయని యఱచి, నిద్రఁజెందినది యరసి లోనఁబ్రవేశించి సాలగ్రామము సాధించి యదాస్థితిగ తాను బరుండును.)

(యవనిక పడును.)

పంచమరంగము.

శిలాదిత్యుని యాస్థానము.

మంత్రి - సేనాధిపతి - కావలివారు - దేవతార్చన బ్రాహ్మణుఁడు. వేగుల వారు - పుష్పవతి.

శిలాదిత్యుఁడు.—అమాత్యవరులారా! సేనాధిపతులారా!

ఉ. భూరియశోవిశాలుఁడయి భూమిసమస్తము నేలి; వైరులన్ ।
బోర జయించి మించితిని బూజ్యుఁడనైతిని మేలుగాంచితిన్ ।
గారణమేమొ రాత్రి కలఁ గంటిని మంటలఁ జిక్కుకొంటిన్ ।
ఘోరముగాను పట్టణము గూలెను గాలెను సర్వసంపదల్ ॥

సభాస్తారులారా! నాకుఁ గలిగిన కలతీరు తలఁచి చూచిన నదిఫలయుక్తమయినదని తోఁచెడు.

క్రోధవర్మ.—(పెడముగమై మీసలుదువ్వి) రాజన్యా! ఈ ఫూరి నేలు రాజులకెల్ల కలలు ఫలయుతములైనవి. అయినను మీయందు దేవాంశయున్నదని జను లాడుదురు. కావున మిమ్ముకలలు బాధింపఁ జాలవు.

శిలాదిత్యుఁడు.—అమాత్యవరా! నిజము. దేవాంశయుండినను నట్టిమహిమ భూలోకమునందుఁ బ్రాకృతమనుజసాంగత్యంబున క్షీణించును.

(కావలివారు ప్రవేశింతురు. అందులో నొకఁడు ముందుపడి.)

కావలివాఁడు.—(వణఁకుచు) మహాప్రభూ! చెడితిమి, మీసేవకులము మేము చెడితిమి. అన్నిటఁ జెడితిమి.

శిలాదిత్యుఁడు.—ఓరీ. భటులారా! మీకుఁ గలిగిన భయమేమి? మీకేమి చేటు మూడెను? వెఱవక తెలుపుఁడి.

కావలివాఁడు.—అయ్యగారూ. నిన్నటిరాత్రి మనసరోవర తీరమున నెవరోయా వులఁ జంపి యాఁకొలనులోఁ ద్రోసిపోయినారు.

శిలాదిత్యుఁడు.—(ఉలిచ్చపడి) ఏమీ. ఏమీ. సప్తాశ్వసరోవరము గోరక్తపూరమా యెనా. ఓరీ. మీరందఱు నెచటనుంటిరి? గాడిదెల గాచుచుంటిరే?

కావలివాఁడు.—దేవరా! మమ్మేమిచేసినను సరే. నిజము పలికెదము. ఏదోయూరు నుండి భోగమువారు వచ్చియుండిరి. చక్కఁగఁ బాడుచుండిరి. బాగుగ నా డుచుండిరి. వారియాటపాటలఁ జూచుచు మైమఱచితిమి. ఆకాలంబున నం దీకనియయినది.

శిలాదిత్యుఁడు.—ఓరీ! ఆభోగమువారెవరు? పిలుచుకొనిరండు?

కావలివాఁడు.—అయ్యగారూ! వారెవరైనది కనవలెనని యిదివరకుఁ దిరిగితిరిగి వేసరి కానలేక మీపాదములు చేరితిమి.

(దేవతార్చన బ్రాహ్మణుని ప్రవేశము.)

బ్రాహ్మణుఁడు.—(వచ్చుచు.)

కం. ఆహా పోయెనె? కారణ
మూహాతీతంబు నెటుఁగ! నోడలువడి కెడెఁ!
దేహము నిలిచినఁ జాలును
శ్రీహరి! నన్నెటుల మనఁగఁ జేసెదో ధరపై ॥

(అందరులేచి నిలుతురు.)

శిలాదిత్యుఁడు—బ్రాహ్మణోత్తమా! నీదేహంబేల వడకెడు. మీకేయాపద యెవరి నుండి వచ్చెను?

బ్రాహ్మణుఁడు—సార్వభౌమా! నే నేమని తెలుపుదును? నిన్నటిదినము పూజించి పేటికయందు భద్రముగనుంపఁబడిన యాదిత్య సాలగ్రామంబు నేఁడు కాన రాదు కట్టఁబడిన పేటిక కట్టినట్టే యున్నది.

శిలాదిత్యుఁడు—(ఉలిపడును) గ్రహచారకాలంబిది.

ఉ॥ పోయెను సంపదాళి చెడిపోయెను సర్వము పోయెరాజ్యముక్।
పోయెను పట్టణంపుసిరి పోయెను నాబలమెల్ల నాకహా।
యాయువుతగ్గ గ్రుగ్గితిని యాపద లగ్గలమయ్యె నగ్గినా।
కాయమునిన్న గాల్చెఁ గలఁ గంటిని తత్తుల మిప్పుడక్కటా॥

బ్రాహ్మణోత్తమా! నీవు చింతిలవలదు! నాగ్రహచారమునకు నీవేమిసేయుదువు?

(వేగులవారి ప్రవేశము నమస్కరించి)

వేగోకఁడు.—దేవరా! జోహారులు. సామీ మేమేమని తెలుపుదుము! మిక్కుటమున బలమునుంగూడి సింధునదినిదాఁటి యేజాతిదొరయో మనదేశంబు నలుగడల తనసేనను వ్యాపింపఁజేసి పట్టణంబులును పల్లెలను పాడుగొడపి పైరులుచెడపి మనపురిమార్గముగ వచ్చుచున్నవాఁడు తెలిసినవార్తఁ దెలిపితిమి.

శిలాదిత్యుఁడు—సర్వము సమకూరినది! (సేనాధిపతినింజూచి) ప్రతాపా! నీసేననెల్ల సిద్ధపరపుము! పొమ్ము. కోటవాకిలి వేయింపుము సభాస్తారులారా. మీరందరు మీమీమందిరంబులకుఁబోయి సురక్షితముగనుండుడి. పొండి.

(ఆదరు నిష్క్రమింతురు.)

శిలాదిత్యుఁడు.—(సేవకాయని యఱచును సేవకుఁడు వచ్చును) నీవు వెళ్లి వేగముగఁ బుష్పావతినిటఁ దోడితెమ్ము.

సేవకుఁడు.—చిత్తము! (అనుచు వెళ్లును.)

శిలాదిత్యుఁడు.—(స్వ॥ గ॥) నాతండ్రి సూర్యుఁడు క్షీణించినక్షత్రియవంశముద్ధరింపుమని పలికెను. నాచేతనైనంత సాహసంబు చేసితి. సప్తాశ్వ సరోవరజలము మలినమైనను దివ్యసాంగ్రామంబు పోయినను నాకాయువుముగియునని పలికియుండెను. అట్టి కాలమిపుడు తటస్థించెను నాదేవేరి నిండుగర్భమున నున్నది. నలుదిక్కులు విజాతిశత్రువులు వ్యాపించినారు. కావున నాదేవేరిని నెటుల నయిన రక్షింపవలెను.

(పుష్పావతి ప్రవేశము.)

పుష్పావతి.—నాథా! నన్నుఁపిలిపించిన కారణంబేమి?

శిలాదిత్యుఁడు.—మోహనాంగీ! కారణం బతిదుఃఖకరము! నీకుఁ దెలుపరాదని యెంత యాలోచించినను నది తెలుపుట యత్యావశ్యకమై యున్నది.

పుష్పావతి.—నాథా! మీమాటలువిని నాకేమో దిగులగుచున్నది. మానసము కళవళపడుచున్నది. అయ్యో! అంతటి దుఃఖకరమైన కారణంబేమి పొసఁగెను.

శిలాదిత్యుఁడు.—ప్రాణేశ్వరీ నీకది తెలుపవలెనని పిలిపించితిని. నీవు వచ్చినపిదప నీకది యెటుదెలుపుదునని సందియించితిని.

పుష్పావతి.—ప్రాణపతీ! నన్నుం సందేహసముద్రమునఁ గెడపెదవు? ప్రమరరాజన్యకులమునఁ బుట్టినక్షత్రియాంగన నేనుగానా? విపత్తువచ్చినను ధైర్యము మానుదునా? నీకేల సందియంబు! దుఃఖకారణంబు దెలిపి నన్ను రక్షింపుము.

అనుబంధము ౪౭.

చ. ప్రమరకులాధిజాతనయి ప్రాణపతీ మనమందు ధైర్యమే
సమయమునందునైనఁ గడు సంకటకాలము నందునైనఁ బ్రా
ణముఁ జనునట్టివేళ నయినన్ విడనేర్తునె యెంతకైన న
మ్మమ యిది తెల్పుమా వెతకు మూలకతమ్ము సమస్తమిత్తఱిన్॥

శిలాదిత్యుఁడు.—ప్రాణేశ్వరీ! నాకెంత దుఃఖముండినను దానిని నీమాటలు హరించెను? ఇఁక నావార్త నానుపూర్వికగ నీకుఁ దెలిపెద. వినుము. ఆర్యా! నేను సూర్యపుత్రుఁడను. పునర్భవుఁడను. సూర్యుఁడు నాకుఁ బ్రత్యక్షుఁడై యాదిత్య సాలగ్రామమును సప్తాశ్వ మనుగుఱ్ఱమునిచ్చి వానిఁగొని వైరులసాధింపమనెను అవి నిన్నువదలిన కొన్నిదినంబులకు నీయాయువు ముగియునని పలికెను. ఆదివ్యసామర్థ్యంబుననే నిన్నిదినంబులు శత్రుభీకరుఁడనై రాజ్యమేలితి. నేఁ డవిరెండును కానరావు. విజాతిశాత్రవులు మాపురిపై దండెత్తిరి ఈవార్త నీకుఁ దెలుపఁజాలక వదలఁజాలక కష్టపడి తెలిపితిని.

పుష్పావతి.—హా నాథా! మీరుకష్టవార్తయని పలికినపుడు శారీరకష్టము నాకగునని మీరు చింతించుచున్నారని ధైర్యమునఁబలికితిని. ప్రాణేశ్వరా! మీప్రాణమునకే భయమగునపుడు నేనుండనేల? మిమువదలి నే నిం దనుభవించునదేమి యున్నది. మీరులేని నాకీశరీర మతిభారము కాదా?

కం. పతిభూషణమ్ము ప్రాణము
పతియె సమస్తమ్ము క్షితిని భార్యకు నెచటన్
పతిలేని సతికి నెందును
గతిలేదను శాస్త్రవిధులు కల్లలె చెపుమా ?

నాథా! ఇఁకమిముపదలి యొకగడియయైన నుండను ఉండఁగోరను. ఉండఁజాలను మీరుపోవుగతియె నాగతి.

శిలాదిత్యుఁడు.—మోహనాంగీ! నీపతిభక్తికి నేఁ గడుమెచ్చితి. నేను శాత్రవులపై యుద్ధమునకుఁ బోవలయును. పోవకతప్పదు. పోవనేని క్షత్రియకులమునకే యపయశస్సు వచ్చును. నను ప్రాణంబున మరలివత్తుననునది సందేహము.

పుష్పావతి.—నాథా! ఆమాటలాడి నన్నేల కలచెదవు. నీవు మరణమునకుఁబోయిన నే నేల యింటయుండవలెను! శస్త్రశిక్ష నాకును చిన్నతనంబున నయినది. ఇఁక యుద్ధంబున నినుఁజంపిన వైరి ననుఁజంపకవదలునా ? ఇరువురి ప్రాప్తియు నొకటయగును నీకంఠంబుఁద్రెంచు కృపాణధారకు నాకంఠంబుఁ దెంచునపుడు వాఁడితగ్గునా ? నీకుఁదగులు శరవారములలో నొకటియైనను నాకుఁదగలవా? నేనును యుద్ధంబునకువచ్చెద.

శిలాదిత్య.—నాతీ! నీవీరిత బలికిన నాగతియేమి? పూర్ణగర్భంబుదాల్చి పోరొనర్ప గలవా ? ఇదియు పూర్వముగదా ? భారముగు గర్భము ధరించి శరీరముమోయుటకు కష్టముగునపుడు యుద్ధమున నెటునిల్తువు ?

పుష్పావతి.—నాథా గర్భము స్త్రీలకు బరువగునా ? తేలికనిచ్చును కావున నిను వెంబడించి యుద్ధమొనరింతును

శిలాదిత్య.—ప్రాణసతి! సూర్యుడు నాఁడు సాక్షాత్కరించి యేలించు క్షత్రియకులంబు నుద్ధరింపుమని నాకాజ్ఞయిడెను. కావున నీగర్భమున వీరక్షత్రియపుత్రుఁడుద్భవించును. వానినుండి కులము నిలుచును. కావున నీవు నాహితంబు వినుము. మానగిరంబులోనుండి మలయ పర్వతములోని గుహావరకు బహుకాలము క్రిందట నేనే నొకసురంగమును రహస్యముగ చేయించినాను నీవు ప్రాణపదంబుగ నమ్మినయొకచెలిని నీవెంటగొని యీగొహలోనుండుము యుద్ధమున వైరులజయించితినేని నినుఁగలసెద. కాదేని నీవెటులయిన చంద్రగిరిఁజేరి పుట్టినయింటిలోఁ బాలునిరక్షించుచు సురక్షితంబుగ నుండుము. ఆహా

లుడవు పెద్దయై భుజపరాక్రమంబున దేశముసాధించి రాజ్యమేలు. నీవు వీరమాత వయ్యెదవు.

పుష్పావతి.—మనోహరా! నీమాటకు నేబదులిడసాగిన నీమానసంబున నీవేమితెలియుదువోయని భీతిల్లెదను. ప్రాణనాథా! ఈభరతఖండ మఖండముగనేలి సార్వభౌమపదవినందిననీకు నేభార్యనై యొకపర్వతగుహలో నేకాంతగ నివసింపగ నామనమోపదుగదా? ఇట్టిమనగర్భంబున బుట్టినపట్టి యెట్టుగుట్టలో నివసింపనర్హుఁడగును. నాపుట్టినింటికి నేనేమోమిడుకొని పోదును.

సీ. పుట్టుపోఁ ఆని మోము బోరామిగనిసమ్ము
దాప్రేమవుల్లార్చితో యకటనీవు।
బుడకనుదోఁడపయి నిడికొని శిరమును
మూర్ధాడితో నీవు ముదముగాను।
విద్యలుగ ఆవుడు వినయముల్ నేర్పుచు
బుద్ధులుదెలిపితో పూజ్యమగను।
సుతునకుఁబరిణయ మతిహితముగఁజేసి
కన్నులఁజూచితో చెన్నుమిగుల॥

గీ. తనయునింగని తనరారి తనివిఁజెందు
భాగ్యమీవంద వైతివి ప్రాణనాథ
నిట్టి విలువునఁగూలెడి నట్టివార్త
వినుచు నేనెటు లీభువి మనుదునయ్యొ॥

హా! ప్రాణనాథా! నాప్రాణంబులు పోవకనిలిచెఁవి. అయ్యో! నే నేమి నేయుదు?

శిలాదిత్య.—(కన్నీరుతుడుచుచు) నాతీ! ఏమి ఈరితిభీరువైతివి. కష్టకాలమున ధైర్యమూననిచో ధైర్యముచాటు కాలంబు మఱియెద్ది?

చ. వినవె సతీమణీ నలుడు పేరునువిత్తము గోలుపోయి కా।
వనమున దారసున్వదలి నాతిమరణ్యములోన కష్టముల్।

గని సుఖముందెదనంత్యమునఁ గానవె చంద్రమతీ చరిత్రముల్ ।
ఘనమతినీవు ధైర్యమును గాంచుము శిష్టములోర్చుమామదిన్ ॥

ప్రాణప్రియా! నాహితంబు వినుము. నాకు సంతసమ్మునింపుము. నాకులముద్ధరింపుము. క్షత్రియకులమ్ము నిలుపుము. వీరకాంతవు నీవని జగంబుని ప్రఖ్యాతినెఱపుము.

పుష్పావతి.—నాథా! నీయానతిమీరను.

శిలాదిత్య.—అట్లైన ప్రయాణమ్ముగమ్ము. ఈరాత్రియే వెడలవలెను.

(నిష్క్రమణము.)

పంచమాంకము - ప్రథమరంగము.

మదనుఁడు ॥ కళావంతుఁడు,

మదనుఁడు —కళావతీ.

కళావంతుఁడు.—ఏమియిది! కళావతీయని పిలిచెదవు? వేషమునకుఁదగిన భాషయుండవలెననునది మఱచితివి యా? నన్నీయరివర్గమున నగుబాటుచెదవా?

మదనుఁడు.—నిజము. మఱచితిని. ఈరీతిబుద్ధిచెప్పి నన్నాదరింతువనికదా నిన్నాశ్రయించితిని. కళావంతా! యానవమాలిక తనవరునిఁగూడుటకై బరోడీపురి నిన్నగదా వెళ్లినది?

కళావంతుఁడు.—నిజము! నిన్ననే వెళ్లినది. నీకేలదానిజోలి?

మదనుఁడు.—కళావతీ. కాదు. కాదు (అని చెంపలు వాయించికొని) కళావంతా.

చ. వలచినయింతినిఁక వదలవచ్చునె? శక్యమె? పౌరుషమ్మునే ।
నలవడియుండుయౌవన ధనాఢ్యుఁడ కెన్నటికైన? నెన్నియో ।
కలఁతలఁబెట్టి కాఱిసులఁ గాంచి బెట్టి కలంచినట్టి యా
చెలువను నేను పీడుమనె చేతికిఁజిక్కిన వేళ; నెచ్చెలీ ॥

నెచ్చెలీ! అట్టిచెలువ చేతఁజిక్కినపుడు వదలితినేని పౌరుషంబునకది కొఱంత కదా! అట్టివేళ నన్నుఁగని నీవేమందువు? కావున. నేనిపుడే కొంతబలంబుగొని యానవమాలిక వెంటఁబోవువారినిఁ బరిమార్చి యానవమాలికనుబట్టి నాయభీప్సితంబు నెఱవేర్చికొనియద.

కళావంతుఁడు.—సఖా! నీమతము నాకుసమ్మతముకాదు. అనవమాలిక పతివ్రత. పతివ్రతలవ్రతభంగంబుచేయ సమకట్టినవాఁడు చెడునని పురాణకథ లనేకము లున్నవికదా. ఆగాథల నేనుదువనేల? అనవమాలిక నాయనుంగుఁజెలికత్తె. నాబలె నదియును మానసచాంచల్యముగలదేమోయని పరిశీలించుటకునై ప్రారంభమున నీకుఁదోడ్పడితి. ఆసతి నిజముగఁ బతివ్రతయని నే నిపుడు నిర్ధరించితి. నీ వాయువతిని బలాత్కరించితివేని ప్రాణంబులుత్యజించునుగాని నీవశపడదు. కావున నీవిట్టిపని వదలి కోటను ముట్టడించువారికిఁ దోడ్పడు చుండుము.

అనుబంధము 34.

మదనుఁడు.—(ఇంచుకయాలోచించి) నెచ్చెలీ! నీహితమ్ము నీతియుతమ్ము. అయిన నానవమాలికపై నాకుఁగలక్రోధాగ్ని దానినిఁ జూచి హోళియొనర్చి 'నిన్ను కరుణించి వదలితిని. లేదేని నిన్ను భంగపఱచుచుంటినని' యొకనెక్కెములాడక యున్నఁ జల్లాఱదు. దానికై నను నీవుసమ్మతింతువని నిన్నుఁ బతిమాలివేఁడికొనియెద. నెచ్చెలీ! నీచెలిమినిండార ననుఁ గరుణించి యింతపనిఁజేయ ననుగ్రహింపుము. హెచ్చుపనికిఁ బోను. నీయాన నీపాదమాన.

అనుబంధము 35.

కళావంతుఁడు.—మదనా! నీయిష్టానుసారంబొనర్పుము. ఆపతివ్రతను వంచించుట తప్పఁ బరిభవింప ప్రయత్నింపనని నాచేతిపైచేయిడి బాసజేసినఁ జాలు. నేనమ్మెద.

మదనుఁడు.—మోహనాంగీ - (కాదు) నెచ్చెలీ. ఇదిగో బాసఁజేసెద. (అనుచు కేలుపై చేయిడి బాసయొనర్చి) నెచ్చెలీ! నీవుహెచ్చరికగనుండి యిచ్చటిపనులు నెఱవేర్పుము. ఈయుద్ధము దినములలోముగియునది కాదు. సంవత్సరములకొలఁది కోటముట్టడితప్పదు. రెండుదినములలో నేను మరలివచ్చి నిన్నుఁగూడెద. పోయివత్తునా ?

కళావతి.—సఖా! క్షేమముగఁబోయిరమ్ము. బాసమఱవకుము. నాకునుఁగార్యంబున్నది. పోయెద. (అనుచు రంగము వదలివెనుక దాఁచికొని యుండును.)

అనుబంధము 36.

(నలుదిక్కులుజూచి) సారసనయనలయెదుటఁ జేసినబాసలు వానిగనిలుచునా? అంచయానలఁ గూడువేళ మంచనగుఱికట్లుకట్టుక నిలుచునా ? మంచిది, నేఁబోయి నాకార్యంబు సాధించుకొనియెద (అనుచు నిష్క్రమించును.)

కళావంతుఁడు.—(నవ్వుచుఁ బ్రవేశించి) పేఁదపడతులయెడఁ గట్టుకునిలుచువాఁడు కాఁడని నాకుఁ దెలియును. వీనినిట్లు నే నెఱింగినదానను. వాఁడువీఁడన నేల. భువిలోఁ గాముకులెల్లరు కల్లలాడువారే? 'కామికినిలువెల్లకల్ల' యనిపెద్దలాడుదురుగదా? 'విటులకు సత్యములేదు. వేశ్యకు నియమములేదను' లోకోక్తి లేదా? మగవానికృత్యములు సందునుడిమాయలుగదా? తరుణులకై నిరులయరులంబడినతరుణుఁడు మరునిశరములకుఁజిక్కి మదమెక్కి నాకిచ్చిన బాసపై మనము నుంచునా? ఉంపడు మానసచాంచల్యముగలవాఁడు కావున నే నెటులనయినఁ బ్రయత్నించి యీపతివ్రతమానంబుఁ గాపాడవలెను. వీనియెడల నాసాహసమింక చూపవలెను.

కానిమ్ము. ప్రయత్నించెద. పోయివచ్చెద.

అనుబంధము 37.

(నిష్క్రమణము.)

ద్వితీయరంగము.

కొండదారి.

(నవమాలిక మేనాలోఁ గూర్చుని భటులు వెంబడించుచుండ మదనుఁడును వాని సేనయును డాఁగి వారిని ముట్టడించి నవమాలికభటులను బలుగిడఁ జేసి మేనావారినిఁ దోలి మేనాలో నున్ననవమాలికనుఁ జూచి.)

మద.—సీ. మెఱుఁగారుతొలుకరి మెఱుఁగులగుమిచాయ
నిరసింప వెలిరావె నీరజాక్షి!
పసిఁడినీటను బలుబలుమాఱుఁ బులుగడి
గినమోహనాస్త్రమా కనులఁ గనవె!
భావజుదీమమా బంగరురూపమా
ప్రోలను నిలుపుమా ముద్దులిమ్ము!
మదనమోహనమంత్రమహిమమా గానుమా
మదనుని ననురాగహృదయు సదయు

గీ. మదనకేళిని గూడుమా మగనికొమ్మ
కలికిపలుకులుపలుకు బంగారుబొమ్మ
చెఱకువిలుకాని పొగరును జెఱుపనిమ్మ
ఏలసిగ్గింక మోహమా యేలుకొమ్మ॥

నవమాలికా! దైవవశమున నీవు నావశవైతివి. మారమహిమ వశమ్మున నేను నీవశుఁడనైతిని. మదనుఁడు నన్ను బలాత్కరించుచున్నవాఁడు కావున నిన్ను నే బలాత్కరింపక తీరదు. ఆలస్యమేల. ఇది నీనాఁటకోపప్రసంగము గాదు. యీలవేసి భటుల బిలుచుటకు? ఇపుడు నే సీలవేసి పంచబాణుని బలముల రావించెదను చంచలాక్షీ వంచనకు సమయమ్ము కాదిది. కాననమునఁ జిక్కినదానవు ఐనవారిక్కడ లేరు. కానివారికి దక్కినావు నీవు. కాముబారికి జిక్కినాను నేను కావున నిన్ను వదలను. నీపురుషుఁడన నింక నే నేను.

నవమాలిక.—(కోపమునఁ గటాలున లేచి) అధమాధమా: ఏమిమాటలాడెదవు?

మ॥ పలువా! పల్కకు మిట్టిపల్కు లిఁక నా ప్రాణానమానంబు హీ।
నలమాడ్కిన్ త్యజియింపఁ గోరుదును యేనాఁడైన నెవ్వానిచే।
నలయింపన్ బడియైన? దుర్బలలు స్త్రీలంచెన్ని యీరీతిగా।
గలతల్ పెట్టఁగ నెంచెనే హీనమతి! యీగర్వంబు నీకేటికిన్॥

ఓ కామాంధా! నా సరసకు రాకు. పరాకు మాని రాకేందువదనల బలాత్కరించితి వేని నీకగుదండన దైవం బెఱుంగు. దూర ముండుము. సగర్వ ముడుగుము.

మదనుఁడు.—ఓ! మిటారీ. నీసమ్మతిఁ గోరి వలచి వేఁడితి నని తలక్రొవ్వి మాటలాడుదువా? మేలెన్ని నవానికిఁ గడని యింతకాలమునకుఁ దగినలోకోక్తి కలిగినది. మంచిది. నీకెవరు దిక్కో చూచెద. (అనుచుఁ జేతులుబట్టి) నవమాలికా! ఈసమీపమున నొక యాటమును (అని యీడ్చుచుండఁగ.)

నవమాలిక.—(చేతులు విడిపించుకొని పయ్యెదలోనుండి బాకుఁదీసి) ఓరీ! నీవు మగవాఁడవైతివేని యెదీ! నా సరసకు రమ్ము. జూచెద. నీ ప్రాణంబులు దీని లోకోపకారంబుఁ గావించెద ముందర నడుగిడుము.

మదనుఁడు.—(దూరమునకువచ్చి) దీనినిబట్టి యీబాకు వదలింపవలెను. (అనుచు సీలవేయును. భటులిరువురు ప్రవేశింతురు) ఓరీ, భటులారా! మీ రానారిని బట్టి నా వెంటఁగొనిరండు. (భటులు నవమాలికపట్టఁబోవుచుండ.)

కళావతి.—(కత్తిఁబూని ప్రవేశించును) ఈ నాచెలికత్తెను బట్టుభటులెవరో ధైర్యమున రానిమ్ము. వారి కంఠములుగోసి రక్తముచే గాలువలుపాఱించెద. (భటులు వెఱుగిడుదురు) సఖీ! నవమాలికా! వెఱవకుము; నీపాతివ్రత్యమున కేభంగమును గలుగదు. (మేనమామయువారినిఁ బిలిచి) ఓరీ! మీ రింక సురక్షితముగఁ బొండు. నవమాలికా! మేనమామలఁ గూర్చొని నీపురిజేరుము. నీ కింకేభయమును లేదు. పోయిరమ్ము మదనుఁడు నాతో నేకదన మొనర్చునో చూచెద. నన్ను మఱవకుము. నీదారి కెవ రడ్డుపడియెదరో చూచెద.

నవమాలిక.—సఖీ! నీయుపకారంబు నే మనినంతపరమును మఱవను. పోయి వచ్చెద.

కళావతి.—చెలీ! పోయిరమ్ము.

(నవమాలిక నిష్క్రమించును.)

కళావతి.—మదనా! ఏమి మౌనము వహించితివి? ఆనవమాలికతో మాట లాడియలసితివి కాఁబోలు.

మదన.—సఖీ! నవమాలికతో మాట లెవ రాడిరి? దానిఁబట్టింప భటులఁ బిలిచితి. అంతలో నీవు వచ్చితివి.

కళావతి.—సుందరాంగా! నేనే ప్రత్యక్షముగఁ జూచినవిషయములో నీవిన్ని యబద్ధము లాడితివే? నిన్నేమనేయవలెను?

మదన.—సుందరాంగీ! నీ వెప్పు డిచటికి వచ్చితివి?

కళావతి.—మోహనాంగా! నీకంటె ముున్నె యిచటికి వచ్చి నీవెనుకనే చెట్టుచాటుగ నుంటిని. నీవు నవమాలికను వర్ణించుట వింటిని. చేయిబట్టి యీడ్చినది కంటిని.

మదనుఁడు.—నాతీ! నాతప్పు క్షమింపుము. ఆనవమాలికను జూచినతోడనె నీకు నే నిచ్చినబాస మఱచితిని

కళావతి.—నాథా! అటుమఱచుట సహజము. నీవు కామాంధుడవై బాస మఱతువని కదా నీవెంటనే నీకుఁ దెలియనటుల వచ్చితి.

అనుబంధము ౩౮.

మదనుఁడు.—ప్రాణప్రియా! నీ వేమైన ననుము. ఎంతైన దిట్టుము. నేఁ జేసినది తప్పు. అదిగో తప్పని నీకు మ్రొక్కెద. దాసరితప్పు దండముతో సరి.

కళావతి.—మోహనా! క్షమించితి. విశేషకార్యము లున్నవి. నేనను గూడి కోటను ముట్టడింపవలెను. పోవుదము.

(నిష్క్రమము.)

తృతీయరంగము.

(పార్థివసేన బలభిపురికోటను ముట్టడించియుండును.)

పార్థివుఁడు.—మదనా! ఎన్నిసంవత్సరము లిటుకోటను ముట్టడింపవలెను. ఎన్ని దినంబులు మన మీరీతి బాధపడుచుండవలెను. ఆహారపదార్థంబు లన్నియును వ్యయపడెను. దేశములు కొల్లకొట్టుచు మన మెన్నిదినంబులు బ్రదుకగలము. కోటను సాధించుమార్గము నాకుఁ దోఁపక యున్నది.

మదనుఁడు.—జనపాలా! నాకును గష్టముని తోఁచెడు. లో నున్న నాతండ్రి క్రోధవర్మమంత్రము పాలినటుల లేదు. (ఒకవిధమైనయీల కోటపైనుండివచ్చును)

కళావతి.—మదనా! శబ్దము చేయకు. ఇంచుక నిలుపుము. నేడమావాస్యగదా. రాత్రిచీకటి దట్టమైనది. ఆయీలవచ్చిన తలమునకు నేఁ బోయి వచ్చెద.

(కళావతిపోవును.)

పార్థివ.—మదనా! ఈకళావంతు డీలలు విని యాశబ్దము వచ్చినస్థలమునకుఁబోయి వచ్చెదనని వెళ్లెను. అది యేమి సంకేతము?

మదనుఁడు.—భూపాలా! నాకును దెలియదు. ఈకళావంతుఁ డతిసాహసి. ఇతని బుద్ధికుశలత యసదృశము. దూరాలోచనపరుఁడు. అతనిమార్గ మిట్టిదని యెఱింగినవా రెవరును లేరు?

(కళావతిప్రవేశము.)

కళావతి.—భూపాలా! కోటపైనఁ గ్రోధవర్మ యున్నవాఁడు. ఇంతకాలము తనకుఁ దగినసమయము దొరకదాయె నఁట. నేఁడు దొరకినది. ఒకగంటకాలములో భుజపరాక్రమశాలు రగుభటులు నూర్గురు వచ్చినచో వారిని నూలుపగ్గవు నిచ్చెనగుండ పైకిఁ జేర్పవచ్చు ననియును పిదప కోటవాకిలితీయవచ్చు నని యును పలికెను. అట్టివిక్రమవంతులభటుల నిచ్చిన వారిం గూడి నేఁ బోయి కార్యము సాధించెద.

పార్థియన్.—కళావంతా! నీసాహసము నే నే మనికొనియాడుదు. ఇదిగో నా భటు లెల్లరు నీవశవర్తులు. కార్యము సాధింపుము.

మదనుఁడు.—నీవెంట నేనును వచ్చెద.

కళావతి.—ఏలవలదు! ఎచ్చటికిఁ బోవుదు మన్నను వెంట నంటుదువు. ఇచటనే యుండి వాకిలి తెఱచినపుడు లోపలికి దూరుము. ఇదికోటయెక్కు పని. బోటులఁ జిక్కించుమాట కాదు.

(అనిభటులతో కోటక్రిందనిలచి ఉలవేయును. పైనుండి నూలునిచ్చెన వచ్చును. దాని నెక్కికోట ప్రవేశించి వాకిలి దెరచి విజయమును బొందుదురు.)

పార్థియన్.—సుమతీ! మన కార్యం బెల్ల నెరవేరెను. రాజ్యవిభవం బెల్లఁ గొల్ల బెట్టి యీపురి దహింప జేయుము. ఇకముందు జరుగఁదగినపని యేమి?

(నిష్క్రమింతురు,)

చతుర్థరంగము.

మదనుఁడు-కళావతి-రాజపురోహితుడు.

మదనుఁడు.—సుందరీ! నేఁ దలంచినది యొకటి యాయెను. దైవము దలంచినది యొకటి యాయెను. విధిమాయ లివి గదా!

ఉ. ఇంతిరో, నేఁ దలంచినది యెల్లను మంటలఁ గాలిపోయెఁ జె
ల్వెంతయుఁ బోయె నీపురికి నక్కట వైభవ మెల్లఁ బోయె గో
రంతయు నైన సంపద యహో యిట నిల్వక పోయె నేమియో!
వింతగ నున్న దీవిధము! వీటికి నగ్గి దవిల్చి రెవ్వరో?

మోహనాంగి! ఇది యేమో విచిత్రముగ నున్నది. మనసేన నంతయును విచారించితి. పురికి నగ్గి తా మెవరును దవల్పమని యేకవాక్యతగఁ బలుకుచున్నారు. పురిజనులు నైతము తమకుఁ దెలియదని పలికిరి. ఇదియేమి దైవమాయ.

కళావతి.—మోహనాంగా! శిలాదిత్యుఁడు తనకుఁ గాని పురియుండ నేల యని యీపనిఁ జేసియుండునా?

మదనుఁడు.—సుందరీ! శిలాదిత్యుని కంతటియవకాశమే యుండలేదు. పార్థివ సేనం గూడి యతనినిఁ జుట్టి సంహరించినపుడు పట్టణమున కెట్టియాపదయు నుండలేదు పిదపఁగదా మనము నిలుచుటకుఁ గూడస్థలము లేక నలుదిక్కుల నుండి మంటలు మిన్నునంటఁగఁ బాఱుచు వ్యాపించెను. జనులెల్లరు పరుగిడిరి. ఆహా! యెంతటి విభవమున మించినపురిని దైవ మొకగడియలో నెంతటి హీన దశకు దించెను.

(వేదశర్మ ప్రవేశము.)

వేదశర్మ.—సీ॥ భూరిభాసురమహాభూరి సౌధంబులు
కూలెను వహ్నిచేఁ గాలి యకట॥
వరవజ్రమణి చిత్రతర రాజనగరమ్ము
చిత్రభానునిచేతఁ జిక్కి కాలె॥
నిర్మలస్ఫటికకార్యనిర్మితస్తంభోప
పాలితసద్మముల్ పాడుగలసె॥
ఆయతరత్న భాగాయతనంబులు
ఆశ్రయాశునకు నాహార మాయె॥

తే॥ గీ॥ దైవవరమున మించిన భూమిభుండు
దైవగతిఁ జెందె వీడెల్ల దగ్ధమయ్యె
రాజపూజితుఁ డగునేను ప్రోలు వీడి
యెందుఁ బోవుదు దైవమా యేమిగతియొ

ఆహా! చండభానుకుల పాలితంబుగాని యిప్పురి బృహద్భానునిఁ గూడు నని పెద్దలనుండి వచ్చిన మాటగ నుండెను. అది సార్థక మయ్యెను నే నిపుడె వారినిఁ జేరుదు. నాబిడ్డ కమలావతి యారాజభార్య యగు పుష్పవతినిఁ జేరినది. రాజునకుఁ బుత్రుఁడు గలిగె ననియును యా పుత్రుఁడు గుహాంతరమునఁ బుట్టెను కావున గుహుఁ డని నామ మిడిరని నానందన తెలిపెను వారెచట నున్నవారో నే నెటు తెలియఁగ గలను ఏమి చేయుదు. ఏగుహ దూఱుదు

(మదనుఁడు - శీలావతీసుందరికి వచ్చి.)

మదనుఁడు.—బ్రాహ్మణోత్తమా! వందనములు.

వేదశర్మ:—అయ్యా! నీ వెవడవు ?

మదనుఁడు:—ధరణీసురోత్తమా! నేను మదనుఁడను. మంత్రి పుత్రుఁడను,

వేదశర్మ:—ఏమి! మదనుఁడావీవు. ఎంత మారిపోయినావు. మదనా! కారనుండి తప్పించుకొని పోయి యున్న విపత్తు లీపురికిఁ దెచ్చినవాఁడవు నీవని జనులాడుదురు. నిజమేనా ?

మదనుఁడు:—భూదేవా! ఆమాట లిపుడేల ? కర్మానుసారంబైనది. గతమునకు వెతఁ జెంద నేల ? మీరు పుష్పావతి కొమారుఁడు గుహుఁ డున్నాఁడని పలవరించుచుంటిరే? ఆగుహుం డెందున్నవాఁడు ?

వేదశర్మ:—మదనా! నన్నుఁ జంపుము. లక్షలకొలఁదిగను విప్రులని నిన్నరాత్రి లయమైరి. ముప్పదివేలు కుటుంబపువారు మాలోరుదేశంబుఁ జేరి. ఇందరి నీరీతి హింసించిన పాతకి నన్నును హింసింపుము. నే నారహస్యముఁ దెలుపను.

మదనుఁడు:—బ్రాహ్మణోత్తమా: పశ్చాత్తాపతప్తుఁడయి నాయాయువు వెల్ల క్షీణమైనది. నీమాటలపోటుచే నన్నేల చంపెదవు. ఇంతటియఘోర మగు నని నేఁ గలనైనఁ దలంప నైతిని. ఏవిధముననైనను నాపురి సురక్షితముగ నేఁ జేర యత్నించితిని గాని వేరొకటి కాదు. నిన్నటిరాత్రి పచ్చినచేఁ బురి కాలుటకు గారణము దైవమే గాని వేరొకరు కారు. పరు లీదేశంబులు నిండిరి. నిజము. ఐనను నానుండి రాజున కింతటవిపత్తువచ్చె నేయని కుందుచున్నవాఁడను. ఈ యపకృతిని యీరాజపుత్రున కెద్ధియైన సుపకృతి యొనర్చి దీర్చికొనఁ ద్రికరణశుద్ధిగ నేఁ దలంచితి. దీనికి నీచరణసాక్షి. (అనుచు నమస్కరించును)

కళావతి:—అయ్యా! బ్రాహ్మణోత్తమా! నాపుట్టింటినుండి యిపుడే వచ్చితిని. ఈపురి పాడుపడినది చూచితిని. ఏమిచేయుదునని చింతిల్లుచున్నదానను. నాపతి యేగతిఁ జెందెనో గదా? ఛాందసపువృద్ధ క్షత్రియుఁడతఁడని మీకుఁ దెలియును గదా. నాచెలి పుష్పావతి యేగతి నందెనో గదా! ఆమెనైనఁ గూడవలె ననిన నామె యెచట నున్నదియో తెలియకున్నది. ఏమియుఁ దోఁపదు. మీరు దప్ప నను రక్షించువారు మరియెవరును లేరు.

భిల్లులు కొందఱువచ్చి.

భిల్లనాయకుఁడు:—అయ్యా! మీరెవరు? శిలాదిత్య మహారాజు పురి నున్నవాఁడా?

మదనుఁడు:—ఓరీ! మీరెవరు? శిలాదిత్యుఁడు బలభిపురముతోఁగూడి కాలిపోయెను. ఊరుపాడాయెను.

భిల్లనాయకుఁడు:—హా: హా! చెడితిమి. మా కికరాజెవరు? అరాజకమై ఈపురి పాడుపడెనుగదా? ముందుభిల్లులను బాలించురాజెవఁడు?

వేదశర్మ:—భిల్లనాయకా! మీదేశ మేలుచుండలికుఁ డేమాయెను!

భిల్లనాయకుఁడు:—అయ్యా: నిన్నటిదినంబున నే దైవగతిఁ జెందెను.

వేదశర్మ:—ఏమిది దైవమాయ.

మదనుఁడు:—బ్రాహ్మణోత్తమా! మనరాజ కుమారునకు నుపకారంబు నేయుటకు దైవమయి మాకు సాహాయ్య మొనరించినాఁడు. మీరేల దానిని రహస్యముగనుంచి చేతఁ జిక్కినదానిని జెలుపఁ జూతురు. (భిల్లునాయకునిం జూచి) భిల్లునాయకా! శిలాదిత్యనిపుత్రు డున్నవాఁడు. ఆమహానీయుని పుత్రుని మేము పిలుచుకొని వచ్చెదము. ఆబాలునకుఁ బట్టంబుగట్టి రాజ్యమేలింప మీరుసమ్మతింతురు గదా?

భిల్లునాయక:—అయ్యా! ఆతనిరాజ్య మతఁడేలుటకు మాసమ్మతియేల? ఆబాలుఁడు మారాజ్య మేలునంతటి భాగ్యము కలుగునే?

మదనుఁడు:—అటులైన మీరు వెడలి నగర మలంకరింపుఁడు. రెండు దినములలో నాబాలునిఁ బిలిచికొని వత్తుము.

భిల్లునాయకుఁడు:—మంచి యయ్యా! మేము పోయి వత్తుము. మీరాజు కుమారునిఁ బిలిచికొని త్వరలో రండు. రాజ్య మరాజకమైనది.

(బిల్లనాయకు నిష్క్రమము.)

మదనుఁడు:—బ్రాహ్మణోత్తమా! ఆబాలుఁ డుండుచోటు నీవిపుడు తెలుపకతప్పదు. తెలుపవలెను.

వేదశర్మ:—మదనా! నీకారహస్యము దెలుప సందియ మగుచున్నది. మ కేకుం పటి దేశమునకుఁ దెచ్చి పెట్టెదవో యని భీతియయ్యెడు. దుర్మార్గప్రవర్తన యలవాటుగఁగల వానిమాట నమ్ముట కష్టము

కళావతి:—విప్రవరా! నిజమాడితివి. ఇట్టివారు దాముచేసినబాస వానికఁబాటింపరు.

మదనుఁడు:—ఏమీ. నే నంతటి నమ్మకద్రోహినా! నాప్రతిజ్ఞవినుఁడి.

సీ॥ కల్ల నేఁ బలికినఁ గాలపాశము నాదు
కంఠము చెందనీ కరుణవదలి॥
కల్ల నేఁ బలికినఁ గాలకూట విషంబు
మేనెల్ల వ్యాపించి క్రుంగనిమ్ము॥
కల్ల నేఁ బలికినఁ గాలానలజ్వాల
లెల్ల నామే నంటి యేర్చనిమ్ము॥
కల్ల నేఁ బలికినఁ గాలకంఠుశూలమ్ము
కాయమెల్లను గ్రుచ్చి కలపఁ నిమ్ము॥

గీ॥ కల్ల గాదిది నాయాన కన్నతల్లి
యాన భూదేవ నీయాన యాదిదేవు
నాన నమ్ముమ తప్పితి నేని ఘోర
నిరయభాజనుఁడగుదు నే నిలుతు పితను॥

వేదశర్మ:—అటులైన మనమందరము పోయి గుహుని పిలుచుకొని పోయి యూండలి రాజధానికి రాజుగ నేర్పరుతుము.

గుహునిపట్టాభిషేకము.

సమాప్తము.

(Appendix)—అనుబంధము.

అనుబంధము 1.

మాండు రాగము—ఆదితాళము.

స్తోత్ర:—శ్రీదేవా మహాదేవా భావమ్ముననిను సదా సంస్మరింతూ॥ పల్లవి॥
ఘనుని నిన్ను మనమునందు దినదినము నే సదా
నయభయముల వినుతల జేతూ కనునను కరుణా॥ శ్రీ॥ అ॥
కాలకాలముల నిన్ను కలుషహరా కృపబ్రోవా
వేడెదము నిరతమ్ము కనుమము
దురితహరా ధరణివరా భావమ్మున నిను॥ శ్రీ॥ ౧॥

అనుబంధము 2

హిందూస్తాని తోడి రాగము—రూపక తాళము.

సుభగ:—వెసనాయు తాళన్న్వగు ధాతలంబునందు నిల్వను॥
బరువాయెనాతను వెల్లను ధరణిని నేమననీగతీ॥
తరమెరతండ్రి నైపాజాలను॥ ౧॥
పతిలేనిదీసతి యంచును క్షితిలోన నన్ను దూరగ
అణిపీంన నైతనోపఁ జాలను॥

అనుబంధము 3.

ధన్యాసి రాగము—ఆదితాళము.

సుభగ:—చింతలోన జిక్కెను స్వాంతమెల్ల నేడయో పతిహీన నైతిని
గతిచెడినిల్చితి వితయయే బ్రదుకిటు వెతలాయె॥ చింత॥ ౧॥
నను గాంచు కాంతలు గనుదూరు రోతగా
ఘనమాయె వెసనము మనలేనూ నేను॥ ౨॥

అనుబంధము 4.

మాళవరాగము—ఆదితాళము.

సుభగ:—నిన్ను వేడెదా దేవాధిదేవ వందనంబునీకు దీనజనావనా ॥
గతికానని కాంతనన్ను గాంచి కరుణానునన్ను కావుమయ్య దేవ॥
మనియుండలేను మానహీనగాను మహిమాతిశయా
మానితంబుగా మహిలోన నెట్టు బ్రోచి మన్నించుమిక -
మహిలోన నేను మనియుండజాల మానితంబు
గాను బ్రోవుమయ్య దేవ॥

అనుబంధము 5.

రాగము—తాళము.

సూర్య:—అళికులాలకా కనువలదిక చింత వినుమా
జాలిమాలి కాముకేళి కలయుము మేరమీర
భూరిధీర మదమున ॥అ॥ ౧॥
కాము నీ భయము వదలుము యికను
జాలిమాలి కాముకేళి కలయుము
మేరమీర భూరిధీర మనమున॥ ౨॥

అనుబంధము 6.

మోహనరాగము—రూపకతాళము.

సూర్య:—కోమలాంగి కరుణ గాంచుమా
కోరుకోర్కె లెల్లదీరు కోమలినను కరుణగనుము ॥కోమ॥ ౧॥
కాంతరో మొక్కెద చెంతను జేరుము సంతసముందుము ॥కోమ॥ ౨॥
చేడియ నేడిక మారుని వ్రతమును సలుపకవదలను ॥కోమ॥ ౩॥
మూడగు నిమిసము లైనను నిన్ను నే గూడకవదలను ॥కోమ॥ ౪॥

అనుబంధము 7.

బేగడరాగము—రూపకతాళము.

సుభగ:—నిరుపమసుందర శేఖరుడో రాకాశశిజోకగు
మారుడో సకలశూరుడో॥

చిగురుచన్నును చెడుచుపాదము చేరిపోల్పగ
లేదుసామ్యము చూడచంద్రిక కాంతి
జెలగెడుజగతిని మించు చెలువుమోము
సూరుడో బలు సుందరుడో॥

అనుబంధము 8.

అఠాణారాగము—ఆదితాళము.

సూర్య:—వారిజాక్షీయిటు వాడగా చింతయె
చాలుచాలుయికను మదినందు మోదాము ॥ప॥
చిత్తమందు కలఁప మేలునంచు నీవు తత్తరిల్ల
దెలారిత్తగాను చిత్తవృత్తి॥ ౧॥
హరిసాక్షినన్ను మారుకేళిదేల్చి భూరి
మోదమందు దారిగాంచి చేరరావె॥ ౨॥

అనుబంధము 9.

తోడిరాగము—రూపకతాళము.

ఆదిత్యుడు:—కలతీరుదెలుపవె నాపనని వినెద ॥ప॥
జనకువార్త వినగోరి, నినుజేరితిని వడిగను మనములరగ
మనవిధమును వినుపవేదయ॥ ౧॥
సమ్మోదమ్ము నెమ్మనమ్ము సదయత మదిగని ముదమున॥ ౨॥
బెదరనునే నదరనునే వదలనునే వలదనినా
ముదమును సొదవగ తెలుపవె॥ కల॥

అనుబంధము 10.

కల్యాణిరాగము—త్రిశ్రగతితాళము.

నవమాలిక:—అన్నయ్య యింతటి పన్నములంబడి చెన్నరు
పాతగునా నాయన్నా చెన్నారు పాతగునా॥
యన్నానీకేమి కన్నడల్గల్గె మంనించి తెల్పవెరా॥

అనుబంధము 11.

గౌరీమనోహరిరాగము—ఆదితాళము.

సుభగ:—ఆదిదేవరా సతీప్రోవనూ
సాదరంబుగా దారకావగాను
దేవనిన్నువినా వేఱుదారిగానా ౧॥
భూరిచింతనూ దారికానలేను
భారమూయెమునా దారణీనినేను॥ ౨॥

అనుబంధము 12

హిందూస్తాని తోడిరాగము—ఆదితాళము.

సూర్య:—కోమలాంగీ వ్యసనమేలనే యిటుస్వాంతాము చింతిల్లగా
మానినీమణీ రా మానసమందున మారుని సంతోషము
వెలాయింతగా చింతిల్లయింతిరో నీకేలనే
కాంతరోసంత్రా సస్వాంతమునఁ నుఁ ఇత్తునే నుండీకనూ।

అనుబంధము 13.

కాపిరాగము — ఆదితాళము.

శిలా:—నాయన్నా నాకేమిగతీ - తెల్పావన్నా నాయన్నా నాకేమిగతీ॥
యెటులనీదూవియోగమూనూ దాల్తునయ్యా కడసారయ్యో నాయన్నా।౧।
సూర్య:—జనక నేను నిల్వజాల యిలను సంతోషముచే
రానాయన్నా నీకేమి భయమున్నులేదు॥ ౨॥

అనుబంధము 14.

అఠాణారాగము—రూపకతాళము.

క్రోధవర్మ:—భూనుతచరితా మాన్యమా మానుమా భీతిని ॥ప॥
కాననికలలకునీ - మానసమున కలతల్ మూనగనే
తగునేమానుమికను లేని భయము ధారుణీశ

రాజ్యమేలు వారికిట్టి స్వప్నములు అరలుకలుగుc
జగతిని కారణములు కానరావు॥ ౧॥
మేదురువు కష్టమొంది మేనుజుక్కి—వేళ మేదిని
కలుగుc గలలవి మేదిని ఋతియూఱజిల్లు॥ ౨॥

అనుబంధము 15.

రాగము—తాళము.

బలహారి:—సారసాక్షీ సరులారా సంతోషమూనితి మీరాడువాక్యములా॥
కలనిక్కముగనె యీ యిలలోన నెందైన
తలకూగల్లునెదీనా వలదీక చింతింప ॥సర॥
కొరతాయెమీవంటి వరమంత్రులా నాకూ
సరసాను మేలగాగ పరమాముంగళాముగు॥

అనుబంధము 16.

బేగడ రాగము—ఆదితాళము.

బలహారిరాజు:—యెంత కార్యమో వింతయాయె చూడ
బాలుడింతటి పనులుచేసెనే ॥య॥
నమ్మ బాలుడు యిమ్మహిని ॥యెంత కార్యమో॥

అనుబంధము 17

నాటకరంజి రాగము—ఆదితాళము.

శిలాదిత్య:—నిరజాప్తాననమోస్తు నిరతాయతమంగళ దాతా పాదాయత॥ని॥ ౧॥
అసుర విసరహంతా అమరాజ్జితా
మతిభాసితా వార్థాంచితా
యోగాలోహితా భూరిహితా
అమరవంద్యపాదా అమృతాంశుదా
విమలాస్పదా వితాపదా॥

అనుబంధము 18.

బ్యాండు రాగము—ఆదితాళము.

మదనుఁడు:—ఆలోచన - లేలా మేలు - సాహసము
వాలాయము - బూని జేతు - సాహసము
నారీమణి - చేరాగను - సాహసము
భూరీమతి - చేయూదును - సాహసము
బోటీగన - మాటలాడు - సాహసము
నీటూగను - చేయుదును - సాహసము
నారీరతి - చేరి - రీతి - సాహసము
గోరీఫల - కారీయను - సాహసము॥

అనుబంధము 19.

బేగడ రాగము—ఆదితాళము.

మదనిక కళావతి }:—వనతలమునుగను - మనోభవుఘన విభవము ॥పల్లి॥
మందయాన - సుందరారవింద బృందమిందు గానవే
డెందమందు నందమందు ముదముగను॥ ౧॥
నాగయాన - తగలిందు - నాగేసోగ లోగుమీరగా
పోగుదాకు - బాగుమీర - జిగిమిగుల॥ ౨॥

అనుబంధము 20.

సావేరి రాగము—చాపు తాళము.

మదనిక:—వనితలభాగ్యము వసుధనుభర్తయే వానెల్లగను మెందును
యెవ్వనవిభవము యెవ్వరిగననుండు - యవ్వారికిని లాభమేమియు లేదుగా॥

అనుబంధము 21.

ఆరభి రాగము—ఆదితాళము.

నవమాలిక:—పిలచివచ్చెద ననియే కలవాణి చనియె॥ పిలచి॥
కలికిమాటలు నలికిపెళ్లెనిక పిలచునెవ్వతో
కలయగ నిత్తరి రీచాలు నేనిట కాలము
పుచ్చుటకలుగు నేవని నెలతలు నిల్వగ॥ ౧॥

మదికి హెచ్చినా వెతలుమీరగను మదను డీదినము
చెదరిచెమూనము ఈగరాదిక బాధలనీరధి
పోదునూ యింటికి వదలెద యీాపని॥ ౨॥

అనుబంధము 22.

నాటకురంజిరాగము—ఆదితాళము.

మదనుడు:—కరుణగాంచు మా తరుణ వేడేదను
నిరతము నినుమదీ మఱవను గావుము
ఆయురాశీ వినవే మాయమాటలాడా॥

అనుబంధము 23.

(గజులు)రాగం—తాళం.

కళావతి:—హా సఖా - నినువీడి - నేనెటు లోపుదు
భారమీభువిమనా - సైపానోంప॥ ౧॥
కారనూ నినుగనా గోరితి నాప్రియా
చేరుదూ నెటులయో తాళాజాలా॥ ౨॥
హా ప్రియా యిడుముల జెందగా నీవెటు
యేగతి నిలుతును తాపామాయో॥ 3।

అనుబంధము 24.

అఠాణరాగము—ఆదితాళము.

క్రోధవర్మ:—అకటా మదనా యిక నేమి నేయుదు వికార్యర శెంచితిని
న కార్యర బెంచితిని న కార్యర స్నుకిర్తి॥
వినయా తనయా మన నేను ధారుణి
హీనునీ మాడ్కిని దినాత చెందితి॥

అనుబంధము 25.

కానడరాగం—చాప్ తాళం.

అనంగవర్మ:—సైపానోపా - సారసాంబకు బాధా॥ పల్లి॥
సరసిజాలోచన సరసాకు రాదాయె

నీరజనయనాను నిరతాము జేరుచూ
మారాని క్రీడలా మరగాక నిలువా॥ ౧॥

కాంతామణిని జేరి కలకాలమూ కూడి
కలమా నిరంతుల కలపాక నిలువా॥ ౨॥

అనుబంధము 26.

బ్యాండు రాగము—ఆదితాళము.

కళావతి:—ఏమీ మోహమూ వదలుదు నేమీ దేహము
మరుడునాడు మనముగాల్చి మానమునీడగలఁ
చెజూడు మానావనా మతిధానా ముదమునా
అనఁగి పెనఁగి మనుపమా॥ ౧॥

హితునినిన్ను సతతమూన గూడుచు వేడుచు
కలతునిన్ను రా - రా - మారా - మతివరా
హితకరా సతినిరతిన గలయరా॥ ౨॥

అనుబంధము 27.

నోటుస్వరము—ఏకతాళము.

అనంగవర్మ:—బోతీమరుని ఆటాలకు - ఆటాలకు పాటలకు
రా - తావె వేవేగ - రంజిల్ల గాను॥

కళావతి:—రా - రా - కందర్పక్రీడాలకుఁ - క్రీడాలకుఁ
మేడాలకుఁ రావోయి వేవేగ రంజిల్లగాను॥

అనంగవర్మ:—కాంతారో కంతూని రంతూలు తాళా
ఇంతీరో సంతాప మెంతేనిజాలు మంతనము
సంతరించి కాంతునినిగాఁ వడిచెంతమూను
చేరరావే సైపజాలనేఁ॥ ౧॥

కళావతి:—భూరిగసౌఖ్యాము లారయనందా చేరరార హేరాళివి
నాళితాళాతాయ మారవలదు లేరదారగాననుఁ
బ్రోవరాదా వేగరార యోవజాలనేఁ॥

అనుబంధము 28.

అసావేరిరాగము—ఏకతాళము.

కళావతి:—మోహనరూపాకరా మాదాము నందన సదయహృదయ
సారెకు వేడితి ....॥మో॥
ఆమోదముదీరతీ బలునామాదుర యీగతీ
కామూని కావర మీగతి పోనీర॥ ౧॥
తాంబూల మిత్తుగనూ - సఖి - తాపాము నార్తు
నినూతాళిమి మీరగ తాళుచునయ్యను॥ ౨॥

అనుబంధము 29.

బిలహరిరాగం—ఏకతాళం

కళావతి:—అయ్యారేవీని వెతలారె నీకసయ్యాట ముచ్చాట చాలునిక
దారణితరుణులు మారూనిశరముల పూరూ
పచిత్తము గారింతు రిలనహా॥ ౧॥
కారాను యిడుముల జెరీన విటునిక
చెరుచువానీని జేర్చామ సుఖములు॥ ౨॥

అనుబంధము 30.

నవరోజు రాగము—ఏకతాళము.

పార్థియ:—దేశకోశాహదే - నివాసమేదీ - మీమతామేది - మీకులామేది
ఏందుకు మీరువచ్చితి రిందు
యింతులవార్త తెలుపుడి మీరూ॥

అనుబంధము 31.

కాపీరాగము—రూపకతాళము.

కళావతి:—పూవుబోణీ ధారణినీవు బలుపుణ్యాత్మవు నిజము
మారురూపుని దారవగుచు మహిమాన్వి వైతివి॥ ౧॥

అనుబంధము 32.

అసావేరిరాగము—అదితాళము.

కళావతి:—రామా - పతిని నే - మానగలనె
యేమని నేమనియుందు జగతిని - నిలువగలనె - మహి॥ రా॥
కాంతారములా - కాంతుడేగదా - ఇంతీ - నేను - కాంతునివదలీ
సంతసమ్మున - మానగగలనె - నెలవిడుమా సఖీ॥ రా॥ ౧॥

అనుబంధము 33.

రాగము—తాళము.

శిలాదిత్య:—సతిఖేదమూరే మోదామాయే మదికి నెంతయో
నాదువార్తా వ్యాకులమే నాగయానరో నాతినాదూ శక్తిచనే
భూతలమూన నేనూమనా - ఖ్యాతిలేదూ కాంతివీడూ కాలమాయెనే॥
నాదుతండ్రి ఘానుడయ్యె ఆదరమునం యిచ్చి
నట్టిమేదురంపు అశ్వమేదీ కానదాయెనే॥

అనుబంధము 34.

కమాజ్ రాగము—ఏకతాళము.

కళ:—నీకిదియేలా సతినిటులా కలచుట

మద:—మానినిమూనా మనమున నా వనితను

కళ:—అలా - మేలా - చాలూ - వలదిది, వలదిది

మద:—సూనబాణ కేళిఁ గలయగ దలకును

కళ:—హితమే మతమే సతినిఁ జెలువఁ మతిహీనత సమ్మతముగు నెటువిడు

మద:—అతివా శశివాక్య కలిఁ మతినిఁ వెతయఁ చితినిఁ సతతముగలచును

కళ:—చలమున ఖలములు గలుగునె నీకు గలచును కలతలు
కలుగుఁ చెలుల్ వలదిదియేలా ఖల గుణమేలా
నైలని లీలలు మెలగునేలా నెలతను నెచుట న్యాయమెమిర॥

మద:—ములుకులు పలుకులు పలుకగనేలా కలకీ నెలతన్
కలయికతాళా అళికుల వేణిన్ మనములరంగన్ లీలలకేళినిఁ
బానెదబాళిన్ చెలియరొ నేమముచెందెదగను

అనుబంధము 35

రాగం—తాళం.

మద:—భూరి మోహంబు మీరగాను మారుకేళికిన్
మేర - మీరి - నారిచేరి - కేరికూడుదున్
ఇపుడే వేగబోయి సహాసంబు మీరగా మదనకదన మొదవగా
కాననమందు చానను పొంది సంతసమందు
భూరిమోసంబు తెలియదాయె మోహపాశమై
మానమూని బాసగసద్రోని పోయెద॥ ౧॥

అనుబంధము 36.

మాలకంస్ రాగము—త్రిశ్రగతితాళం.

కళావతి:—మోహనాంగానాను - మదామగనే - మానసాము చాలా
మదామగనే - మానసాము చాలా
ఇహలోకా సౌఖ్యమాయెఁ మదమగనే మానసాము చాలా॥ ౧॥
మీరకు నీమాటలను - సారస నేత్ర - చారుతరా - సారాముదమ్ముగనూ
వినుమనవి అనామయ మీరకువచనము మనమున మానధనా
లాలింపుము లోలాధిక లీలామదామగనే॥ మానసాము చాలా॥ ౨॥

అనుబంధము 37.

బేహాగ్ రాగము—ఏకతాళము.

కళావతి:—నారీ - బలామిలా - జూపగా - బూనెదనుఁ
మదముమీర - మోసామార - మోహానాంగునిన్
యెటులనైనా - మోసగించి - దాటించెదనేన్ - వదలాను నేనువాని
వదలాను నేనువానినై వదలాను నేనువాని॥ నారీ॥

అనుబంధము 38.

నవరోజురాగము—ఏకతాళము.

కళావతి:—కుటిలాళాయా - మాటలేల - మా సాముళికయేలా
మేతానె - యీలాగు - మానహానా॥

మద:—సారసాక్షిరో - దయబూనూ - సర్వాపరాధి నేనూ
సత్యమ్ము - నీపాద - మానచానా॥

కళావతి:—పటు యేవాన మూనమూరి - క్రొవ్వునమతిగేరి
ఆవ్వారిజాక్షిని మతిగోర॥

మద:—హృద యేశ్వరి - కోపమూనా - న్యాయామెనా పయినా
తప్పైనా - సైరింపు - వేగచానా

కళ:—మోస - ముల - నీకు - నాతోడ - విరాగమా

మద:—వాని - గాను - నీదు - దానూడ - నీవాడనె

కళ:—వంచాన - చేయాగ - నీకగుని

మద:—చంచాల . నేత్రి - నీశరణంటిని.

కళ:—మతిమంతుడవై - మనుకుంతూడవై - హితవంతుడవై

మద:—ఇది - తాడా - నీదయా॥

అనుబంధము 39.

ఇంగ్లీషు నోటురాగము—త్రిశ్రగతితాళము.

శ్రీవరాముడాసురాహారా కరుణాకరణా
నిటళ క్షణరణ చారుతరుణ శోకహరణ॥ శ్రీ॥
నీకోమల పదసారసభక్తి దానమునుక్ని
కైవల్య పదసౌఖ్యము ప్రాకటముగనుక్
నాకు నొసంగము కరుణక్ జోచ్ఛతిశరణుక్ నాకి
వినుతాకరి సౌఖ్యకృతానూవితతా దీన హితావెదనుతా॥ శ్రీ॥

సమాప్తము.